


www.navabhoomi.in | epaper.navabhoomi.in

RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 07 బుధవారం | మే 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 233

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur




# గాలి జనార్దన్‌రెడ్డికి ఏడేళ్ల జైలు





దోషులు.. ఈ ముగ్గురికి ఏడేళ్ల జైలు

- నాంపల్లిలోని సీబీఐ కోర్టు శిక్ష ఖరారు
- 14 ఏళ్ల తర్వాత సీబీఐ కోర్టు సంచలన తీర్పు
- అక్రమ మైనింగ్‌పై 2009, డిసెంబర్ 7న సీబీఐ కేసు నమోదు
- అక్రమంగా మైనింగ్స్‌ను తవ్వి తరలిస్తున్నట్లు అభియోగం
- రూ.844 కోట్లు ప్రజాధనం దుర్వినియోగమైనట్లు ఛార్జిషీట్

2



నిర్దోషి..సబితమ్మ

ఓబులాపురం మైనింగ్ గనులు ఇవే..



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఓబుళాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసులో ఏ1గా ఉన్న బీవీ శ్రీనివాస్ రెడ్డి,ఏ2 గాలి జనార్ధన్ రెడ్డికి నాంపల్లిలోని సీబీఐ కోర్టు శిక్ష ఖరారు చేసింది. ఇదే కేసులో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా సీబీఐ కోర్టు తేల్చేసింది. సబితతోపాటు ఏ8 కృపానందాన్ని కూడా న్యాయస్థానం నిర్దోషిగా ప్రకటించింది. ఈ కేసులో శ్రీనివాసరెడ్డి, గాలి జనార్ధన్ రెడ్డితో పాటు ఏ3 వీ.డీ రాజగోపాల్, ఏ4 ఓబుళా పురం మైనింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, ఏ7 అలీఖాన్‌లకు కోర్టు శిక్ష ఖరారు చేసింది. ఓఎంసీ కేసులో కేసులో గాలి సోదరుడు బీవీ శ్రీనివాస్ రెడ్డి, గాలి జనార్ధన్ రెడ్డికి కోర్టు ఏడేళ్ల శిక్ష విధించింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన అనంతపురం జిల్లా ఓబులాపురం మైనింగ్ కేసుకు సంబంధించి మంగళవారం సీబీఐ కోర్టు సంచలన తీర్పును వెల్లడించింది. ఐదు మంది నిందితులను ఇప్పటికే దోషులుగా తేల్చుతూ వారికి శిక్షలు కూడా ఖరారు చేసింది కోర్టు. ఏ1

# ట్రంప్ మళ్లీ వార్నింగ్!

- అమెరికా వీసా, గ్రీన్ కార్డుల రద్దుకు ట్రంప్ సర్కార్ మరో వార్నింగ్..!
- విదేశీయులు చట్టాన్ని ఉల్లంఘిస్తే గ్రీన్ కార్డులు, వీసాలు రద్దు చేస్తామంటూ యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ హెచ్చరిక
- హింస,ఉగ్రవాదాన్ని సమర్థించినా,మద్దతు ఇచ్చినా,ప్రోత్సహించినా అమెరికాలో నివసించే హక్కును కోల్పోయినట్లేనన్న వ్యాఖ్యలు

2



**వాషింగ్టన్ డీసీ-నవభూమిబ్యూరో**

అమెరికాలో రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వలసదారులపై ఉరుముతున్న డొనాల్డ్ ట్రంప్ .. ఇప్పటికీ వారిపై అదే స్థాయిలో కోపం ప్రదర్శిస్తున్నారు. దేశంలో ఇప్పటికే ఉన్న వీసాదారులు, గ్రీన్ కార్డుదారులతో పాటు కొత్తగా వీటి కోసం దరఖాస్తు చేసుకునే వారిని సైతం టార్గెట్ చేస్తున్న ట్రంప్ సర్కార్.. తాజాగా మరో హెచ్చరిక జారీ చేసింది. దీంతో అమెరికా వీసా, గ్రీన్ కార్డుదారులు వణికిపోతున్నారు. విదేశీయులు చట్టాన్ని ఉల్లంఘిస్తే గ్రీన్ కార్డులు, వీసాలు రద్దు చేస్తామంటూ యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ తాజాగా ఎక్స్ లో ఓ పోస్టు చేస్తూ హెచ్చరికలు జారీ చేసింది. వీసా లేదా గ్రీన్ కార్డ్ కలిగి ఉండటం అనేది తీసివేయదగిన ప్రత్యేక హక్కు అని ఈ పోస్టులో పేర్కొంది. అలాగే మీకు అమెరికాకు ప్రవేశం లభించినంత మాత్రాన తమ కఠినమైన భద్రతా తనిఖీ ముగిసిపోదని తెలిపింది. మీరు మా దేశానికి వచ్చి చట్టాన్ని ఉల్లంఘిస్తే, పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. అలాగే మీరు మీ ప్రత్యేక హక్కులను కోల్పోతారని కూడా తెలిపింది. అమెరికాకు వచ్చి వీసా లేదా గ్రీన్ కార్డ్ పొందడం ఒక ప్రత్యేక హక్కు అని, మన చట్టాల, విలువలను గౌరవించాలని ప్రభుత్వం కోరింది. మీరు హింసను సమర్థిస్తే, ఉగ్రవాద కార్యకలాపాలను సమర్థిస్తే లేదా మద్దతు ఇస్తే, లేదా ఇతరులను అలా చేయమని ప్రోత్సహిస్తే, మీరు ఇకపై అమెరికాలో ఉండటానికి అర్హులు కాదని స్పష్టం చేసింది. వీసా, గ్రీన్ కార్డ్ హోల్డర్ల పత్రాలు జారీ చేసిన తర్వాత కూడా వారిని జాగ్రత్తగా సమీక్షించడానికి హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖతో కలిసి పనిచేస్తున్నట్లు ఇమ్మిగ్రేషన్ అథారిటీ తెలిపింది. అమెరికాను తిరిగి సురక్షితంగా ఉంచడానికి ఈ అప్రమత్తత చాలా

# ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా

- ఆర్టీసీ జేఏసీ నాయకులతో మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చలు సఫలం
- జేఏసీ నేతల డిమాండ్లకు మంత్రి సమ్మతి తెలపడంతో సమ్మె విరమణ
- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐఏఎస్ అధికారులతో కమిటీ
- కమిటీలో సభ్యులుగా లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్
- ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలన్న సర్కార్

2




**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. రేపటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్ ఉంటారు. కమిటీ ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలని సర్కార్ ఆదేశాలిచ్చింది.

తమ డిమాండ్లను తీర్చకపోతే ఈ నెల మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వెంటనే ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులకు బహిరంగ లేఖ రాసింది. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటున్న ఆర్టీసీని సమ్మె ద్వారా దెబ్బతీయవద్దని కోరింది. అలా కాకుండా మొండిగా సమ్మెకు దిగితే మాత్రం కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు చేయడం నిషేధం. ఇదిలా ఉంటే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులతో జరిపిన చర్చలు

# హై అలెర్ట్!

- నేడు తొలి విడత సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్
- దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 244 జిల్లాల్లో ఈ సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్
- బీజేపీ ఎంపీలందరినీ అప్రమత్తం చేసిన హైకమాండ్

2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాదుల దాడి అనంతరం.. భారత్- పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. రెండు దేశాలు కూడా కాలు దువ్వుకుంటోన్నాయి. యుద్ధ సన్నాహాలు సైతం చేపట్టాయి. ఈ మారణహోమానికి పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులే కారణం కావడం వల్ల ఆ దేశంపై కఠిన ఆంక్షలకు దిగింది. ఫలితంగా రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. రెండు దేశాలు కూడా కాలు దువ్వుకుంటోన్నాయి. త్రివిధ దళాలు పూర్తిగా యాక్టివేట్ అయ్యాయి. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉన్నాయి. అదే సమయంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించడానికి ఆదేశాలు ఇచ్చింది. బుధవారం తొలి విడత సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ జరుగనుంది. యుద్ధం వస్తే దీన్ని ఎలా ఎదుర్కొవాల్సి ఉంటుందనే అంశంపై మాక్ డ్రిల్ నిర్వహించాల్సి ఉంటుంది ఆయా



రాష్ట్రాలకు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 244 జిల్లాల్లో ఈ సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ఉంటుంది. సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, హోమ్ గార్డులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ క్యాండిడేట్లు, వలంటీర్లు, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ సభ్యులు, వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులను ఇందులో భాగస్వామ్యం చేస్తారు. సాధారణంగా మాక్ డ్రిల్ అనేది అగ్నిప్రమాదాలు, భూకంపాలు, మెడికల్ ఎమర్జెన్సీ, రైల్వే స్టేషన్లపై ఉగ్రవాద దాడులు చోటు చేసుకున్నప్పుడు ఆ పరిస్థితులకు అనుగుణంగా ప్రజలను ఎలా రక్షించాలనే విషయంపై ఓ ఎక్సర్‌సైజ్ లాంటిది. యుద్ధమే నిర్వహించాల్సి వస్తే- పౌర రక్షణ యంత్రాంగం సంసిద్ధతను అంచనా వేయడానికి, దాని సామర్థ్యాన్ని రెట్టింపు చేయడానికి గ్రామ స్థాయి వరకు ప్రజలను ఎలా కాపాడుకోవాల్సి ఉంటుందనే విషయంపై ఈ మాక్ డ్రిల్ నిర్వహిస్తారు. పాకిస్తాన్‌తో యుద్ధ వాతావరణం నెలకొన్నందున కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతోంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దీన్ని పర్యవేక్షిస్తుంది. ఈ సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కీలక ఆదేశాలను జారీ చేసింది. మాక్ డ్రిల్ జరిగే 244 జిల్లాల పరిధిలో ఉన్న పార్టీ లోక్‌సభ,

## రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు

# నగదు రహిత ట్రీట్‌మెంట్



- కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం నేటి నుంచి అమల్లోకి
- కేంద్ర రహదారుల రవాణాశాఖ నోటిఫికేషన్ విడుదల
- రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో ఉచిత వైద్యం అందించాలని సుప్రీంకోర్టు జనవరిలో తీర్పు
- ఈ తీర్పునసరించి కేంద్రం 'క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' అమల్లోకి...

2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత ట్రీట్‌మెంట్.. నేటి నుంచే అమల్లోకి రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం నేటి నుంచి అమల్లోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను కేంద్ర రహదారుల రవాణాశాఖ విడుదల చేసింది. నేటి నుంచే ఈ పథకం అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. ఈ పథకం ద్వారా రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు రూ.1.5 లక్షల వరకూ ఉచిత వైద్య సేవలు పొందవచ్చు.

రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో ఉచిత వైద్యం అందించాలని సుప్రీంకోర్టు గత జనవరిలో తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇందు కోసం కేంద్రం 'క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ.1.50 లక్షలు ఈ పథకం ద్వారా ప్రభుత్వమే భరిస్తుంది. అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుంది.

ప్రమాద ఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారాన్ని అందిస్తేనే ఈ స్కీం ద్వారా నగదు రహిత చికిత్సను పొందొచ్చు. బాధితుడు డిశ్చార్జి అయిన తర్వాత వైద్య సేవలు అందించిన ఆసుపత్రి అందుకు సంబంధించిన బిల్లును ప్యాకేజీకి అనుగుణంగా పోర్టల్‌లో

# సింగరేణిపై ఏసీబీ పంజా

- ఉద్యోగాలు, బదిలీలు, మెడికల్ అన్ ఫిట్ పేరుతో లక్షల్లో వసూలు
- ఏసీబీ అదుపులో సింగరేణి డ్రైవర్,,రాజేశ్వరరావు వెనక ఉన్నదెవరు ?
- అందుబాటులో ఉంటాం 1064కు కాల్ చేయండి: ఏసీబీ డీఎస్పీ రమేష్

2



డ్రైవర్ రాజేశ్వరరావు



**కొత్తగూడెం మే 6 నవభూమి ప్రతినిధి:** సింగరేణిలో అవినీతిపై ఏసీబీ పంజా విసిరింది.సింగరేణి విజిలెన్స్ ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించిన ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి మెయిన్ వర్క్ షాప్ లో డ్రైవర్ గా పనిచేస్తున్న అన్నబోయిన రాజేశ్వరరావును మంగళవారం కొత్తగూడెంలో అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజేశ్వరరావు సింగరేణిలో డ్రైవర్గా పనిచేస్తున్న రాజేశ్వరరావు సింగరేణిలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ, బదిలీలు, మెడికల్ అన్ ఫిట్లు చేయిస్తానంటూ దందాకు తెర లేపాడని ఏసీబీ డీఎస్పీ వై రమేష్ చెప్పారు. గత మూడేళ్లుగా ఇతను ఇలా చేస్తున్నాడని వివరించారు. చాలా మంది వద్ద ఇటీవల కాలంలో ఈ పనుల కోసం 30 లక్షలు వసూలు చేశాడన్నారు. ఇటీవల తము విచారణలో చాలా విషయాలు వెలుగులోకి వచ్చాయని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారని వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని పెద్ద ఎత్తున రాజేశ్వరరావు డబ్బులు వసూలు చేశాడని వివరించారు. దాదాపు ఇతని బ్యాంక్ ఖాతాల్లో రూ.75 లక్షల పైగా లావాదేవీలు ఉన్నాయన్నారు. ఇతను డబ్బులన్నీ బ్యాంకు లావాదేవిల ద్వారా తీసుకున్నాడని వెల్లడించారు. ఒక డ్రైవర్ కు ఇన్ని డబ్బులు ఎలా వస్తాయనే కోణంలో ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు.కాగా జనవరి చివరి వారం నుండి ఇతను విధులకు గైరాజరవుతున్నాడు. ఈ విషయాన్ని ఏసీబీ అధికారులు గుర్తించారు.రామవరం లోని రాజేశ్వరరావు ఇంటి వద్ద నుండి అతన్ని అరెస్ట్ చేశారు. వరంగల్ వైసీపీ న్యాయస్థానం న్యాయస్థానం ముందు అతని హాజరుపరిచారు. కాగా రాజేష్ రావుతో పాటు ఈ దందాలో ఒక ముఠా ఉందని అనుమానిస్తున్నారు. ఈ మేరకు విచారణ కొనసాగుతుంది. డ్రైవర్ ఒక్కడే ఇలా చేయలేడని ఇతని వెనుక అధికారులు ఉన్నారా? అధికారులు లేదా?ఇంకెవరైనా ఉన్నారా అనే కోణంలో విచారణ కొనసాగుతుంది.విచారణ పూర్తయిన అనంతరం మరికొన్ని కొంతమంది పేర్లు వెల్లడి అవకాశం ఉంది. తీగ లాగితే డొంక కదిలేలా ఉంది.ఇది ఇలా ఉండగా మెడికల్ అండ్ ఫిట్ కు సంబంధించి పలు

# అడవుల్లో ఆగని అలజడి

- మావోయిస్టుల అణచివేతకు ఆపరేషన్ కగార్
- చత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో షురూ
- వెయ్యి మందికి పైగా మావోయిస్టులున్నట్లు సమాచారం
- రెండు వారాలుగా గుట్టల్లో జల్లెడలా గాలింపులు
- ఇప్పటి వరకు ఆచూకీ తెలియని మావోలు

2



**భద్రాచలం-నవభూమిబ్యూరో:** చత్తీసుగఢ్-తెలంగాణ సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు పహల్గామ్ ఉగ్రదాడుల నేపథ్యంలో దేశ సరిహద్దులు యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ.. ఇటు తెలంగాణ-చత్తీసుగడ్ సరిహద్దు అడవుల్లోనూ అలజడి కనిపిస్తోంది.పహల్గామ్ ఉగ్రదాడుల నేపథ్యంలో దేశ సరిహద్దులు యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ.. ఇటు తెలంగాణ-చత్తీసుగడ్ సరిహద్దు అడవుల్లోనూ అలజడి కనిపిస్తోంది. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులపై యుద్ధం ప్రకటించిన ప్రభుత్వం.. గత పది పదిహేను రోజులుగా తెలంగాణ సరిహద్దుల్లోని కర్రి గుట్టల్లో అనువణువు సోదిస్తోంది. ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టు అగ్రనేతలు తలదాచుకున్నారనే అనుమానంతో పోలీసు బలగాలు కర్రి గుట్టల్లో పెద్ద ఎత్తున కూంబింగ్ నిర్వహిస్తున్నారు. డ్రోన్లు, హెలికాప్టర్ల చక్కర్లు కొడుతుండటంతో తెలంగాణ సరిహద్దుల్లోనూ యుద్ధం జరుగుతున్న వాతావరణం కనిపిస్తోందని అంటున్నారు. నాలుగు అడుగులు వెనక్కి.. పదేళ్లలో అమరావతిలో ఏం జరిగింది? ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేతను ముమ్మరంగా చేపట్టిన కేంద్ర ప్రభుత్వం మధ్య భారతంలోని మావోయిస్టుల కోటగా భావించే దండకారుణ్యంపై పట్టు సాధించింది. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి మావోయిస్టు ఉద్యమం అణచివేయాలనే లక్ష్యంతో కేంద్రం పనిచేస్తోంది. గత ఏడాది మొదలైన ఈ ఆపరేషనులో వందల మంది మావోయిస్టులను ఎన్ కౌంటరు చేసింది. ఇక ప్రస్తుతం మధ్యభారతంలో ఉద్యమకారులు నామ మాత్రంగా మిగిలారు. ఉన్నవారు సైతం ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసి తెలంగాణ సరిహద్దుల్లోని కర్రి గుట్టల్లో తలదాచుకున్నట్లు పోలీసులు అనుమానిస్తు న్నారు. దీంతో కొద్దిరోజుల నుంచి ఈ ప్రాంతంపై యుద్ధం ప్రకటించారు. గత నెలలో కర్రి గుట్టలకు చేరుకున్న భద్రతాబలగాలు ఒక ఎన్ కౌంటరులో సుమారు ఐదుగురు మావోయిస్టులను మట్టుబెట్టాయి. ఇక్కడ ఎత్తైన కొండలు ఉండటం, రెండు రాష్ట్రాల సరిహద్దు కావడంతో భద్రతా బలగాల నుంచి సులువుగా తప్పించుకునేందుకు మావోయిస్టులు ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నట్లు చెబుతున్నారు. అయితే పోలీసులు మాత్రం ఆధునిక టెక్నాలజీతో కర్రి గుట్టలను జల్లెడ పడుతున్నారు. పోలీసులు స్పీడు పెంచడంతో మావోయిస్టులు సైతం బెదిరింపులకు దిగుతున్నారని ప్రచారం జరుగుతోంది. కర్రి గుట్టల్లో పెద్ద ఎత్తున బాంబులు అమర్చామని మావోయిస్టులు ప్రచారం చేస్తున్నారు. దీంతో జాగ్రత్త పడిన పోలీసులు ప్రతి అడుగు ఆచితూచి వేస్తున్నారు. దాదాపు 24 మందుపాతరలను గుర్తించి వెలికి తీశారు. ఇక కర్రి గుట్టల్లో రోజూ వందల సంఖ్యలో పోలీసులు వచ్చి వెళుతుండటంతో

# నేటి నుంచే రేషన్ కార్డు ప్రక్రియ

- కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం
- పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటన
- అధికారులు సచివాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ
- ఈకేవైసీ పూర్తి చేసుకున్న వారు కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు

2

**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పుల తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభిస్తోంది. రేపటి నుంచి ఈ మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుందని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఈ మేరకు అధికారులు సచివాలయాల్లో దరఖాస్తులు తీసుకుంటారన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ కార్డుల లబ్దిదారుల పరిశీలన కోసం ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించింది. ఇందులో నకిలీ కార్డుల ఏరివేత చేపట్టింది. అలాగే కొత్త కార్డుల కోసం లబ్దిదారులపై అంచనాలు తయారు చేసింది. కొత్త రేషన్ కార్డుల కోసం ఈకేవైసీ ప్రక్రియ కూడా మొదలుపెట్టింది. దీని గడువును సైతం ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పోతోంది. ఈ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఈకేవైసీ పూర్తి చేసుకున్న వారు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ మేరకు ప్రభుత్వం రేపటి నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించబోతోంది. స్థానిక సచివాలయాల్లో అధికారులు ఈ మేరకు కొత్త కార్డుల కోసం దరఖాస్తులు తీసుకుంటారు. అనంతరం వాటి పరిశీలన ఉంటుంది. లబ్దిదారుల పరిశీలన పూర్తయిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభిస్తారు. ఆలోపు ఈకేవైసీ పూర్తి చేసు కున్న వారందరికీ కొత్త కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. రేపటి నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి దరఖాస్తులు తీసుకుంటున్న

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్ | బుధవారం | 07। మే । 2025

# జలం.. పాతాళం.. పడిపోతున్న భూగర్భ జలమట్టం

**కరీంనగర్-నవభూమి::** వేసవిలో అత్యంత క్లిష్టమైన నెలగా భావించే మే లో ఎండల తీవ్రత అంతకంతకు పెరుగుతుండగా, కరీంనగర్ జిల్లాలోని నీటివనరులన్నీ నిండుకున్నాయి. వాగులు, వంకలు, చెరువులు, కుంటలు అడుగంటి ఒండ్రు మట్టి తేలింది. జిల్లా పరిధిలోని చిన్న, మధ్య తరహా, భారీ ప్రాజెక్టుల్లో కూడా నీటి నిల్వలు ఆవిరైపోతుండగా, వాటిలోని అవశేషాలు వెక్కిరిస్తున్నాయి. ఉక్కపోత, భరించలేని వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు కూడా నీటిని అదే స్థాయిలో వినియోగిస్తున్నారు. ఈ ప్రభావం భూగర్భ జలాలపై (%+తీశీబఅః ఔఫవతీ%) పడుతోంది. చివరి దశలో ఉన్న పంటలను కాపాడుకునేందుకు అన్నదాతలు అరిగోస పడుతున్నారు. తమ స్థిరాస్తులు, ఆభరణాలు తనాఖా పెడుతూ, అట్టడుగుకు చేరిన నీటిని పైకి తెచ్చేందుకు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. నీటిమట్టంపై జిల్లా భూగర్భ జలవనరుల శాఖ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ ఏడాది మార్చిలో 8.10 మీటర్లు, ఏప్రిల్ లో 9.02 మీటర్ల సగటు నీటిమట్టం నమోదైంది. గత ఏడాది వేసవిలో కూడా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. జూలై, ఆగస్టు నెలల్లో కురిసిన భారీ వర్షాలతో భూగర్భ జలమట్టంలో మార్పు వచ్చి, కొంతమేర ఉపశమనం కలిగింది. అనంతరం అసలు రెయినీ సీజన్‌లోనే వర్షాలు ముఖం చాటేయగా, ఎప్పటికప్పుడు భూగర్భజలాలు పాతాళానికి పడిపోతున్నాయి. అడపాదడపా వర్షాలు కురిసినా వాటితో భూగర్భజలాలు పెరగలేదని భూగర్భ జల వనరుల శాఖ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

ఆ నాలుగు మండలాల్లో అత్యధిక లోతుకు..

కరీంనగర్ జిల్లాలోని 12 మండలాల్లో మార్చి నెలతో పోలిస్తే ఏప్రిల్ మాసంలో మరింత లోతుకు వెళ్లాయి. ప్రధానంగా ఇల్లందకుంట మండలంలో 2.84 మీటర్ల లోతుకు చేరాయి. కరీంనగర్ అర్బన్ లో2.22, చొప్పదండిలో 2.17, గంగాధర లో 1.31 మీటర్ల లోతుకు చేరాయి.



# ఆస్తమా రోగులకు గుడ్‌న్యూస్.. చేప మందు పంపిణీకి డేట్స్ ఫిక్స్!



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రతి ఏడాది చేప ప్రసాదం పంపిణీ చేస్తారనే విషయం తెలిసిందే. నగరానికి చెందిన బత్తిని కుటుంబ సభ్యులు గత 178 ఏళ్లుగా ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నారు. ఈ చేప ప్రసాదం ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుందని ప్రజల నమ్మకం. ఈ ప్రసాదం కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది ఉబ్బసం బాధితులు నగరానికి రెండ్రోజుల ముందే చేరుకుంటుంటారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చేప ప్రసాదం పంపిణీకి సంబంధించిన డేట్స్ ఫిక్స్ అయ్యాయి. బత్తిని కుటుంబ సభ్యులు చేప ప్రసాదం పంపిణీ తేదీలను ప్రకటించారు.

గతేడాది జూన్ 8 , 9 తేదీలలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బత్తిని కుటుంబం చేప ప్రసాదాన్ని పంపిణీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం అందుకు సంపూర్ణ సహకారం అందించింది. నీటి సరఫరా, రవాణా, విద్యుత్, పోలీసు భద్రత, మత్స్య శాఖ సహకారంతో చేప ప్రసాదం పంపిణీ చేశారు. ఈ ఏడాది కూడా మృగశిర కార్తె సందర్భంగా.. జూన్ 8, 9 తేదీల్లోనే చేప ప్రసాదం అందించనున్నట్లు బత్తిని కుటుంబ సభ్యులు ప్రకటించారు. కాగా, ఈ ఏడాది 5 నుంచి 6 లక్షల మంది ఈ చేప ప్రసాదం కోసం వస్తారని అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని బత్తిని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

**ప్రసాదం తయారీ విధానం..**

ఈ ప్రసాదంలో ఆయుర్వేదంతో పాటు పాల పిండి, ఇంగువ, బెల్లం, పసుపు వంటి సహజసిద్ధమైన వనమూలికలు ఉపయోగిస్తారు. వీరు ఈ ప్రసాదం తయారు చేయడానికి బత్తిని ఇంటిలోని బావి నీటినే వినియోగిస్తారు. 24 గంటల ముందు నుంచే ఈ మిశ్రమాన్ని తయారు చేస్తారు. ప్రసాదం పంపిణీ కోసం 2- 3 అంగుళాల పొడవున్న కొరమీను చేప పిల్లలను ఉపయోగిస్తారు. బతికున్న చేప పిల్లను నోటిలో బత్తిని కుటుంబ సభ్యులు తయారుచేసిన మిశ్రమాన్ని ఉంచి ఉబ్బసం రోగుల చేత మింగిస్తారు. శాఖాహారుల కోసం చేపలకు బదులుగా బెల్లంతో తయారు చేసిన ప్రత్యేక ప్రసాదం అందుబాటులో ఉంటుంది. అయితే ఈ చేప ప్రసాదంపై అనేక వివాదాలు ఉన్నాయి. జన విజ్ఞాన వేదిక వంటివి దీనిని శాస్త్రీయంగా నిరూపించబడని వైద్య విధానంగా వ్యతిరేకిస్తున్నాయి. కోర్టుల కేసులు కూడా నమోదయ్యాయి. అయితే రోగుల నమ్మకం దృష్ట్యా.. కోర్టు ఆదేశాల మేరకు దీనిని 'చేప ప్రసాదం'గా వ్యవహరిస్తున్నారు.

# రూ.500కే 5 బ్లౌజులు.. ఆఫర్‌కు షాకింగ్ రెస్పాన్స్.. అవాక్కయిన షాపు యజమాని..!



**హైదరాబాద్-నవభూమి:** ఆఫర్ అనే మూడు అక్షరాల మంత్రానికి సామాన్యులు ఎలా అట్రాక్ట్ అవుతారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇదే మంత్రాన్ని చాలా మంది వ్యాపారులు వినియోగదారులపై ప్రయోగించి మాయ చేసి లాభాలు గడిస్తుంటారు. పబ్లిసిటీకి పబ్లిసిటీ.. వ్యాపారానికి వ్యాపారం.. జరుగుతుందన్నది వ్యాపారుల స్ట్రాటజీ కాబోలు.. షాప్ ఓపెనింగులకు అందమైన హీరోయిన్లను పిలుస్తుంటారు. అయితే.. ఈ మధ్య దుకాణాలు ఓపెనింగ్ సందర్భంగా అందమైన ముద్దుగుమ్మలను పిలవటమే కాదు.. అదిరిపోయే ఆఫర్లు పెట్టి.. జనాలను ఆకర్షిస్తున్నారు. అచ్చంగా అదే జరిగింది హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌లో కూడా. అక్కడ కొత్తగా వెలిసిన "బ్లౌజ్ వరల్డ్" షాపు ఓపెనింగ్ రోజున దుకాణానికి జనాలు పోటెత్తిన తీరు అందరిని విస్తుపోయేలా చేస్తోంది. మరి అంతగా రావటానికి కారణం.. అక్కడికి ఏ హీరోయినో రాలేదు.. జస్ట్.. 500 రూపాయలకే ఐదు బ్లౌజ్‌లు అని ఆఫర్ పెట్టారు. ఇంకేముంది.. ఈ ఆఫర్ విన్న మహిళామణులు.. క్షణం కూడా ఆలస్యం చేయకుండా షాపు వైపు పరుగులు తీశారు. సాధారణంగా మార్కెట్‌లో ఒక మంచి బ్లౌజ్ కొనాలంటే కనీసం రూ.200 నుంచి రూ.500 వరకు వెచ్చించాల్సి వస్తుంది. అలాంటి పరిస్థితుల్లో.. కేవలం 500 రూపాయలకే 5 బ్లౌజ్‌ల ఆఫర్ అంటే మామూలు విషయం కాదు. ఇది విన్న మహిళలు తమ ఇంటి పనులను, ఇతరత్రా పనులను వదిలిపెట్టి దిల్‌సుఖ్‌నగర్‌కు క్యూ కట్టారు. రాజీవ్ చౌక్ ప్రాంతమంతా మహిళలతో కిక్కిరిసిపోయింది. షాపు ముందు సుమారు ఒక కిలోమీటరు మేర పొడవైన క్యూ లైన్ ఏర్పడింది. ఈ ఆఫర్ కోసం ఎదురు చూస్తున్న మహిళలు రోడ్ల మీద బారులు తీరటంతో.. ఆ ప్రాంతంలో కాసేపు ట్రాఫిక్ జామ్ కూడా ఏర్పడిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు."బ్లౌజ్ వరల్డ్" షాపు యజమాని ఈ ఊహించిన స్పందన చూసి ఆశ్చర్యపోయారు. "మేము కేవలం మా షాపు ప్రారంభోత్సవం సందర్భంగా కొంత పబ్లిసిటీ పొందాలని మాత్రమే అనుకున్నాం. కానీ, ఇంత భారీ స్థాయిలో రెస్పాన్స్ వస్తుందని కలలో కూడా ఊహించలేదు." అంటూ నవ్వుతూ చెప్పారు. వ్యాపారం మాత్రం ఊహించిన దానికంటే 'బ్లాక్‌బస్టర్' హిట్ అయిందట! ప్రస్తుతం ఈ షాపు ముందు మహిళలు బ్లౌజ్‌ల కోసం ఎగబడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# తెలంగాణలో మరో ఐదురోజులు వానలు..

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో మరో ఐదురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మొన్నటి వరకు ఎండలు దంచికొట్టగా.. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఉపరితల ద్రోణి ప్రభావంతో మంగళవారం నుంచి శనివారం వర్షాలు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది. రాబోయే మూడురోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. %మంగళవారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో పలుచోట్ల గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ.. వడగండ్ల వానలు పడే అవకాశాలున్నాయని హెచ్చరించింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వడగళ్ల వానలు పడుతాయని.. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వస్తాయని పేర్కొంది. మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది.

# హైదరాబాద్‌లో 'ఆపరేషన్ అభ్యాస్'.. నగరమంతా సైరన్ల మోత



**హైదరాబాద్-నవభూమి:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాకిస్తాన్‌ల మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల దృష్ట్యా.. అత్యవసర పరిస్థితుల్లో పౌరులు ఎలా స్పందించాలనే దానిపై వారిని సన్నద్ధం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రేపు (మే 07న) దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాలని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా.. హైదరాబాద్ నగరంలో బుధవారం (మే 07న) రోజున 'ఆపరేషన్ అభ్యాస్' పేరుతో డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా.. నగరమంతా సైరన్ల మోత మోగనుంది. సైరన్ వినిపించిన వెంటనే బహిరంగ ప్రదేశాల్లో ఉన్న ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. (మే 07న) సాయంత్రం 4.15 గంటలకు నగరంలోని నాలుగు కీలక ప్రాంతాల్లో ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. నగరంలోని సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్‌లోని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో), మౌలాలిలోని న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (ఎన్‌ఎఫ్‌సీ) ప్రాంతాల్లో ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు.

# విద్యాశాఖ కఠిన నిర్ణయం



**హైదరాబాద్-నవభూమి:** ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించి రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వారు తరగతి గదుల్లో మొబైల్ ఫోన్లు వినియోగించేదుకు అనుమతి లేదు. ఈ మేరకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాల్లో విభిన్న అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఇంతకు ప్రభుత్వం ఈ నిర్ణయం ఎందుకు తీసుకుంది.. దీని వెనక గల కారణాలు ఏంటి అంటే..ప్రభుత్వ ఉపాధ్యాయులు తరగతి గదుల్లో, పాఠాలు చెప్పే సమయంలో మొబైల్ ఫోన్లు ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యాశాఖ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై కసరత్తు ప్రారంభించింది. గతంలో కొన్ని చోట్ల.. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో కొందరు టీచర్లు క్లాసులు చెప్పకుండా.. తరగతి గదిలో మొబైల్ ఫోన్ చూస్తూ టైమ్ పాస్ చేస్తూన్నారంటూ స్థానిక ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు డీఈఓలకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉపాధ్యాయులు తరగతి గదుల్లో మొబైల్స్ వినియోగించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. ఇందులో భాగంగా, హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో ఇటీవల ముగిసిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా డీఈఓలకు పలు సూచనలు చేశారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయులు.. తరగతి గదుల్లో మొబైల్ వాడటాన్ని పూర్తిగా నిషేధిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని వెల్లడించారు. అంతేకాదు, పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు అతిక్రమించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని యోగితా రాణా సూచించారు. అయితే తెలంగాణ విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాలు మిశ్రమ స్పందనను కనబరుస్తున్నాయి. కొందరు ఉపాధ్యాయులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. అత్యవసర పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ అవసరం అని చెబుతున్నారు. కానీ మరికొందరు మాత్రం విద్యాశాఖ తీసుకున్న ఈ చర్యను సమర్థిస్తున్నారు. ఇదిలా ఉంటే తాజాగా తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ట్యాబ్‌లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

**అడ్మిషన్ల కోసం ప్రతి ఇంటికి టీచర్లు..**

ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లను పెంచడం కోసం సర్కార్ టీచర్లు.. జూన్ 1 నుంచి 11 వరకు తమ పాఠశాల పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి పిల్లలను, వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించేందుకు ప్రోత్సహించాలి. ఐదు ఏళ్లు నిండిన పిల్లలను బడికి వచ్చేలా చేసేందుకు వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి అని తెలిపారు. అయితే,ఈ ప్రచారం సరిగా చేయకపోవడం కూడా అడ్మిషన్ల తగ్గుదలకు ప్రధాన కారణంగా మారిందని కొంతమంది మాజీ ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. కనుక ఈ సారి టీచర్లు.. కచ్చితంగా అడ్మిషన్స్ సంఖ్యను పెంచాలని యోగితా రాణి తెలిపారు.

# గాలి జనార్దన్‌రెడ్డికి ఏడేళ్ల జైలు

**(1వపేజీ తరువాయి)** శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఈ కేసులో కీలక నింది తుడిగా ఉన్న ఏ2 మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డి కూడా 7 ఏళ్ల పాటు శిక్షను ఖరారు చేసింది న్యాయస్థానం. ఈ కేసులో ఇద్దరు నిందితులుగా ఉన్న మాజీ మంత్రి సబిత, ఐఏఎస్ కృపానందాన్ని నిర్దోషిగా ప్రకటిస్తూ సీబీఐ కోర్టు కీలకమైన తీర్పును వెల్లడించింది. దాదాపు 14 ఏళ్ల పాటు సుదీర్ఘంగా విచారించిన తర్వాత నాలుగు చార్జ్‌షీట్లను ఇప్పటికే సీబీఐ కోర్టు ముందు సీబీఐ అధికారులు సమర్పించారు. 14 ఏళ్ల పాటు విచారణ అనంతరం సీబీఐ కోర్టు కీలక తీర్పును వెల్లడించింది. ఏ1, ఏ2లకు ఏడేళ్ల పాటు శిక్షలు ఖరారు అయ్యాయి. అలాగే మిగిలిన దోషులకు కూడా కోర్టు ఏడేళ్ల శిక్ష విధించింది కోర్టు.

ఈ కేసులో ఐపీసీ 120బి రెడ్ విత్ 420, 409, 468, 471లతో పాటు కొంతమందిపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13 (2) రెడ్ విత్ 13 (1)(డి)కింద సీబీఐ అధికారులు అభియోగాలు నమోదు చేశారు. ఈ కేసులో చాలా మంది సాక్షులను విచారించారు. సాక్షులు ఇచ్చిన స్టేట్‌మెంట్లను ఆధారంగా చేసుకుని సీబీఐ విచారణలో అంశాలను పరిగణలోకి తీసుకున్న తర్వాతే ఈరోజు సీబీఐ కోర్టు ఈమేరకు తీర్పునిచ్చింది.

ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై 2009, డిసెంబర్ 7న సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు. 2011లో మొదటి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. మొదటి ఛార్జ్‌షీట్‌లోనే ఏ1, ఏ2లుగా ఉన్న గాలి జానార్దన్ రెడ్డి, ఆయన సోదరుడు శ్రీనివాస్ రెడ్డి కలిసి అక్రమంగా ఓబులాపురం మైనింగ్స్‌ను తవ్వి వాటిని ఎక్స్‌పోర్ట్ చేస్తున్నారని పేర్కొన్నారు. దీని ద్వారా దాదాపు రూ.844 కోట్లు ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని ఆ ఛార్జ్‌షీట్‌లో పొందుపర్చారు. ఈ కేసులో దాదాపు 219 మంది సాక్షులను న్యాయస్థానం ముందు ఉంచి వారి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశారు. వారి ఇచ్చిన స్టేట్‌మెంట్లను ఆధారంగా చేసుకుని ఈకేసులో చాలా అంశాలు వెలుగులోకి వచ్చాయి.

మరోవైపు డాక్యుమెంట్ ఎవిడేషన్‌ను కూడా న్యాయస్థానం ముందు పెట్టింది సీబీఐ. డాక్యుమెంట్ ఎవిడేషన్ కింది దాదాపు 3337 డాక్యుమెంట్లను కోర్టు ముందు ఉంచింది. సాక్షుల స్టేట్‌మెంట్లు, డాక్యుమెంట్లను వెరిఫై చేసిన తర్వాత న్యాయస్థానం దోషులకు శిక్షను విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే అప్పటి ప్రభుత్వంలో గనుశాఖమంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి మాత్రమే ఇప్పటి వరకు ఈ కేసులో అరెస్ట్ కాలేదు. ఈ కేసులో మిగిలిన నిందితులంతా కూడా అరెస్ట్ అయి జైలుకు వెళ్లారు. ఈ కేసులో సబిత డిశ్చార్జ్ పిటిషన్ వేసినప్పటికీ కూడా ఈకేసులో ఈమె పాత్ర కీలకమని గతంలో డిశ్చార్జ్ పిటిషన్‌ను కొట్టివేసింది కోర్టు. అయితే ఈకేసులో సబిత, కృపానందరం పాత్ర లేదని, వారికి వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలను లేనందున వారిని నిర్దోషులుగా ప్రకటిస్తున్నట్లు న్యాయస్థానం పేర్కొంది.

# స్వామీజీపైనే అనుమానం

**వరంగల్-నవభూమిబ్యూరో:** మణికంత మరణం గురించి వేదపాఠశాల నిర్వాహకుడైన స్వామీజీపైనే తమకు అనుమానం ఉన్నదని మృతుడు బండారి మణికంత తండ్రి రాజేందర్ చెప్పారు. తమకు అసరా అవుతాడని అనుకున్న కొడుకును తమకు లేకుండా చేసి, తమ బతుకులు ఆగం చేశారని వాపోయారు. వేద పాఠశాలలో ఏదో జరిగిందని, అది చూసినందుకే తమ కొడుకును పొట్టనపెట్టుకున్నారని, హత్యచేసి, కరెంటు షాక్‌గా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. మణికంత మృతి తర్వాత న్యాయం కోసం ఎవరిని అడగాలో తెలియడంలేదని వాపోయారు. మణికంత మృతి పై 'నమస్తే తెలంగాణ ప్రతినిధి'తో మాట్లాడుతూ మణికంత మా పెద్ద కొడుకు. 2024 జనవరి 9న వేద పాఠశాలలో చేర్పించాం. ఇటీవల అక్కడ ఏదేదో జరుగుతున్నట్టుగా చెప్పిండు. ఏప్రిల్ 3న మణికంత పుట్టినరోజు. ఆ రోజు రాత్రి స్వామికి ఫోన్ చేసిన.

వచ్చి సంతకం పెట్టి మీ కొడుకును తీసుకుపోండి అని ఫోన్ పెట్టేసిండు. మా అబ్బాయికి ఫోన్ ఇచ్చిన తర్వాత వేరే అనిపించింది. నేను వస్తానని అనలేదు కదా డాడీ, ఎవరు నీకు అలా చెప్పిండ్రు అని అన్నడు. 3వ తేదీ రాత్రి ఫోన్ చేస్తే గంటసేపు మేమందరం మాట్లాడినం. బాసరకు రావద్దు డాడీ.. రూ.2 వేలు ఖర్చు వ స్తది అన్నడు. పుట్టిన రోజుకు ముందుగానే ఆన్‌లైన్‌లో బట్టలు బుక్ చేసుకున్నడు. ఏప్రిల్ 4న పొద్దున 10.45 గంటలకు మాకు ఫోన్ వచ్చింది. నీళ్ల ప్లాంట్ అతను ఫోన్ చేసి మీ అ బ్బాయి కరెంట్ షాక్‌తో చనిపోయిండని చెప్పిండు. ముందుగా నేను న మ్మలేదు. లేదు సార్ నిజమే చనిపోయిండని అన్నడు. 3వ తేదీన పుట్టిన రోజుకు 20 సంవత్సరాలు పడ్డయి. కరెంట్ షాక్ కొట్టిందంటే బండి పట్టుకుని బాసరకు వెళ్లాం. బాసరలో మేం ఎక్కడికి పోతే అక్కడికి కొందరు వచ్చి చూసిన్రు. వాళ్ల అమ్మానాన్న వచ్చిం డ్రా? ఎంతమంది వచ్చిండ్రు? అని హోటల్ వాళ్లకు ఫోన్ చేసి అడిగిన్రు. కరెంట్ షాక్ అని స్వామి చెప్పిండు. పోలీసులు పట్టించుకుంటలేరు. మాకు స్వామిజీ మీదనే అనుమానముంది అని వివరించారు.

**షాక్ కొట్టిందని నాటకం ఆడుతున్నరు**

మేం పేదోళ్లం. మా కొడుకు మంచిగా చదువు నేర్చుకుని వచ్చి, మాకు సహాయపడి, మమ్మల్ని సాదుతాడనుకున్నం. మా 20 ఏండ్ల కొడు కు, మా ఎత్తు కొడుకు చనిపోతే మేం ఎట్ల బతుకుతం. మా బాబు ఏం చేసిండని ఇలా చేసింద్రు?. మా కొ డుకు పాణం తీసింద్రు. కరెంట్ షాక్ కొట్టిందని నాటకం ఆడుతున్నరు. వాళ్లే చేసింద్రు అంతా **కవిత, మణికంత తల్లి**

# కన్నీళ్లతో మెట్లెక్కానంటూ.. గుర్తు చేసుకున్న మాజీ మంత్రి సబిత

**హైదరాబాద్-నవభూమి:** ఓబులాపురం మైనింగ్ కేసులో తనను నిర్దోషిగా సీబీఐ కోర్టు ప్రకటించడం పట్ల మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కేసులో ఆమెను సీబీఐ కోర్టు నిర్ధోషిగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లో సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. తనను నిర్దోషిగా ప్రకటించిన కోర్టుకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. 12 ఏళ్ల పాటు ఈ కేసులో న్యాయం కోసం పోరాటం చేశానన్నారు. ఈ సందర్భంగా పలు అవమానాలు సైతం తాను ఎదుర్కొన్నానని ఆమె గుర్తు చేసుకున్నారు.

తనను చాలా మంది అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆ సమయంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఓబులాపురం మైనింగ్ కేసు నమోదయిన అనంతరం ఇదే సీబీఐ కోర్టుకు తాను కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కానని చెప్పారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా

**(1వపేజీ తరువాయి)** విజయవంతమయ్యాయి. తమ డిమాండ్లకు మంత్రి సానుకూలంగా స్పందించడంతో ఉద్యోగ సంఘాలు సమ్మెను వాయిదా వేసుకున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు సచివాలయం మీడియా పాయింట్ వద్ద వెల్లడించారు. ప్రభుత్వంతో సుధీర్ఘంగా జరిపిన చర్చలు సఫలమయ్యామని ప్రకటించారు. పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావులతో అనేక అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షల తొలగింపు, అన్ని కేటగిరీల్లో ఖాళీ భర్తీ, గుర్తింపు ఎన్నికల నిర్వహణ, కారుణ్య నియామకాలు , ఉద్యోగ భద్రతపై సర్క్యులర్, నేరుగా ఆర్టీసీకే ఎలక్ట్రిక్ బస్సులు, 2025 నుంచి రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపులు, 2017లో రిటైర్ అయిన వారికి వేతన సవరణ ప్రకారం బెనిఫిట్స్ వంటి డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అలాగే 2019 లో సమ్మె కాలంలో ఉద్యోగులపై వేసిన పోలీస్ కేసులను మాఫీ, ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం చేయాలని కోరినట్లు వెల్లడించారు. తమ అని డిమాండ్లను విడతల వారీగా పరిష్కరిస్తామని సర్కార్ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత ట్రీట్‌మెంట్

**(1వపేజీ తరువాయి)** అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. రోగులకు ట్రామా, పాలీట్రామా సేవలు అందించగల సామర్థ్యం ఉన్న అన్ని ఆసుపత్రులనూ ఈ పథకం కిందికి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌లో సూచించింది.

# అడవుల్లో ఆగని అలజడి

**(1వపేజీ తరువాయి)** ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న టెన్షన్ వాతావరణం కనిపిస్తోంది. అప్పుడప్పుడు కొండల్లో కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నట్లు స్థానికులు మీడియాకు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆదివాసీలు గ్రామం దాటి బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ప్రస్తుతం కర్రి గుట్టల్లో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని స్థానికులు భయపడుతున్నారు. మరోవైపు ఆ ప్రాంతంలో రాకపోకలను పోలీసులు పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్నారు. స్థానిక ఆదివాసీలు మినహా మిగిలిన వారు ఎవ్వరినీ అటువైపు రానీయడం లేదు. దీంతో తెలంగాణ సరిహద్దుల్లో యుద్ధం భయం కనిపిస్తోందని అంటున్నారు.

# రేషన్ కార్డు ప్రక్రియ

**(1వపేజీ తరువాయి)** నేపథ్యంలో లబ్దిదారులకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక సూచనలు చేశారు. ఇప్పటికే ఉన్న కార్డుల్లో మార్పులు చేర్పులు కావాల్సిన వారు కూడా ఇందులో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే అనర్హులు ఉంటే తమ కార్డుల్ని ప్రభుత్వానికి సరెండర్ చేయాలని కూడా మంత్రి సూచిస్తున్నారు.

# ట్రంప్ మళ్లీ వార్నింగ్!

**(1వపేజీ తరువాయి)** అవసరమని పేర్కొంది. తమ చట్టాలను ఉల్లంఘించే అమెరికా పౌరులు కాని వారిని ప్రభుత్వం పట్టుకున్నప్పుడల్లా, వారి హోదాను రద్దు చేయడానికి చర్య తీసుకుంటామని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో వెల్లడించారు. మన దేశం యొక్క దాతృత్వాన్ని దుర్వినియోగం చేసే యుగం ముగిసిందని ఆయన స్పష్టం చేశారు. అయితే దీనిపై దేశంలో ఇప్పటికే వీసాలు, గ్రీన్ కార్డులతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న విదేశీయుల్లో తిరిగి భయాలు మొదలయ్యాయి.

# హై అలెర్ట్!

**(1వపేజీ తరువాయి)** రాజ్యసభ సభ్యులందరూ ఇందులో పాల్గొనాలని సూచించింది. మాక్ డ్రిల్ నిర్వహించబోయే జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బంది, పారా మిలటరీ బలగాలు, సీఆర్పీఎఫ్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, పోలీసులకు సహకరించాలని కోరింది. ఈ మేరకు బీజేపీ పార్లమెంటరీ పార్టీ ఓ ప్రకటన ఇచ్చినట్లు తెలుస్తోంది. మాక్ డ్రిల్ సన్నాహకాలో పాల్గొనే సాధారణ పౌరులకు తమవంతు సహాయ సహకారాలను అందించాలని సూచించింది. అవసరమైతే వారికి మంచినీరు, రవాణా వసతిని కల్పించాలని పేర్కొంది.

# సింగరేణిపై ఏసీబీ పంజా

**(1వపేజీ తరువాయి)** ఆరోపణలు వినిపించినప్పటికీ సిఐడి వాటి మీద విచారణ జరిపినట్టు సమాచారం. ఏసీబీ కి ఫిర్యాదు చేస్తే పనులు కావనే భయం వద్దన్నారు. పని చట్టబద్ధం అయిన పని అయితే తాము చేయిస్తామని హామీ ఇచ్చారు. లంచం అడగటం కూడా నేరమే అన్నారు. ఖమ్మం ఇలాంటి కేసు నమోదు చేశామని ఏసీబీ డిఎస్పీ వై రమేష్ వివరించారు. తమ టోల్ ఫ్రీ నెంబర్ 1064 నిత్యం 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు.

# రాహుల్‌ను హిందూమతం నుంచి బహిష్కరించిన శంకరాచార్య



**కంఖాల్-నవభూమి:** మనుస్మృతిపై చేసిన వ్యాఖ్యలకు గాను కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని హిందూ మతం నుంచి బహిష్కరిస్తున్నట్టు ఉత్తరాఖండ్‌లోని జ్యోతిష్ పీఠానికి చెందిన శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి మంగళవారంనాడు ప్రకటించారు. సనాతన ధర్మానికి మనుస్మృతి పునాది అని, లోక్‌సభలో మనుస్మృతిని కించపరుస్తూ రాహుల్ వ్యాఖ్యలు చేసారని ఆయన తెలిపారు.

కంఖాల్‌లోని శంకరాచార్య మఠంలో అవిముక్తేశ్వరానంద మాట్లాడుతూ, ఈ విషయంలో క్షమాపణ చెప్పాలంటూ రాహుల్ గాంధీకి తాము నోటీసు కూడా ఇచ్చామని, అయితే తమకు ఎలాంటి సమాధానం రాలేదని చెప్పారు. దీంతో లాంఛనంగా ఆయనను హిందూమతం నుంచి శంకరాచార్య మఠం బహిష్కరిస్తున్నట్టు తెలిపారు. రాహుల్ గాంధీ ఈ ఏడాది మొదట్లో జరిగిన పార్లమెంటు సమావేశాల్లో బీజేపీపై విరుచుకుపడుతూ, ఆ పార్టీ నేతలు మనుస్మృతిని అనుసరిస్తారని, భారత రాజ్యాంగాన్ని కాదని అన్నారు. హథ్రాస్‌లో సామూహిక అత్యాచారానికి గురైన బాధితురాలి కుటుంబాన్ని తాను కలుసున్న విషయాన్ని రాహుల్ ప్రస్తావిస్తూ, బాధిత కుటుంబ సభ్యులు ఇల్లు విడిచి బయటకు వెళ్లలేకపోతున్నారని, నిందితులు మాత్రం రోడ్లపై స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. "నిందితులు రోడ్లపై స్వేచ్ఛగా తిరగవచ్చని రాజ్యాంగంలో ఎక్కడ రాసుంది? ఇది మీ పుస్తకం మనుస్మృతిలో ఉంది" అని వ్యాఖ్యానించారు.



## నన్నే కొడుతావా నీకెంత ధైర్యం.. స్కూల్లో ప్రిన్సిపల్, లైబ్రేరియన్ సిగపట్లు..



**న్యూఢిల్లీ-నవభూమి:**స్కూల్లో ప్రిన్సిపల్ లైబ్రేరియన్ మధ్య మొదలైన చిన్న గొడవ చివరికి రసాభాసగా మారింది. ఒకరినొకరు బూతులు తిట్టుకున్నారు. జుట్లు లాక్కుని కొట్టుకున్నారు. ఈ ఇద్దరి కొట్లాటతో ఆ స్కూల్ కాసేపు రెజ్లింగ్ రింగ్ లా మారిపోయింది. మధ్యప్రదేశ్ రాష్ట్రం ఖర్గోన్ ఏరియా కు చెందిన ఏకలవ్య ఆదర్శ పాఠశాల లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వీడియోలో ఏముందంటే.. ముందుగా ప్రిన్సిపల్, లైబ్రేరియన్ ఇద్దరూ ఒకరిపై ఒకరు గట్టిగా అరుచుకుంటూ కనిపించారు. ఈ క్రమంలోనే లైబ్రేరియన్ తన ఫోన్‌తో ప్రిన్సిపల్ తిట్లను రికార్డు చేయడం మొదలుపెట్టింది. దాంతో ఆగ్రహించిన ప్రిన్సిపల్.. లైబ్రేరియన్‌ను చెంపపై కొట్టింది. ఆపై ఆమె ఫోన్‌ను లాక్కుని నేలకు కొట్టింది. ఫోన్ పగిలిపోయింది. దాంతో కోపంతో ఊగిపోయిన లైబ్రేరియన్ 'నన్ను కొట్టడానికి నీకు ఎంత ధైర్యం..?' అంటూ వాదనకు దిగింది.ఈ క్రమంలో ప్రిన్సిపల్ తన ఫోన్‌లో లైబ్రేరియన్ వాదనను రికార్డు చేయడం స్టార్ట్ చేసింది. ఆగ్రహించిన లైబ్రేరియన్ ప్రిన్సిపల్‌పై చేయిచేసుకుంది. దాంతో ప్రిన్సిపల్ తిరగబడింది. ఇద్దరూ ఒకరిపై ఒకరు పిడిగుద్దులు కురిపించుకున్నారు. జుట్లు పట్టుకుని కొట్టుకున్నారు. చివరికి ఇద్దరూ అలిసిపోయి నిలబడ్డా ఒకరి జుట్టును ఒకరు మాత్రం విడిచిపెట్టలేదు. ఆఖరికి స్కూల్‌లో పనిచేసే ఆయా బతిమాలి ఇద్దరినీ విడిపించింది.ఈ వీడియో ఇప్పుడు వైరల్ కావడంతో స్కూల్ యాజమాన్యం ఇద్దరిని విధుల నుంచి తొలగించింది. వారిపై దర్యాప్తునకు ఆదేశించింది.


# నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

3 | హైదరాబాద్
బుధవారం
07। మే । 2025


## బుద్ధి మార్చుకోని పాకిస్తాన్.. 12వ రోజు కూడా కవ్వింపు చర్యలు



**జమ్ము కశ్మీర్:నవభూమి:** పాకిస్తాన్ ఆర్మీ దుష్ట బుద్ధి మార్చుకోవటం లేదు. భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న ఈ సమయంలో కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూనే ఉంది. లైన్ ఆఫ్ కంట్రోల్ పొడవునా కాల్పులకు పాల్పడుతోంది. 12వ రోజు కూడా పాక్ ఆర్మీ కాల్పులకు తెగబడింది. సోమవారం రాత్రి పాక్ రేంజర్లు సరిహద్దుల్లోని పలు చెక్ పోస్టుల వద్ద చిన్న ఆయుధాలతో కాల్పులు జరిపారు. కుప్వారా, బారాముల్లా, పూంఛ్, రాజౌరి, మెంధర్, నౌషెరా, సుందర్బని, అక్నూర్ సెక్టార్లలో కాల్పులకు తెగబడ్డారు. భారత సైన్యం.. పాక్ రేంజర్లకు ధీటుగా సమాధానం ఇస్తోంది. వారి దుష్ట చర్యల్ని సమర్థవంతంగా తిప్పికొడుతోంది.పహల్గామ్ ఉగ్రదాడి తర్వాతినుంచి పాక్ పిచ్చిపట్టినట్లుగా ప్రవర్తిస్తోంది. ఓ వైపు భారత్ తీసుకుంటున్న నిర్ణయాలతో పాకిస్తాన్ అల్లాడిపోతోంది. ఇప్పటికే పాక్‌లోని చాలా మంది అధికారులు యుద్ధం తప్పదని భావిస్తున్నారు. ఒక వేళ యుద్ధం వస్తే దేశం వదలిపారిపోతామని అంటున్నారు. భారత్ మాత్రం యుద్ధానికి సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. మరో వైపు భారత్ మీద కక్ష తీర్చుకోవడానికి పాకిస్తాన్ అన్ని విధాలుగా ప్రయత్నిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే నిత్యం సరిహద్దుల వెంబడి పాక్ ఆర్మీ కాల్పులకు తెగబడుతోంది. దీని కారణంగా ఇప్పటి వరకు 26 మంది దాకా ప్రజలు చనిపోయారు.ఉగ్రవాదులు జమ్మూకాశ్మీర్‌లోని జైళ్లను టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. హైప్రొఫైల్ టెర్రిస్టులతో పాటు గ్రౌండ్ వర్కర్లు ఉన్న జైళ్లపై ఉగ్రవాదులు దాడులకు పాల్పడే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ హెచ్చరికలు జారీ చేసింది. ఉగ్రదాడి జరిగే అవకాశం ఉన్న జైళ్లలో శ్రీనగర్ సెంట్రల్ జైలు, కోట్ భవ్‌లాల్ జైల్, జమ్మూ జైలు ఉన్నాయి. ఇండియన్ ఆర్మీ వెహికల్స్‌పై దాడికి పాల్పడ్డ కేసులో అరెస్టైన నిసార్, ముస్తక్‌లను నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ విచారించింది. విచారణ సందర్భంగా వారు జైళ్లపై ఉగ్ర కుట్ర గురించి బయటపెట్టినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జమ్మూకాశ్మీర్‌లోని జైళ్ల సెక్యూరిటీ బాధ్యత నిర్వహిస్తున్న సీఐఎస్ఎఫ్ అలర్ట్ అయింది.

## పాక్తిసాన్‌తో ఉద్రిక్తతల వేళ..నేడు కేంద్ర కేబినెట్ కీలక సమావేశం..!



**జమ్ము కశ్మీర్:నవభూమి:**పహల్గాం ఉగ్ర దాడి తర్వాతం భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రికత్తలు మరింత పెరిగాయి. అన్నివిధాలుగా పాక్‌ను దెబ్బకొట్టేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. త్రివిధ దళాల అధిపతులు, రక్షణ మంత్రి సహా పలువురితో ఇప్పటికే కీలక సమావేశాలు నిర్వహించారు. తాజాగా బుధవారం కేంద్ర కేబినెట్ సమావేశం కానున్నది. ఈ సమావేశంలో సరిహద్దుల్లో భద్రతతో పాటు ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై మంత్రులు చర్చించనున్నారు.
ఇప్పటికే నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ దోవల్ ప్రధాని నరేంద్ర మోదీతో వరుసగా భేటీ అయ్యారు. బుధవారం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్రం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేబినెట్ భేటీ కానుండడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ భేటీలో ఏం నిర్ణయం తీసుకుంటారనే చర్చ సాగుతున్నది. వాస్తవానికి, పెహల్గాం ఉగ్రదాడిని భారత్ తీవ్రంగా పరిగణించింది. అప్పటి నుంచి పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే పాక్ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకున్నది. సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. సార్క్ వీసా స్కీమ్‌ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లో ఉన్న పాకిస్తాన్ పౌరులంతా ఆ దేశానికి వెళ్లిపోవాలని ఆదేశించిన విషయం తెలిసిందే. అట్టారీ సరిహద్దు మూసివేత, పాక్ విమానాలకు గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ దరుణంలో పాక్ దాడులకు తెగబడవచ్చన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రధాని మోదీ దేశ భద్రత విషయంలో వరుస భేటీలు నిర్వహిస్తుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ తరుణంలో ప్రధాని అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనున్నది. భేటీలో పాకిస్తాన్ దాడులు చేస్తే ఎలా వ్యవహరించాలి..? ప్రజలు ఆందోళనకు గురవకుండా ఎలాంటి సూచనలు చేయాలి దేశంలో అత్యవసరమైన కీలకమైన కర్మాగారాలు ఎక్కడ ఉన్నాయి..? ఏదైనా ప్రమాదం వాటిల్లితే ప్రజలను తరలించేందుకు ఉన్న మార్గాలంటీ ? తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది.

## పిడుగుపాటు మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా



**న్యూఢిల్లీ-నవభూమి:** గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలవల్ల వరి , మామిడి సహా పలు పంటలకు నష్టం వాటిల్లుతోంది. కొన్ని రాష్ట్రాల్లో వర్షాలతోపాటు పిడుగులు కూడా పడ్డాయి. బీహార్‌లో కూడా సోమవారం పట్నా గయా జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షం పడింది.%ఈ పిడుగుల వల్ల పట్నాలో ముగ్గురు, గయాలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. పిడుగుపాటు మృతుల కుటుంబాలకు బీహార్ సీఎం నితీశ్ కుమార్ రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అకాల వర్షాల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## మానవ అభివృద్ధి సూచీలో దేశం పురోగతి.. భారత్ స్థానం ఎంతంటే..!

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచ 'మానవాభివృద్ధి సూచీ (%ఎణ×%)'లో భారత్ పురోగతి సాధించింది. 2023 ఏడాదికి సంబంధించి మొత్తం 193 దేశాల్లో భారత్‌కు 130వ స్థానం దక్కింది. అంతకుముందు ఏడాది అంటే 2022తో పోల్చుకుంటే మూడు స్థానాలు మెరుగుపడింది. 2022 ఏడాదికి సంబంధించిన మానవాభివృద్ధి సూచీలో భారత్ 133వ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఏడాది మూడు స్థానాలు పురోగతి చెందింది.ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (%ఖచీణూ%) కి సంబంధించిన మానవాభివృద్ధి సూచీ-2025 నివేదిక మంగళవారం విడుదలైంది. ఈ నివేదికలో 2023 ఏడాదికి సంబంధించిన డేటాను ప్రకటించారు. అదేవిధంగా లింగ అసమానత సూచీలో కూడా భారత్ వృద్ధిని నమోదు చేసింది.

## మూడ్రోజుల ముందే ఉగ్రదాడి సమాచారం.. అయినా భద్రత ఎందుక కల్పించలేదు..: మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ-నవభూమి:**జమ్ము కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. పహల్గాం భద్రత గురించి మరోసారి ప్రశ్నించారు. ఉగ్రదాడికి మూడ్రోజుల ముందుగానే ఇంటిలెజెన్స్ నిఘా వర్గాల నుంచి సమాచారం వచ్చిందని.. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ తన కశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని చెప్పారు. కానీ ఆ తర్వాత భద్రతా బలగాలు అక్కడ ఎందుకు భద్రత కల్పించలేదో కచ్చితంగా సమాధానం చెప్పాలని అన్నారు.
ఏప్రిల్ 22వ తేదీన జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన విషయం అందరికీ తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు కేవలం ముస్లిం కాని పురుషులనే లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడ్డారు. ఆపై ఉగ్రవాదులు అడవుల్లోకి పారిపోగా.. భద్రతా బలగాలు వారికోసం తీవ్రంగా గాలిస్తున్నాయి. అయితే ఎప్పుడూ పర్యటక ప్రాంతాల్లో భారీ భద్రత కల్పించే ప్రభుత్వం.. ఘటన సమయంలో ఎందుకు అక్కడ జవాన్లను ఉంచలేదని ఇప్పటికే అనేక మంది అనుమానాలు వ్యక్తం చేశారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించి సమాధానం చెప్పింది.సాధారణంగా జూన్ నెల నుంచి ప్రారంభం అయ్యే అమర్‌నాథ్ యాత్ర వరకు ఈ లోయ వద్దకు పర్యాటకులు వెళ్లకుండా ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపింది. ఈసారి కాస్త ముందుగానే బైసరన్ లోయను తెరిచిన స్థానిక అధికారులు.. భద్రతా బలగాలకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని వివరించింది. అందుకే అక్కడ ఎలాంటి భద్రత లేదని స్పష్టం చేసింది. అయితే తాజాగా మరోసారి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దీనిపై ప్రశ్నలు విసిరారు. సంవిధాన్ బచావో పేరుతో రాంచీ వేదికగా నిర్వహించిన ఓ సభలో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు.దేశంలో పరిస్థితుల గురించి మీ అందరికీ తెలుసంటూనే.. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి నిఘా వైఫల్యం ఉందని ప్రభుత్వం అంగీకరించిందని గుర్తు చేశారు. ఇంటెలిజెన్స్‌ను పటిష్ఠ పరుచుకుంటామని వాళ్లే చెప్పారన్నారు. దాడికి మూడు రోజుల ముందే ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని.. నిఘా వర్గాలు సమాచారం ఇచ్చాయని తనకు తెలిసిందన్నారు. అందుకే ప్రధాని మోదీ తన పర్యటనను రద్దు చేసుకున్నారని వివరించారు. కానీ ఆ తర్వాత సిబ్బంది తగినంత భద్రతా ఏర్పాట్లు ఎందుకు చేయలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎలాంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి తమ పార్టీ మద్దతుగా నిలుస్తుందన్నారు. రాజకీయ విభేదాలు, పార్టీలకు అతీతంగా తాము దేశం కోసం తొలి ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు.

## పాక్‌పై దాడికి ముందు చైనాను పరిగణనలోకి తీసుకోండి



**జమ్ము కశ్మీర్:నవభూమి:**పహల్గామ్ ఘటనతో రగిలిపోతోన్న భారత్... పాకిస్థాన్‌ను అన్ని విధాలుగా అష్టదిగ్బంధం చేసి.. దాని వెన్ను విరిచే ప్రయత్నాలు చేస్తోంది. నేడో రేపో సైనిక చర్య కూడా చేపట్టే అవకాశం ఉంది. పాకిస్థాన్ నాయకులు, అధికారులు కూడా దాడి తప్పదనే భయంతోనే ఉన్నారు. ఈ క్రమంలో అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు భారత్‌ను సమర్థించారు. తన దేశ సార్వభౌమత్వం, ప్రజలపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునే హక్కు న్యూఢిల్లీకి ఉందని స్పష్టం చేశారు. 'తన సార్వభౌమత్వం, ప్రజలపై ఉగ్రవాదుల దాడులకు ప్రతీకారం తీర్చుకోవడం, వాటిని నిర్మూలించడానికి ప్రయత్నించడం అనేది భారత్‌కు పూర్తి హక్కు' అని అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ చెప్పారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ దాడికి పాకిస్థాన్‌పై భారత్ దాడిచేస్తుందనే వార్తల నేపథ్యంలో ఆయన ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది. పాక్ దొంగ దెబ్బ తీయడానికి ప్రయత్నాలు చేస్తూ.. భారత రక్షణ రంగ వెబ్‌సైట్లపై సైబర్ దాడికి ప్రయత్నిస్తోంది.బోల్టన్ మాట్లాడుతూ.. 'భారత్‌కు స్వీయ రక్షణ హక్కు ఉంది.. సైనిక ప్రతిచర్యకు ముందు అన్ని రకాల దౌత్య మార్గాలను పూర్తిగా వినియోగించాలి' అని సూచించారు. ప్రపంచానికి భారత్ ఒక ఉదాహరణగా నిలవాలని, సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు అన్ని ప్రయత్నాలూ చేసినట్టు రికార్డు ఉండాలని చెప్పారు. 'భారత ప్రధాని నరేంద్ర మోదీ 2019 ఫిబ్రవరి పుల్వామా ఉగ్రదాడి సమయంలోనే గొప్ప సహనాన్ని ప్రదర్శించారు' అని గుర్తుచేశారు. పుల్వామాలో జైషే మహ్మద్ ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిలో 40 మంది జవాన్లు అమరులైన విషయం తెలిసిందే.. ఈ ఘటనతో బాలాకోట్‌లోని జైషే శిబిరాలపై భారత వాయుసేన దాడిచేసింది.పహల్గామ్ దాడికి ప్రతీకారంగా సైనిక చర్య జరగనుందనే ప్రచారం జరుగుతోన్న నేపథ్యంలో "ఇది చాలా క్లిష్టమైన సమస్య. కానీ ఇప్పుడు మనం (అంటే అమెరికా ,ఇతర దేశాలు) ఇరు దేశాలకు హితవు పలికే అవకాశం ఉంది. కానీ, ఈ సమస్య పునరావృతం కాకుండా చూసే మార్గాన్ని మనం అన్వేషిద్దాం' అని ఆయన సూచించారు. ఇందుకు ఆయన రెండు మార్గాలను వెల్లడించారు.
ఆగిపోయిన చీనాబ్ నీళ్లు.. ఎడారిగా పాకిస్థాన్ "పాకిస్థాన్‌పై పెరిగుతున్న చైనా ప్రభావం గురించి భారత్ తీవ్రంగా ఆలోచించాలి... ఇరు దేశాలు ( భారత్, పాక్) పరస్పరం కూర్చుని. మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా చర్చించుకోవాలి' అని బోల్టన్ సూచించారు. 'ఇదే సమయంలో చైనాను సంప్రదించి, ఉగ్రవాద సమూహాలను పాక్ నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేయాలి... ఈ రెండు మార్గాలు విఫలమైన తర్వాతే పాకిస్థాన్‌పై అన్ని దౌత్యపరమైన చర్యలు తీసుకున్నామని ప్రపంచానికి తెలియజేసి సైనిక చర్యపై ముందుకెళ్లాలి' అని ఆయన చెప్పారు.అంతేకాదు.. సైనిక చర్య ఉగ్రసంస్థలే లక్ష్యంగా ఉండాలన్న ఆయన.. తద్వారా పాకిస్థాన్‌కు మళ్లీ చర్చలు ప్రారంభించుకునే అవకాశం ఇచ్చినట్టు అవుతుందని వివరించారు. 'పొరుగు దేశాలతో విభేదాలు ఉండొచ్చు... కానీ దాన్ని వ్యక్తపరించేందుకు ఉగ్రవాదాన్ని ఎంచుకోవడం ఎప్పటికీ సరైన మార్గం కాదు' అని బోల్టన్ ఉద్ఘాటించారు.

## అదంతా ప్రమాదకరమైన సంస్కృతి పోలీసులపై నిప్పులు చెరిగిన బాంబే హైకోర్టు



**న్యూఢిల్లీ-నవభూమి:**తాజాగా ఓ కేసును విచారించిన బాంబే హైకోర్టు పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యంగా ఛార్జ్‌షీట్లలో సాక్షుల వాంగ్మూలాలను కాపీ, పేస్ట్ చేయడాన్ని గుర్తించి మండిపడింది. తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో కూడా సాక్షుల వాంగ్మూలాలను ఛార్జ్‌షీట్లలో కాపీ, పేస్ట్ చేసే అధికారుల అలవాటును తీవ్రంగా పరిగణించింది. దీన్ని ప్రమాదకరమైన సంస్కృతిగా అభివర్ణిస్తూనే.. ఇది నిందితులకు చాలా బాగా ఉపయోగపడుతుందని తెలిపింది. ఇప్పటికైనా ఈ సంస్కృతికి పోలీసులు ముగింపు పలకాలని హెచ్చరికలు జారీ చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.తమపై నమోదు అయిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయాలని కోరుతూ కొంతమంది వ్యక్తులు బాంబే హైకోర్టులో పిటిషన్ వేశారు. అయితే ఈరోజు బాంబే హైకోర్టుకు సంబంధించిన ఔరంగాబాద్ ధర్మాసనం.. ఈ పిటిషన్లను విచారించింది. ముఖ్యంగా 17 ఏళ్ల బాలుడిని ఆత్మహత్యకు ప్రేరేపించారనే ఆరోపణలతో వారిపై కేసు నమోదు కాగా.. ఛార్జీషీట్‌ను న్యాయమూర్తులు పరిశీలించారు. ఈక్రమంలోనే జస్టిస్ విభ కన్‌కన్‌వాడి, సంజయ్ దేశ్‌ముఖ్‌ల ధర్మాసనం సాక్షుల వాంగ్మూలాలు అన్నీ పేరాగ్రాఫ్ మొదట్లో, చివర్లో ఒకేలా ఉండటాన్ని గుర్తించారు.అవన్నింటినీ నిశితంగా పరిశీలిస్తే.. అదంతా కాపీ, పేస్ట్ చేసినట్లుగా తెలుస్తుందని అన్నారు. కాపీ, పేస్ట్ వాంగ్మూలాల సంస్కృతి చాలా ప్రమాదకరమైనది అని కొన్ని సందర్భాల్లో అనవసరంగా నిందితులకు ప్రయోజనం చేకూర్చవచ్చన్నారు. అలాంటి పరిస్థితుల్లో నిజమైన కేసు యొక్క తీవ్రత తగ్గిపోతుందని వ్యాఖ్యానించారు. పోలీసు దర్యాప్తులో ఇలాంటి తప్పులు న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తాయని న్యాయమూర్తులు అన్నారు. అత్యంత త్వరగా ఈ సాక్షల వాంగ్మూలాన్ని కాపీ, పేస్ట్ చేయడం మానేయాలని సూచించారు. ఇది చాలా ప్రమాదకర సంస్కృతి అంటూనే.. దీన్ని త్వరగా విడనాడాలని వివరించారు.ఈ సమస్యను ఎత్తి చూపినప్పటికీ.. నేరం తీవ్రమైందని చెబుతూ ఈ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయమూర్తులు రద్దు చేయలేరు. అలాగే ఈ విషయంలో సహాయం చేయడానికి న్యాయవాది ముకుల్ కులకర్ణిని అమికస్ క్యూరీగా నియమించింది. డేటాను సేకరించడం మరియు సమస్యను పరిష్కరించడానికి, దర్యాప్తు నాణ్యతను మెరుగు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోగగల నిర్దిష్ట చర్యలను సూచించే బాధ్యతను ఆయనపై ఉంచింది. అలాగే ఈ కేసును జూన్ 27 తేదీకి వాయిదా వేశారు.

# భారత్-పాక్ యుద్ధ భయాలు





**జమ్ము కశ్మీర్:నవభూమి:**పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత.. భారత్, పాక్ మధ్య తలెత్తిన తీవ్ర ఉద్రిక్తతలు యుద్ధానికి దారి తీసే అవకాశాలు ఉన్నాయనే ఊహాగానాలు రోజురోజుకూ తీవ్రం అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఎప్పుడు ఏం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది. రెండు దేశాల సైన్యాలు అలర్ట్ కావడం.. సరిహద్దుల్లో భారీగా మోహరించడం, ఆయుధ సంపత్తిని తరలించడం.. సరిహద్దుల్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి పాక్ చేస్తున్న కాల్పులను భారత బలగాలు తిప్పికొట్టడం.. రెండు దేశాలు పోటాపోటీగా క్షిపణి ప్రయోగాలు చేయడం వంటి వాటితో త్వరలోనే యుద్ధం రానుందనే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శత్రు దేశం నుంచి దాడులు జరిగితే.. ప్రజలు ప్రాణాలు దక్కించుకునేందుకు ఆత్మరక్షణ కోసం పాటించాల్సిన అంశాలపై మే 7వ తేదీన (బుధవారం) దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సెక్యూరిటీ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించింది.ఈ సెక్యూరిటీ మాక్ డ్రిల్స్‌కు సంబంధించి కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నేతృత్వంలో తాజాగా కీలక భేటీ జరిగింది. దేశంలో దాడులు జరిగే అవకాశం ఉన్న జిల్లాలను 3 కేటగిరీలుగా ఈ సమావేశంలో విభజించారు. ప్రధానమంత్రి నివాసం, త్రివిధ దళాల హెడ్ క్వార్టర్స్ ఉండడంతో దేశ రాజధాని ఢిల్లీతోపాటు తారాపూర్ అణు కేంద్రాన్ని కేటగిరి 1లో పెట్టారు. ఇక కేటగిరి 2లో తెలుగు రాష్ట్రాల్లోని విశాఖపట్నం, హైదరాబాద్ నగరాలు ఉన్నాయి. రేపు దేశవ్యాప్తంగా మొత్తం 259 చోట్ల మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. కాశ్మీర్, గుజరాత్, హర్యాణా, అస్సాం, రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అత్యధిక చోట్ల మాక్ డ్రిల్స్ నిర్వహించాలని నిర్ణయించి ఏర్పాట్లు చేశారు.ఇక మెట్రో స్టేషన్లు, రక్షణ సంస్థలు, కీలక ప్రాజెక్టుల రక్షణ పైన రేపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఈ మాక్ డ్రిల్స్‌లో అధికారులతో పాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, %చీజజ, చీూ%, నెహ్రూ యువకేంద్రాలు, కాలేజీలు, స్కూల్ స్టూడెంట్స్‌ను భాగస్వాములను చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఒకవేళ యుద్ధంలో శత్రువులు దాడి చేస్తే.. తమను తాము రక్షించుకోవడంతో పాటు విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో ఈ మాక్ డ్రిల్‌లో అవగాహన కల్పించాలని కేంద్ర హోంశాఖ తెలిపింది.అయితే ఇలా సెక్యూరిటీ మాక్ డ్రిల్స్ నిర్వహించడం మన దేశంలో కొత్తదేమీ కాదు. 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసం జరిగిన భారత్-పాక్ యుద్ధం సమయంలో ప్రజల భద్రత కోసం అప్పటి ప్రభుత్వం యుద్ధానికి ముందు సెక్యూరిటీ మాక్ డ్రిల్స్‌ను నిర్వహించింది. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు 54 ఏళ్ల తర్వాత మరోసారి కేంద్ర ప్రభుత్వం దేశంలో మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తోంది.

## భారత భూభాగంలోకి మరో పాకిస్థానీ.. అదుపులోకి తీసుకున్న ఆర్మీ



**జమ్ము కశ్మీర్:నవభూమి:**పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో భారత సరిహద్దుల్లో పాకిస్థాన్ పౌరులు పట్టుబడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇవాళ జమ్ముకశ్మీర్ లోని పూంచ్ జిల్లా లో నియంత్రణ రేఖ వద్ద అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఒక పాకిస్థానీని ఆర్మీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు.సోమవారం కూడా పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ సరిహద్దుల్లోకి అక్రమంగా చొరబడ్డ ఒక పాకిస్థాన్ జాతీయుడిని బీఎస్ఎఫ్ జవాన్‌లు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పంజాబ్ పోలీసులకు అప్పగించారు. ఆ ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండగానే తాజాగా మరో పాకిస్థానీ భారత్‌లో చొరబడ్డాడు. ఇదిలావుంటే ఏప్రిల్ 23న ఒక బీఎస్ఎఫ్ జవాన్‌ను పాకిస్థాన్ రేంజర్స్ అదుపులోకి తీసుకున్నారు.సరిహద్దుల్లో వ్యవసాయ పనులు చేస్తున్న కూలీలకు రక్షణగా వెళ్లిన జవాన్ పొరపాటున ఫెన్సింగ్ దాటి వెళ్లడంతో పాక్ రేంజర్స్ అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని విడిపించేందుకు సంప్రతింపులు కొనసాగుతున్నాయి. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో జవాన్‌లు బార్డర్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆర్మీ ఉన్నతాధికారులు సూచించారు. పొరపాటున కూడా అవతలివైపు అడుగుపెట్టవద్దని చెప్పారు.

## లోయలో పడ్డ బస్సు.. ఇద్దరు మృతి.. 40 మందికిపైగా గాయాలు



**జమ్ము కశ్మీర్:నవభూమి:**జమ్ము కశ్మీర్ లోని పూంచ్ జిల్లాలో రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణి కులతో వెళున్న బస్సు అదుపుతప్పి రోడ్డుపక్కన లోయలోకి పడిపోయింది . ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయాలపాలయ్యారు.ఈ ఘటన మెంధార్ లోని ఘని ప్రాంతంలో మంగళవారం చోటు చేసుకుంది. ఉదయం 9:20 గంటల ప్రాంతంలో బస్సు ఘని గ్రామం నుంచి మెంధార్ వైపు వెళ్తోంది. ఈ క్రమంలో ఓ వంపు వద్ద డ్రైవర్ బస్సుపై నియంత్రణ కోల్పోయాడు. ఫలితంగా బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 42 మంది గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన మెంధార్‌లోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం రాజౌరికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## బాగ్లిహార్ డ్యామ్ నుంచి పాకిస్థాన్‌కు స్వల్పంగా నీటి విడుదల..



**జమ్ము కశ్మీర్:నవభూమి:**పహల్గాం ఉగ్రదాడి నేపథ్యం లో భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితంగా ఇరు దేశాల మధ్య చర్యప్రతీకార చర్యలు కొనసాగుతున్నాయి. ఎగుమతులు, దిగుమతులపై నిషేధాలు.. విమానాల రాకపోకలను అడ్డుకునేందుకు గగన తలాల మూసివేత లాంటి చర్యలు రెండు దేశాలు పోటీపడి చేపడుతున్నాయి.ఈ క్రమంలో భారత్ ఒకడుగు ముందుకేసి పాకిస్థాన్‌కు సింధూ జలాలను నిలిపివేసింది. అందులో భాగంగా భారత్‌లోని వివిధ డ్యామ్‌ల నుంచి నీటి విడుదలను కట్టడిచేసింది. అన్ని ప్రాజెక్టుల గేట్లను మూసివేసింది. ప్రస్తుతం రాంబన్ జిల్లాలో చీనాబ్ నదిపై నిర్మించిన బాగ్లిహార్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టు నుంచి మాత్రం స్వల్పంగా నీరు దిగువకు విడుదలవుతోంది. ఒక గేటు మినహా మిగతా గేట్లన్నీ పూర్తిగా మూతపడ్డాయి.

## కర్రెగుట్టలో ఎదురుకాల్పులు.. మహిళా మావోయిస్టు మృతి

**ఛత్తీస్‌గఢ్ -నవభూమి:**ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. మావోయిస్టుల కోసం గత కొన్ని రోజులుగా అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు ప్రాణాలు కోల్పోయింది.తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని బీజాపూర్ జిల్లా కర్రెగుట్టలో మావోయిస్టుల కోసం భద్రతా దళాల కూంబింగ్ కొనసాగుతోంది. 'ఆపరేషన్ కగార్' పేరుతో కర్రెగుట్టలో కేంద్ర బలగాలు గత 15 రోజులుగా నిర్విరామంగా కూంబింగ్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం అక్కడ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మహిళా మావోయిస్టు మృతి చెందింది. ఈ మేరకు స్పాట్‌లో 303 రైఫిల్ స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ తెలిపారు.

## జమ్ముకశ్మీర్ పెన్షన్ సువిధ పోర్టల్‌ను ప్రారంభించిన సీఎం ఒమర్ అబ్దుల్లా..




**న్యూఢిల్లీ-నవభూమి:** జమ్ముకశ్మీర్ లోని మాజీ ఉద్యోగులు మాజీ చట్టసభ్యులు పెన్షన్ పొందడాన్ని సులభతరం చేసే చర్యలో భాగంగా సీఎం ఒమర్ అబ్దుల్లా 'జమ్ముకశ్మీర్ పెన్షన్ సువిధ పోర్టల్‌ను ప్రారంభించారు. శ్రీనగర్‌లోని సివిల్ సెక్రెటేరియట్‌లో ఈ పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. జమ్ముకశ్మీర్ కోసం దశాబ్దాలుగా సేవలందించిన మాజీ ఉద్యోగులు, చట్టసభల మాజీ సభ్యులు సులభతరమైన పెన్షన్ ప్రక్రియను వినియోగించుకునేందుకు అన్ని విధాలుగా యోగ్యతను కలిగి ఉన్నారని అన్నారు. అందుకోసమే ఇప్పుడు జమ్ముకశ్మీర్ పెన్షన్ సువిధ పోర్టల్‌ను ప్రారంభించానని చెప్పారు. దాంతో వారికి పెన్షన్ సెటిల్‌మెంట్‌లు చేసుకోవడం సులువు అవుతుందని తెలిపారు.



## భారతీయులకు పహల్గాం పరీక్ష

విషాదం నడుమ భరోసాకు ఆలంబన లభించడం నిస్సందేహంగా ఉదాత్త భావోద్వేగాన్ని కలిగిస్తుంది. పహల్గాంలో ఉగ్రవాదులు హతమార్చిన పర్యాటకులలో ఒకరు కేరళవాసి ఎన్. రామచంద్రన్. ఆయన కుమార్తె ఆరతీ శరత్ స్వస్థలానికి తిరిగివచ్చిన అనంతరం ఆ కష్ట సమయంలో తనకు అవసరమైన సహాయాన్ని ఇద్దరు యువకుల నుంచి ఎలా పొందిందీ చాలా ఉద్వేగంతో చెప్పారు. ఆమె మాటలను 'ది హిందూ' ఇలా ఉటంకించింది: 'ముసాఫిర్, మరో స్థానిక డ్రైవర్ సమీర్ చివరివరకు నాతోనే ఉన్నారు. ఆస్పత్రిలో శవాల గది వెలుపల తెల్లవారుజాము 3 గంటలదాకా నిలబడి ఉన్నప్పుడు కూడా వారు నా పక్కనే ఉన్నారు. వారిరువురూ నన్ను ఒక చెల్లెలుగా ఆదరించారు. కశ్మీర్ నాకు ఇద్దరు సోదరులను ఇచ్చింది'. పహల్గాంలో 26 మంది అమాయకులను బలిగొన్న ఉగ్రవాదుల రాక్షసచర్యకు సమస్త కశ్మీర్ ప్రజలు ప్రతిస్పందించిన తీరుకు ముసాఫిర్, సమీర్ ప్రతినిధులని పలు దినపత్రికలలో వెలువడిన వార్తా కథనాలు ధ్రువీకరించాయి. ఘటన ప్రదేశంలో ఉన్న పలువురు పర్యాటకులను కశ్మీరీ గైడ్‌లు స్వయంగా సురక్షిత ప్రదేశాలకు తీసుకువెళ్లారు. తన వృత్తి సహచరుల వలే ముస్లిం మతస్తుడు అయిన ఒక గైడ్‌ను ఉగ్రవాదులు హతమార్చారు. భయాందోళనలలో ఉన్న పర్యాటకులకు ముస్లిం మతాచార్యులు మసీదులలో ఆశ్రయం కల్పించారు. ఆ క్లిష్ట సమయంలో టాక్సీ డ్రైవర్లు డబ్బులు తీసుకోకుండా పర్యాటకులను వారి వారి హోటళ్లకు, విమానాశ్రయానికి తీసుకువెళ్లారు. పహల్గాం ఘటన మరుసటి రోజు కశ్మీర్ అంతటా ప్రజలు సంపూర్ణ హర్తాళ్ పాటించారు. ఉగ్ర హింసాకాండ బాధితులకు సంతాపంగా దుకాణాలు, హోటళ్లు, పాఠశాలలు, కళాశాలలు అన్నిటినీ మూసివేశారు. పాలక ప్రతిపక్షాలతో పాటు అన్ని రాజకీయ పార్టీలు ఉగ్రవాదులను, సరిహద్దుల ఆవల నుంచి వారికి మద్దతునిస్తున్న వారి అమానుషత్వాన్ని ఖండిస్తూ ర్యాలీలు నిర్వహించాయి. ఉగ్రవాద దాడి సందర్భంలో కశ్మీరీల మానవీయ ప్రవర్తనా ఉదంతాలు చరిత్రకారుడినైన నాకు దేశ విభజన వెనువెంటనే కశ్మీర్ లోయపై పాకిస్థాన్ ప్రప్రథమంగా దాడి చేసినప్పుడు సమస్త కశ్మీరీలు ఎలా ఆదర్శపూర్వకంగా వ్యవహరించిందీ గుర్తుచేశాయి. 1947 శరత్కాలంలో దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో, తూర్పు, పశ్చిమ పంజాబ్‌లలో మతోన్మాద హింసాకాండ తీవ్ర స్థాయిలో జరుగుతుండగా కశ్మీర్ సంపూర్ణంగా మత సామరస్యానికి నెలవుగా ఉన్నది. ముస్లింలు, హిందువులు, సిక్కులు దృఢ సంఘీభావంతో సమైక్యంగా దురాక్రమణదారును ఎదుర్కొన్నారు. పహల్గాంలో హిందువులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఉగ్రవాదులు దేశవ్యాప్తంగా ముస్లింలకు హిందువులు పూర్తిగా వ్యతిరేకులు అవుతారని, మత ఘర్షణలు ప్రజ్వరిల్లుతాయని భావించారు. ఈ లక్ష్య సాధనలో వారు కనీసం కశ్మీర్‌కు సంబంధించినంత వరకు విఫలమయ్యారు. సరే ఆ విషాద ఘటన అనంతరం మన దేశంలోని ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో నివసిస్తున్నవారూ కశ్మీరీల వలే ప్రవర్తించారా? రాజస్థాన్‌లో ఒక బీజేపీ ఎమ్మెల్యే శుక్రవారం ప్రార్థనల సమయంలో ఓ మసీదులోకి వెళ్లి 'జై శ్రీరామ్ 'అని అరిచాడు. 'పాకిస్థాన్ ముర్దాబాద్' అని రాసి ఉన్న ప్లకార్డును ప్రదర్శించాడు. అస్సోంలో బీజేపీ ముఖ్యమంత్రి రాజకీయ ప్రత్యర్థులను అరెస్ట్ చేయించేందుకు చొరవ చూపాడు. ఆ రాజకీయ ప్రత్యర్థులు 'భారత్ వ్యతిరేకులు' అనీ అస్సోం రాష్ట్ర పాలనా యంత్రాంగం ఆరోపించింది. సామాజిక మాధ్యమాలలో కూడా అటువంటి ఆరోపణలే చేసింది. మధ్యప్రదేశ్‌లో ముస్లిం మతస్తుడైన కాంగ్రెస్ ఎమ్మెల్యేకు, అజ్ఞాత వ్యక్తుల నుంచి చంపివేస్తామనే బెదిరింపులు వచ్చాయి. గుజరాత్‌లో 'చొరబాటుదారులు' అనే ఆరోపణతో వందలాది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిజానికి వారిలో అత్యధికులు నికార్సైన భారత పౌరులు. ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్‌లలో మితవాద వర్గాల గూండాలు కశ్మీరీ విద్యార్థులు హాస్టళ్లను వీడిపోయేలా బలవంతపెట్టారు. చాలా మంది కశ్మీరీ విద్యార్థులు విద్యాభ్యాసాన్ని విరమించి తమ స్వస్థలాలకు వెళ్లిపోతున్నారు. ముస్సోరిలో కశ్మీరీ శాలువాల విక్రేతలు తమ వ్యాపారానికి స్వస్తి చెప్పి కశ్మీర్‌కు వెళ్లిపోయారు. ఇప్పుడు కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న కశ్మీర్‌లో పహల్గాం ఘటనతో ఎటువంటి సంబంధంలేని ఎంతో మందిని అరెస్ట్ చేశారు. బుల్డోజర్లతో పలువురి కూల్చి వేశారు. ఈ చట్ట విరుద్ధ చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పహల్గాం ఘటన అనంతరం ప్రధానమంత్రి తన తొలి బహిరంగ ఉపన్యాసాన్ని బిహార్‌లో వెలువరించడం నిరుత్సాహం కలిగిస్తోంది. మరికొద్ది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రంలో ప్రధాని ఆ ఉపన్యాసం చేయడం గమనార్హం. ఆ ఉపన్యాసంలోను, ఆ తరువాత 'మన్ కి బాత్' ప్రసంగంలోను ఆసేతు హిమాచలం అన్ని భాషల వారూ పహల్గాం ఘటనను ముక్తకంఠంతో ఖండించారని పేర్కొన్నారు. ఈ దేశంలో బహుళ మతాలు విలసిల్లుతున్నాయని, ఆ మత బాహుళ్యం మన దేశానికి ఒక విశిష్టతను సమకూర్చుతుందనే వాస్తవాన్ని ఆయన అంగీకరించి ఉన్నట్టయితే ఉదాత్త రాజనీతిజ్ఞత అయివుండేది. మతాలకతీతంగా సమస్త ప్రజలూ పహల్గాం ఘటనను ఖండించారనే విషయాన్ని ఆయన ప్రస్తావించలేదు. ముఖ్యంగా ఘటన సందర్భంలోనూ, ఆ తరువాత కశ్మీరీలు మానవీయంగా వ్యవహరించిన వైనం ఆయనకు తెలీకుండా ఎలా ఉంటుంది? ఉగ్రవాద ఘటనపై చర్చించేందుకు జరిగిన అఖిలపక్ష సమావేశానికి ప్రధానమంత్రి హాజరుకాకపోవడం ప్రజాస్వామిక కార్యసరళి పట్ల ఆయన నిర్లక్ష్య వైఖరిని స్పష్టంగా సూచించింది. ప్రధానమంత్రి భాషా వైవిధ్యాన్ని గౌరవించారుగానీ మత బహుళత్వాన్ని విస్మరించారు (ఇతర బీజేపీ నాయకులు మరింత సంకుచితత్వంతో వ్యవహరించారు. వారి దృష్టిలో హిందీయే సర్వోన్నత భాష, హిందూమతమే సర్వోన్నత మతం). ఈ దృష్ట్యా, పహల్గాం మారణ కాండకు వ్యతిరేకంగా సమస్త భారతీయులు మతాలకతీతంగా సమైక్యంగా నిలబడ్డారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రకటించడం ఉత్సాహజనకంగా ఉన్నది. సరిహద్దు ఆవలివైపువారి అండదండలతో గతంలో సంభవించిన ఉగ్రవాద దాడుల వలే పహల్గాం ఘాతుకం కూడా రెండు పరీక్షలు పెట్టింది. ఒకటి భారత రాజ్యవ్యవస్థకు, రెండోది భారత ప్రజలకు. ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువలు, బహుత్వవాద సంప్రదాయాలను సమర్థించే ఆలోచనాపరుడుగా పహల్గాం ఘటనకు సహచర పౌరులు ఎలా ప్రతిస్పందించాలనే విషయమై నాకు స్పష్టమైన భావాలు, అభిప్రాయాలు ఉన్నాయి. అవి చాలా వరకు జవహర్‌లాల్ నెహ్రూ భావాలతో ఏకీభవిస్తాయి. దేశ విభజన అనంతరం రెండు నెలలకు అక్టోబర్ 15, 1947న రాష్ట్రాల ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో నెహ్రూ ఇలా పేర్కొన్నారు: 'మన దేశంలో ముస్లిం మైనారిటీ ప్రజలు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారు, ఈ దేశం నుంచి వెళ్లి పోదల్చుకున్నప్పటికీ ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితి వారిది. వారు ఈ దేశంలోనే నివసించాలి. పాకిస్థాన్ ఎంతగా రెచ్చగొట్టినా, ఆ దేశంలోని ముస్లిమేతరులను ఎంతగా వేధింపులకు గురి చేస్తున్నా మనం మాత్రం మన దేశంలోని ముస్లిం మైనారిటీలను గౌరవాదరాలతో చూడాలి.

## భవిష్యత్ తరాల కోసం సంస్కరణలు తీసుకువచ్చిన మహానుభావుడు



రాజకీయాల్లో అతి సామాన్యునిగా ప్రవేశించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా సేవలందించిన తొలి తరం దళిత శిఖరం దామోదరం సంజీవయ్య.. ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలోని దళిత మాల దాసరి కుటుంబంలో జన్మించిన దామోదరం సంజీవయ్య పశువుల కాపరి నుండి జీవితం ప్రారంభించి ఆత్మ ధైర్యంతో ముందుకు సాగి దేశానికి స్వతంత్రం వచ్చిన తొలినాళ్లలో రాజకీయ స్వాతంత్ర పోరాట ఉద్దండ నాయకులతో కలిసి పనిచేసి తన ప్రతిభను చాటి ఉన్నత శిఖరాలు అధిష్టించిన అడుగడుగునా కుల వివక్షతను ఎదుర్కొని ఆత్మ అభిమానం కన్నా పదవులు గొప్ప కాదని భావించిన నాయకుడు దామోదరం సంజీవయ్య . ముఖ్యమంత్రి పదవికి ఉదయం రాజీనామా చేసి సాయంత్రం కుటుంబ సభ్యులు మిత్రులతో కలిసి వెళ్లి సికింద్రాబాద్ లో అంజలి థియేటర్ లో సినిమా చూసిన నిగర్వి దామోదరం సంజీవయ్య, కర్నూలు జిల్లా కేంద్రం కు ఐదు కిలోమీటర్ల దూరంలోని పెద్దపాడు గ్రామ దళిత మాల కులం నివాసులైన మునయ్య, సంకులమ్మ లకు ఐదవ సంతానంగా దామోదరం సంజీవయ్య జన్మించారు . ఆయన జన్మించిన కొద్ది రోజులకే అనారోగ్యంతో సంజీవయ్య తండ్రి మునయ్య మృతి చెందాడు. దీంతో వారి కుటుంబం వారి మేనమామ గ్రామానికి వెళ్ళింది. అందరికంటే చిన్నవాడైన దామోదరం సంజీవయ్యను పశువుల కాపరిగా పంపిచారు. మూడు సంవత్సరాల తర్వాత తిరిగి వారి స్వగ్రామం పెద్దపాడు చేరుకున్నారు. వీధి బడిలో చదువులు ప్రారంభించిన ఆయన సమాజంలో అసమానత లకు గురైన కులం నుండి వచ్చిన వ్యక్తిగా అనేక వివక్షతులకు గురగుతూనే చదువుల్లో ప్రావీణ్యత సాధించారు. అనంతపురంలోని డిగ్రీ కళాశాల లో డిగ్రీ పూర్తి చేశారు. కుటుంబ పరంగా ఆర్థిక సమస్యలు ఉండటంతో పౌర సరఫరాల శాఖ లో గుమస్తాగా పని చేశారు. కొంతకాలం ఉద్యోగం చేసి న్యాయశాఖ వృత్తి అభ్యసించడానికి మద్రాస్ లోని లా కళాశాలలో చేరారు. తను చదువులు పూర్తి అయిన తర్వాత ప్రముఖ న్యాయవాదిగా పేరున్న సీతామహాలక్ష్మి దగ్గర సహాయ న్యాయవాదిగా వృత్తి ప్రారంభించారు. అనుకోకుండా రాజకీయాల వైపు దామోదరం సంజీవయ్య జీవితం ప్రారంభమై నది మద్రాస్ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో సీనియర్ నాయకుడైన ఎస్ నాగప్ప ఎంపీ మరియు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సమయంలో మన ఎంపీ పదవికి రాజీనామా చేసి రాజాజీ మంత్రివర్గంలో మంత్రిగా చేరగా ఖాళీ అయిన పార్లమెంటు స్థానానికి ఎవరిని ఎంపిక చేయాలని కాంగ్రెస్ నాయకులు యోచిస్తున్న సమయంలో ఈ ప్రస్తావనను ప్రముఖ న్యాయవాది మహాలక్ష్మి ముందు ఉంచారు. ఎస్సీ సామాజిక వర్గం నుండి చదువుకున్న అభ్యర్థి కావాలని వారి ఆలోచన తెలిపారు. దీంతో స్పందించిన ఆమె తన వద్ద పనిచేస్తున్న సహాయ న్యాయవాది దామోదరం సంజీవయ్య పార్లమెంటు సభ్యునిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు.

### దామోదరం సంజీవయ్య చేపట్టిన పదవులు

న్యాయవాద వృత్తి వదిలిన దామోదరం సంజీవయ్య 1950 -52 ప్రొవిజన్ పార్లమెంట్ సభ్యునిగా పనిచేశారు. 1952 – 1953 లో శాసనసభ్యునిగా గెలిచి మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. 1953 నుండి 1954 లో ప్రకాశం పంతులు మంత్రివర్గంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గా, 55 - 56 లో బెజవాడ గోపాల్ రెడ్డి మంత్రివర్గంలో ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసారు, 56– 60 వరకు నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రిగా పనిచేశారు, 1960 నుండి 1962 వరకు దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ కు ఎంపికై నారు. 1962 నుండి 64 వరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీకి తొలి దళిత అధ్యక్షుడిగా ఎంపికై నారు. 1964 లో కేంద్ర మంత్రివర్గంలో నెహ్రూ క్యాబినెట్లో కేంద్ర కార్మిక శాఖలో మంత్రిగా పనిచేశారు, ఆ తరువాత లాల్ బహుదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ లు ప్రధాన మంత్రులుగా ఉన్న సమయంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు, రెండవసారి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేశారు. తర్వాత కాలంలో రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక సేవలు అందించారు పరిపాలనలో అభివృద్ధి దిశగా సంస్కరణలు తీసుకొచ్చిన మహా నాయకుడు రాజకీయాల్లో ప్రవేశించిన దామోదరం సంజీవయ్య కొత్త ఆవిష్కరణలకు పెద్దపీట వేసి అభివృద్ధి దిశగా సంస్కరణలు తీసుకువచ్చారు. ఆయన నిర్వహించిన మంత్రిత్వ శాఖలో ఎన్నో రకాల శాఖా పరమైన సంస్కరణలను తీసుకురావడంతోపాటు ప్రభుత్వాలు ప్రజల వద్ద చెరువ కావాలని ప్రతి సంక్షేమ కార్యక్రమం నిజమైన లబ్ధిదారులకు అందాలనేటువంటి ప్రయత్నాలు చేశారు. ప్రభుత్వంలో లంచాలు ఎక్కువైతనై ఆరోపణ రావడంతో అవినీతి నిరోధక శాఖ ను ఏర్పాటు చేసిన నాయకుడు దామోదరం సంజీవయ్య. కేంద్రంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో కార్మికుల హక్కుల కోసమై జెనీవాలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో అయన కార్మికులకు సంవత్సరానికి ఒకసారి బోనస్ ఇవ్వాలని ప్రతిపాదన తీసుకొచ్చి ఆమోదింపజేసిన నాయకుడు. దామోదరం సంజీవయ్య, దీంతో కేంద్రంలో గౌరవంగా మిగిలిన వారందరూ బోనస్ మంత్రిగా పిలుచుకున్నారు. దీనితో పాటు ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈఎస్ఐ ద్వారా ఇస్తున్న వైద్యంలో ఉద్యోగితోపాటు వారి భార్య తల్లిదండ్రులను కూడా చేర్చిన ఘనత దామోదరం సంజీవయ్యకు దక్కుతుంది. ఆంధ్రప్రదేశ్ లోని కాపులను, బలిజలను బీసీ కులంలో చేర్చి రిజర్వేషన్లు కల్పించారు. పెద్దమనుషుల ఒప్పందంలో ప్రతిపాదనలను తన వంతు పరిష్కరించుకోవడానికి ప్రయత్నించారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్ నగరంలో శివారు ప్రాంతాలలో పారిశ్రామిక కరణ కోసం ఆయన ఎంతగానో కృషి చేశారు జీడిమెట్ల ప్రాంతాన్ని పారిశ్రామిక వాడగా గుర్తించి , హెచ్ఎంటి, హెచ్ ఏ ఎల్, బీహెచ్ఈఎల్ లాంటి సమస్యలు తీసుకురావడానికి ఎంతగానో కృషి చేశారు.



### బాల్యం – వివాహం – దాంపత్య జీవితం

ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా హెడ్ క్వార్టర్స్ నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్దపాడు నివాసి అయిన దామోదరం సంజీవయ్య నిచ్చెన మెట్ల హిందూ వ్యవస్థలోని దళిత మాల దాసరి కులంలో వారి తల్లిదండ్రులకు ఐదవ సంతానముగా జన్మించాడు . పేదరికంతో కష్టాలు అనుభవించిన ఆయన బాల్య జీవితం పశువుల కాపరిగా ప్రారంభించారు . తనకు చదువుపై ఉన్న మక్కువ ఉండటాని వాళ్ళ పెద్ద అన్న గుర్తించి పాఠశాలకు పంపించడంతో విద్యావంతుడైనాడు. ఆనాటి రోజుల్లో ఎస్ ఎస్ ఎల్ సి లో జిల్లాస్థాయిలో ఉత్తమునిగా నిలిచాడు, చదువుతోపాటు భాగవతాలు వీధి నాటకాలు , కవితలు చదవడం పట్ల ఎంతో శ్రద్ధ చూపేవారు. ఆయన స్వయంగా కవిత్వాలు రాసేవారు. ఆంధ్రప్రదేశ్ మద్రాసు నుంచి విడిపోయిన తర్వాత హైదరాబాద్ నిజాం స్టేట్ తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు మంత్రిగా పనిచేస్తున్న సమయంలోనే సికింద్రాబాద్ బన్సీలాల్ పేట నివాసి అయిన ఉపాధ్యాయురాలు కృష్ణవేణి తో వివాహం జరిగింది. వారికి సంతానం కలగకపోవడంతో సుజాత అనే బాలికను దత్తత తీసుకొని పెంచారు.

మితభాషి రాజకీయాల్లో అజాతశత్రువు

### రాజకీయాల్లో నీతిపరుడు

ఉన్నత విద్యను అభ్యసించిన దామోదరం సంజీవయ్య ఆలోచనలు కూడా ఉన్నతంగా ఉండేవి. మిత భాషి గా రాజకీయాల్లో అజాతశత్రువుగా ఆయన చెప్పుకుంటారు. 1952 నుండి రకరకాల హోదాలో మంత్రి పదవులు రాజకీయ పదవులు నిర్వహించిన దామోదర్ సంజీవయ్యకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం ఏర్పాటైన సమయంలో 1960లో బెజవాడ గోపాల్ రెడ్డి, అల్లూరి సత్యనారాయణ రాజుల మధ్యన ముఖ్యమంత్రి పదవి పోటీ రావడంతో అధిష్టాన వర్గం మధ్యవర్తిగా దామోదరం సంజీవయ్యను తాత్కాలిక ముఖ్యమంత్రిగా నియమించారు. ఆ సమయంలో రాజకీయ ప్రత్యర్థులు ఆనాటి ప్రధానమంత్రి

జవ హర్ లాల్ నెహ్రూ కు దామోదరం సంజీవయ్య పైన ఫిర్యాదు చేశారు. అక్రమ ఆస్తులు ఉన్నాయని వేల ఎకరాల భూములు కొనుగోలు చేశారని, కర్నూలు పట్టణంలో భవంతులు ఉన్నాయని అవినీతిపరంగా సొమ్ము చేసుకున్నారని ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదును స్వీకరించిన ప్రధానమంత్రి జవ హర్ లాల్ నెహ్రూ అదే పార్టీకి చెందిన మాజీ శాసనమండలి చైర్మన్ ఆనాటి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఐన

చక్రపాణి మరియు గుజరాత్ కు చెందిన సీనియర్ నాయకుడు పరమార్ అనే ఇద్దరిని కర్నూలులో దర్యాప్తుకు పంపించారు. దామోదరం సంజీవయ్య స్వగ్రామానికి దర్యాప్తు కమిటీ వెళ్ళింది పెదపాడు లో ఊరికి దూరంగా ఉన్న మాల వాడకు వెళుతున్న క్రమంలో దామోదరం సంజీవయ్య గారి తల్లి సుంకమ్మ నెత్తి పైన కట్టెలమోపు ఎత్తుకొని తమ వ్యవసాయ భూమి నుండి ఇంటికి వెళుతుంది. సరిగ్గా అదే సమయంలో దర్యాప్తు బృందం ఆమెను కలిసి దామోదరం సంజీవయ్య గారి ఇల్లు ఎక్కడ అని అడిగారు . ఏందయ్యా సారు మావాడు ఏమి చేశాడు అంటూ అమాయకంగా అడిగింది దామోదరం సంజీవయ్య తల్లి సుంకమ్మ . ఆమె నివాసం ఉంటున్న ఇల్లును చూసి దర్యాప్తు బృందం నివ్వెర పోయింది అని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. మా అబ్బాయికి ఏమైనా పెద్దకొలువు వచ్చిందా ! జీతం ఏమైనా పెరుగుతుందా ! అంటూ అమాయకంగా ప్రశ్నించింది దామోదరం సంజీవయ్య తల్లి ఆ దర్యాప్తు బృందానికి ఆమెకి ఏమి సమాధానం చెప్పాలో తెలియక ఆందోళన చెందినట్లు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాదులో కథలుగా చెప్పుకుంటారు. రాజకీయాల్లో అంతటి నీతిపరుడుగా దామోదరం సంజీవయ్యకు ముద్ర ఉంది. కొంతకాలం తర్వాత దామోదరం సంజీవయ్య కర్నూలు వెళ్లి పెదపాడు లో తన కుటుంబ సభ్యులతో కొంత కాలం గడిపినప్పుడు తిరిగి వస్తుండగా ఖర్చులకోసం అని తాను 100 రూపాయలు తల్లి సుంకమ్మకు ఇచ్చారు. ఆమె వెంటనే స్పందిస్తూ అయ్యా నేను ఇవి అయిపోయిన తర్వాత ఎట్లా అని ప్రశ్నించింది. తల్లి ప్రశ్నను దృష్టిలో పెట్టుకొని తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే వృద్ధులకు మరియు వితంతువులకు 25 రూపాయల పెన్షన్ పథకాన్ని దేశంలో మొదటిసారి ఆయన ప్రారంభించారు.

### హైదరాబాదుతో అనుబంధం

పుట్టుకతో రాయలసీమ ప్రాంత వాసి కర్నూలు నివాసి అయిన తన భార్యను సికింద్రాబాద్ లోని బన్సీలాల్ పేట నివాసి కృష్ణ వేణి ని 7 మే 1954 న వివాహం చేసుకున్నారు. కొంతకాలం సంతానం కలగకపోవడంతో సుజాత అనే బాలికను దత్తత తీసుకున్నారు. దీంతో తెలంగాణ రాయలసీమకు అనుబంధం ఏర్పడింది. 1967లో జరిగిన జనరల్ ఎలక్షన్ లో విజయవాడ నుండి హైదరాబాద్ కు వస్తున్న సందర్భంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. అప్పటికే రాజ్యసభ సభ్యునిగా ఉన్న ఆయన ఢిల్లీకి వెళ్లి చికిత్స చేయించుకున్నారు. ప్రమాదంలో గాయపడడానికి ముందే మధుమేహ వ్యాధితో బాధపడ్డారు. అనారోగ్యంతో బాధపడుతూ అతని పెళ్లి రోజైనా 7 మే 1972 న 51 సంవత్సరాలు వయసులో తుది శ్వాస వదిలారు.

### హైదరాబాదులో స్మృతి వనం సంజీవయ్య పార్క్

దామోదరం సంజీవయ్య స్మృతి కి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చాలా కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ అసెంబ్లీ ముందు ఆయన విగ్రహం ఏర్పాటు చేశారు. పాటి గడ్డలో సుమారు 100 ఎకరాల స్థలంలో ఆయన స్ఫూర్తి వనం ఏర్పాటుచేసి సంజీవయ్య పార్కుగా నామకరణం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ని విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన నేషనల్ లా కాలేజీ కి దామోదరం సంజీవయ్య నేషనల్ కాలేజ్ గా పేరు మార్చారు. వీటితోపాటు పవర్ గ్రిడ్ థర్మల్ ప్రాజెక్టుకు సంజీవయ్య నామకరణం చేశారు, పాఠశాలకు , హాస్టళ్లకు, నదులకు దామోదరం సంజీవయ్య సేవలను గుర్తించి పేర్లు పెట్టారు. పోస్టల్ శాఖ దామోదరం సంజీవయ్య పేరున ఐదు రూపాయలు విలువ గల స్టాంపును విడుదల చేసింది . హంద్రీనీవా నీటి ప్రాజెక్టుకు కూడా దామోదరం సంజీవ పేరు పెట్టారు. ప్రధానంగా హైదరాబాదులో స్వర్గీయ కేంద్రమంత్రి గుడిసెల వెంకటస్వామి శ్రద్ధ తీసుకొని దామోదరం సంజీవయ్య , జయంతి మరియు వర్ధంతి వేడుకలను దగ్గరుండి నేటి తరానికి తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించేవా రు నేటి తరానికి ఎల్లప్పుడూ మార్గదర్శి దామోదరం సంజీవయ్య.

### సంజీవయ్య నివాసాన్ని సందర్శించిన రాహుల్ గాంధీ

భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ కర్నూలు జిల్లా కేంద్రానికి పక్కనే ఉన్న పెదపాడు లోని సంజీవయ్య నివాసాన్ని సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కర్నూలు జిల్లాలో జరిగిన మాల మానాడు సమావేశంలో చెన్నూరు శాసనసభ్యులు గుడ్డం వివేకనంద స్వామి ఇటీవల దామోదర్ సంజీవయ్య నివాసాన్ని సందర్శించారు .

–అస శ్రీరాములు
సీనియర్ జర్నలిస్ట్
9440037196

## 139 మేడే పోరాటానికి స్ఫూర్తి



చికాగో కార్మికులు 1886లో చేసిన వీరోచిత పోరాట%శీ%లో ఆరుగురు కార్మికుల అమరత్వం దోపిడి వర్గం దాష్టికానికి మరో ఏడుగురు ఉరితాడుకు ప్రాణత్యాగం చేసిన ఫలితంగా 8 గంటల పనిదినం లభించింది. మెరుగైన పరిస్థితులు, కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు సాధించబడి ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక వర్గం మే1 న ప్రపంచ కార్మిక పోరాట దినోత్సవం జరుపుకొంటున్నది. కార్మికవర్గ భవిష్యత్తు కోసం జీవితాన్ని త్యాగం చేసిన కార్మిక వీరులు మరణించి నేటికి 139 సంవత్సరాలు అవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా శ్రామికులు,కార్మికులు 139వ మేడే జరుపుకుంటున్నారు. చికాగో అమరుల త్యాగాలను స్మరించుకుంటున్నారు. చికాగో నగరంలో ఏ బానిసత్వానికి వ్యతిరేకంగా ఏ 18 గంటలపని దినానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటం చేశారో దేశంలో నేటికీ అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రపంచంలో దేశాలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితులలో చికాగో కార్మికుల పోరాటాన్ని త్యాగాన్ని పూర్తిగా తీసుకొని మరో పోరాటానికి సిద్ధం కావలసిన అవసరం నెలకొందిదేశంలో కార్మిక వర్గానికి దుర్భర దారిద్ర పరిస్థితులు ఎదుర్కొంటున్నది ప్రత్యేకంగా బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో నరేంద్ర మోడీ ప్రధానిగా అధికారం చేపట్టిన తర్వాత కార్మికుల పరిస్థితి పెనం నుండి పొయ్యిలో పడిన చందంగా మారింది 12 గంటల పని దినం కనీస వేతనాలు చెల్లించకుండా ఉండే అధికారం యాజమాన్యాల కివ్వడం,యూనియన్లు పెట్టుకునే హక్కును కాలరాచివేయడం,కార్మిక హక్కుల సాధనకోసం వేతనాల పెంపుదల వేధింపులకువ్యతిరేకంగా ఆందోళనలు,సమ్మెల లాంటివి చేసేందుకు అవకాశాలు లేకుండా చేయడం ఒక్క మాటలో కార్మిక వర్గాన్ని యాజమాన్యాలు కార్పొరేట్ సంస్థల కాళ్లదగ్గర కట్టు బానిసలుగా చేసేందుకు 2020లో నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం జరిగింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న ఉమ్మడి జాబితాలో ఉన్న కార్మిక విషయాలను కేంద్ర ప్రభుత్వమే చేతుల్లోకి తీసుకొని నిరంకుశంగా నాలుగు లేబర్ కోడెలను ప్రతిపక్ష పార్టీలులేనిసందర్భంలోపార్లమెంటు లో పెట్టి ఆమోదించడం జరిగింది. భారతదేశ కార్మిక వర్గానికి నాలుగు లేబర్ కోడ్ లు ఉరితాడుగా మారాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే 12 గంటల పని దినాన్ని అమలు చేస్తూ పని స్థలాల్లో కనీస రక్షణ చర్యలు లేకుండా కార్మిక శాఖ అధికారులకు హక్కులు అధికారాలను నామమాత్రం చేసి యాజమాన్యాలు కార్పొరేట్ సంస్థలకు సంపూర్ణమైన స్వేచ్ఛ స్వతంత్రాలను కట్టబెడుతున్నారు బిజెపియేతర కొన్ని రాష్ట్రాలు నాలుగు లేబర్ కోడెలను అమలు చేసేది లేదని ప్రకటించి ఉన్నాయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానించి అమలు చేయబోమని ప్రకటించాల్సిన అవసరం ఉంది. అత్యంత ప్రమాదకరమైన కార్మికులకు మనుగడ లేకుండా చేసే నాలుగు లేబరు కోడులకు వ్యతిరేకంగా కార్మికుల ఉద్యమించాల్సిన అవసరం ఉంది.ప్రజల సొమ్ముతో స్థాపించబడిన ప్రభుత్వ రంగ పరిశ్రమలను బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాలు అంబానీ అధానే వేదాంతలాంటి కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మివేస్తున్నారు.బొగ్గురంగంలో లాభాలతో నడుస్తున్న సింగరేణి లాంటి సంస్థలలో బొగ్గుబావులను అంబానీ,ఆదానీలకు అమ్మకానికి పెట్టడం జరిగింది.దేశవ్యాప్తంగా 500 బొగ్గుబ్లాకులను మోడీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అమ్మకానికి పెట్టింది. విశాఖ స్టీల్ ప్లాంట్,ఇన్సూరెన్స్, రైల్వే,విమానయానాలు, ఎయిర్పోర్టులు,డిఫెన్స్ రంగంతో పాటు దేశంలోనే ప్రభుత్వరంగ సంస్థలన్నిటిని తెగనమ్మివేస్తున్నది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రైవేటు ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని తీర్పునిచ్చింది అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనంగా నెలకు 26 వేల రూపాయలు చెల్లించాలని నివేదికలు తెలియజేశాయి అయినప్పటికీ అసంఘటిత సంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచడం గాని సౌకర్యాలను అమలు చేయడం గాని కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం లేదు.అంతేకాకుండా జొమాటో,గిజ్, అమెజాన్,స్కిం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించడం లేదు.కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకురావడంలేదు.చికాగో, నెల్లిమర్ల కార్మిక అమరుల త్యాగాల స్ఫూర్తితో నేడు కార్మిక వర్గం పోరాడటానికి సిద్ధంగా వలసిన అవసరం ఉంది పరిశ్రమల రక్షణ కోసం ఉద్యోగ భద్రత కోసం సమాన పనికి సమాన వేతన సాధన కోసం నెలకి 26 వేల కనీస వేతనం సాధించడం కోసం ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయకుండా రక్షించుకోవడం కోసం పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ చట్టబద్ధమైన హక్కులు సౌకర్యాల కోసం జీవించే హక్కు కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉన్నది లేనట్లయితే 150 సంవత్సరాల క్రితం కార్మిక వర్గం దుర్భరదారిద్ర పని పరిస్థితులను చీకటి బతుకులను గడిపిందో నేడు అదే పరిస్థితిని అనుభవించాల్సిన దుస్థితి పాలకవర్గాలు తీసుకువస్తాయి. చికాగో కార్మికుల రక్తతర్పణలు భవిష్యత్తు కార్మిక వర్గ ప్రయోజనాల కోసం అర్పించబడిందని విషయాన్ని నేటి కార్మిక సోదరులందరూ గమనంలో ఉంచుకొని మన పరిస్థితిలో మెరుగుదల కోసం భవిష్యత్తు తరాల ప్రయోజనం కోసం 137 మే డే సందర్భంగా సమర శంఖం పూరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జే. సీతారామయ్య.
IFTU రాష్ట్ర ఉపాధ్యక్షులు.
సెల్.9490700954

## మనస్సును లొంగదీసుకుందాం

భక్తి



పెంపకం వల్ల, సమాజం వల్ల మనం కులం, జాతి, మతం వర్గం లాంటి అనేక కృత్రిమమైన విభజనలకు లోనవుతాం. ఈ విభజనలన్నిటినీ అధిగమించి అందరినీ సమానంగా చూడడమే సమత్వం వైపు తొలి అడుగు. ఇది బాహ్య ప్రవర్తన కన్నా చాలా లోతైన విషయం. సమత్వం లేదా సమానత్వం అనేది భగవద్గీతలో అనేక చోట్ల కనిపించే కీలకమైన అంశం. సమత్వ భావన, సమత్వ దృష్టి, సమత్వ బుద్ధి గురించి శ్రీకృష్ణుడు అనేక చోట్ల ప్రస్తావించాడు. బాధను, సంతోషాన్ని, లాభాన్ని నష్టాన్ని జ్ఞాని సమానంగా చూస్తాడంటూ అనేక ఉదాహరణలు కూడా ఇచ్చాడు. సమత్వాన్ని అర్థం చేసుకోవడం సులభం. కానీ దాన్ని ఆచరణలో పెట్టడం కష్టం. ఒక మాటలో చెప్పాలంటే... మనలోని సమత్వం స్థాయి ఆధ్యాత్మిక ప్రయాణంలో మనం సాధించే పురోగతికి సూచిక. 'పౌరులందరూ చట్టం ముందు సమానమే' అంటూ సమత్వాన్ని ఆధునిక సమాజాలు అంగీకరించాయి. సమత్వం వైపు మన పురోగతిలో తదుపరి స్థాయి... దగ్గరగా ఉన్న ఇద్దరు వ్యక్తులను సమత్వ దృష్టితో/ భావనతో చూడడం. ఇందుకు ఉదాహరణ... మన పిల్లలు అంతగా రాణించని సందర్భాలలో మన మిత్రుల పిల్లలు రాణిస్తూ ఉంటే చూసి సంతోషించగలగడం. అత్తను, తల్లిని సమానంగా చూడడం, కూతురును, కోడలును ఒకే విధంగా ఆదరించడం. ఇతరులను మనతో సమానంగా చూసే సామర్థ్యం... సమానత్వానికి పతాకస్థాయి. ఇతరులకు పదోన్నతి, కీర్తి, ప్రతిష్టలు, ఆస్తులు దక్కి... వ్యవహరించగలిగే సామర్థ్యం ఇది. ఇతరుల బలహీనతలను మనలో, మనలోని సామర్థ్యాలను ఇతరులలో చూడగలిగితేనే ఇది సాధ్యపడుతుంది. అందుకే మనల్ని ఇతరులలో, ఇతరుల్ని మనలో చూడాలని శ్రీకృష్ణుడు సలహా ఇచ్చాడు. చివరికి తనను (శ్రీకృష్ణుణ్ణి) అందరిలో, అన్నిటిలో చూడమని చెప్పాడు. ప్రతిదాన్ని విభజించి చూసేలా సామాజికంగా శిక్షణ పొందిన మనస్సు.... అత్యున్నతస్థాయి సమత్వాన్ని పొందడానికి పెద్ద అవరోధం. మన మీద మనస్సు అధిపత్యం చెలాయించేలా అనుమతించడానికి బదులు మనమే మనస్సును లొంగదీసుకోవాలి. అప్పుడే సమత్వ భావనను సాధించడం సాధ్యపడుతుంది.

# నవతార



వాతావరణ మార్పులు, తినే ఆహార పదార్థాలు కలుషితం కావడం, జీర్ణ సమస్యల వల్ల విరేచనాలు అవుతూ ఉంటాయి. ఇలాంటప్పుడు చిన్న చిట్కాలు పాటించి ఉపశమనం పొందవచ్చు.నీళ్ల విరేచనాలు అవుతుంటే కొబ్బరి నీళ్లు తాగడం ఉత్తమం. దీనివల్ల శరీరం కోల్పోయిన నీటి శాతం భర్తీ అవుతుంది. కొబ్బరి నీళ్లలోని మినరల్స్, ఎలక్ట్రోలైట్స్ శరీరానికి సత్తువను అందిస్తాయి.ఒక గ్లాసు మంచినీళ్లలో చిటికెడు ఉప్పు, ఒక చెంచా పంచదార కలుపుకుని తాగితే... విరేచనాల వల్ల కలిగే అలసట, నీరసం తగ్గుతాయి.అల్లం రసం లేదా అల్లం టీ తాగడం వల్ల కూడా ప్రయోజనం ఉంటుంది. అల్లంలోని యాంటీ మైక్రోబియల్ గుణాలు జీర్ణ సమస్యలను నివారిస్తాయి.పెరుగులో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాలు ఉంటాయి.

## విరేచనాలు అవుతూ ఉంటే



ఇవి ప్రేవులను శుభ్రం చేస్తాయి. అర గ్లాసు పెరుగులో ఒక చెంచా మెంతులు కలుపుకుని తీసుకుంటే వెంటనే విరేచనాలు తగ్గుతాయి.ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా జీలకర్ర వేసి బాగా మరగించి గోరువెచ్చగా చల్లార్చి తాగితే కడుపులో సమస్యలు తగ్గి విరేచనాలు ఆగుతాయి.నాలుగు పుదీనా ఆకులను నమిలినా... పుదీనా టీ తాగినా... సమస్య తీరుతుంది. ఒక చెంచా గ్రీక్ యోగర్ట్ తింటే వెంటనే ఫలితం కనిపిస్తుంది.ఒక కప్పు గోరువెచ్చని నీటిలో రెండు చెంచాల యాపిల్ సైడర్ వెనిగర్ కలుపుకుని తాగితే విరేచనాలు తగ్గుతాయి.ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో చిటికెడు పసుపు వేసుకుని తాగితే ప్రయోజనం కనిపిస్తుంది.

# కూలర్ నుంచి నీచు కంపు ఎందుకు వస్తుందో తెలుసా?



వేసవికాలం పీక్ స్టేజికి చేరుకుంది. ఎండలు దంచికొడుతున్నాయి. రోజు రోజుకి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. దీంతో, ఎండల వేడి నుంచి ఉపశమనం పొందడానికి ప్రజలు అనేక పద్ధతులు ఫాలో అవుతున్నారు. చాలా మంది ఇళ్లల్లో ఏసీలు, ఎయిర్ కూలర్లు వాడుతున్నారు. అయితే, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఎయిర్ కూలర్లు వాడతారు. ఎందుకంటే ఏసీలు వాడకం వల్ల కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుంది. దీంతో చాలా మంది కూలర్లకే ఎక్కువ ఓటు వేస్తారు.కూలర్లు వాడటం ఓకే కానీ, దానిని సరిగ్గా చూసుకోవడం కూడా చాలా ముఖ్యం. కూలర్లు వాడేటప్పుడు చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య ఒకటి ఉంది. అదే నీటి నుంచి వచ్చే నీచు వాసన లేదా చేపల కంపు. ఈ వాసనను తట్టుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. చల్లటి గాలి నుంచి ఈ వాసన ఎందుకు వస్తుంది, ఎలా దీనికి చెక్ పెట్టాలో తెలుసుకుందాం.

**కూలర్‌ని క్లీన్ చేయడం**

చాలా మంది కూలర్‌ని క్లీన్ చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ నిర్లక్ష్యం వల్లే నీచు కంపు వస్తుంది. అందుకే కూలర్‌ని క్రమం తప్పకుండా శుభ్రం చేయండి. చాలా సార్లు కూలర్ ట్యాంక్, కూలింగ్ ప్యాడ్లలో పేరుకుపోయిన మురికి కూడా దుర్వాసనను కలిగించడం ప్రారంభిస్తుంది. ఈ దుర్వాసనను తొలగించడానికి, ప్రతి 10-15 రోజులకు కూలర్‌లోని వాటర్‌ని ఖాళీ చేసి ట్యాంక్‌ని శుభ్రం చేయండి. అంతేకాకుండా కూలింగ్ ప్యాడ్లను కూడా క్లీన్ చేయండి.

**వెనిగర్ వాడకం**

వెనిగర్ దుర్వాసనతో పాటు, బ్యాక్టీరియాను




చంపే సాధనంగా పనిచేస్తుంది. కూలర్ నుంచి వచ్చే దుర్వాసనను తొలగించడానికి వెనిగర్ బెస్ట్ ఆప్షన్. ఇందుకోసం కూలర్ ట్యాంక్‌లో 1 కప్పు వెనిగర్ వేసి 30 నిమిషాలు అలాగే ఉంచండి. ఇది కాకుండా నీరు, వెనిగర్ సమాన మొత్తంలో తీసుకొని కూలర్ లోపలి భాగాన్ని శుభ్రం చేయండి.

బేకింగ్ సోడా

బేకింగ్ సోడా వాసనను గ్రహించడంలో సాయపడుతుంది. కూలర్ నుంచి వచ్చే వాసనను తొలగించడానికి బేకింగ్ సోడాను ఉపయోగించండి. ఇందుకోసం కూలర్ ట్యాంక్‌లో 2-3 చెంచాల బేకింగ్ సోడా కలిపి కొన్ని గంటలు అలాగే ఉంచండి. ఆ తరువాత, ట్యాంక్‌ని బాగా క్లీన్ చేసుకోండి.

**నిమ్మకాయ లేదా ఏదైనా సుగంధ ద్రవ్యాల నూనె**

కూలర్ నుంచి వాసనను తొలగించడానికి నిమ్మకాయ లేదా సుగంధ నూనెను ఉపయోగించవచ్చు. లవంగాల నూనె, పుదీనా నూనె, లావెండర్ నూనె ఇలా ఏదైనా ఒక ఆయిల్ వాడుకోవచ్చు. నిమ్మకాయతో పాటు ఈ నూనెలు దుర్వాసనను తొలగించడంలో సాయపడతాయి. ఈ రెమెడీ కోసం చల్లటి నీటిలో కొన్ని చుక్కల నిమ్మరసం లేదా ఈ రెమెడీని ప్రయత్నించడానికి, చల్లటి నీటిలో కొన్ని చుక్కల నిమ్మరసం లేదా లావెండర్ నూనె జోడించండి. ఇలా చేయడం వల్ల నీచు కంపు పోతుంది.

**నీటిని రెగ్యులర్‌గా మార్చండి**

చాలా మంది కూలర్‌ని వాడేటప్పుడు చేసే పొరపాటు ఇదే. కూలర్‌లో నిల్వ చేసిన పాత నీరును మార్చకుండానే కొత్త నీరు పోస్తుంటారు. దీంతో నిలిచిన నీరు బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. బ్యాక్టీరియా, ఫంగస్ పెరగడం వల్ల ఆ నీటి నుంచి నీచు కంపు కొడుతుంది. అందుకే నీటిలో బ్యాక్టీరియా పెరగకుండా ఉండాలంటే ప్రతి రెండు- మూడు రోజులకు ఒక సారి కూలర్‌లోని నీటిని మార్చండి.



# ఈ రోజుల్లో 30 ఏళ్లొచ్చినా పెళ్లి ఎందుకు చేసుకోవట్లేదు



రోజులు మారేకొద్దీ ప్రతి విషయంలోనూ మార్పులొస్తుంటాయి. అలానే పెళ్లిళ్ల విషయంలోనూ యువతలో ఆలోచనలు, అభిప్రాయాలు మారుతున్నాయి. ఇదివరకూ 20 ఏళ్లు దాటగానే పెళ్లి పెళ్లంటే ఊరేగే వారి మనసుల్లో ఓ రకరమైన భయమేర్పడి ఆ ఆలోచనల్నే దాటవేస్తూ 30కి చేరుకుంటున్నారు. దీనికి వ్యక్తిగత కారణాలతో పాటు సామాజిక కారణాలు కూడా ఉన్నాయి. అసలు అలా ఎందుకు ఆలోచిస్తున్నారంటే

వారికంటూ కొన్ని గోల్స్

ఇదివరకటి రోజుల్లో జీవితమంటే తాత, నాన్నల వారసత్వాన్ని కాపాడుతూ మనకంటూ కాస్తా సంపాదించుకోవడం. కానీ, ఇప్పుడు ఈ పోటీ ప్రపంచంలో ప్రతిఒక్కరూ ఉన్నతంగా బతకాలని, ఏవేవో సాధించాలని వారికంటూ కొన్ని మైల్‌స్టోన్స్‌ని ఫిక్స్ చేసుకుంటున్నారు. దీంతో అది సాధించేవరకూ ఏ సమయమైనా మంచిదని అలానే వెయిట్ చేస్తూ పెళ్లిని పోస్ట్‌పోన్ చేస్తున్నారు.

ఎక్కువగా చదువుకోవడం

అదే విధంగా, చదువుతోనే లైఫ్‌లో అనుకున్నది సాధించగలమని నమ్మే యూత్.. డిగ్రీలు, పీజీలు అంటూ చదువుకే ప్రాధాన్యతనిస్తున్నారు. పెళ్లితర్వాత చదువు అంతగా కొనసాగదని పెళ్లికి ముందే చదవాలనుకుంటున్నారు.

జీవితంలో స్థిరపడ్డాకే

చదువు, ఉద్యోగం, ఇల్లు, వ్యాపారం ఇలా ఏదైనా సరే వారికంటూ సొంతకాళ్లపై నిలబడే సామర్థ్యం వచ్చేవరకూ వారు పెళ్లి చేసుకోకూడదనే దృఢనిశ్చయంతో ఉంటున్నారు. పెళ్లి ఆలోచననే దాటవేస్తున్నారు. ఎలా అయినా డెవలప్ అవ్వాలనే ఉద్దేశ్యంతో కష్టపడి వారు అనుకున్న అంచనాలను అందుకుంటున్నారు.

గొడవలకి భయపడి

పెళ్లి చేసుకున్నవారు సుఖంగా ఉన్నారంటే సమాజంలో చాలా వరకూ పెళ్లిళ్లు గొడవలతో మొదలై విడాకులతో ముగుస్తున్నాయి. వీటన్నింటిని చూసి కూడా సోలో లైఫే సో బెటర్ అంటూ చాలా మంది అలానే ఉండిపోతున్నారు. పెళ్లిళ్లు చేసుకుని గొడవలాడుకోవడం కంటే సింగిల్‌గానే ఎంజాయ్ చేస్తామనే ఆలోచనలో ఉండిపోతున్నారు.

నచ్చేవారు దొరక్క అదే విధంగా, ఇదివరకటి రోజుల్లో ఇంట్లోవారు చెప్పినవారిని గుడ్డిగా పెళ్లి చేసుకునేవారు. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. తమ అభిప్రాయాల్ని గౌరవిస్తూ వారని ఇష్టపడేవారినే కనుక్కుని పెళ్లి చేసుకోవాలంటే వారికి నచ్చే పార్ట్‌నర్ కోసం ఎదురుచూస్తూనే ఉండిపోతున్నారు.

# భాగ్యవంతుడు బాబు

భాగ్య, బాబు.. ఇద్దరూ హైస్కూల్ చదువు పూర్తి చేయలేదు. పొద్దునే లేస్తరు. ఇంటి పని చేసుకుంటరు. కొడుకు ఫోన్‌పట్టుకుంటే.. అందర్నీ నవ్వించే ముచ్చట పెడుతరు. ఆ వీడియో సోషల్ మీడియాలో పెట్టి, పిల్లలు బడికి.. బాబు హమాలీ పనికి, భాగ్య పొలం కైకిలికి పోతరు. అశ్లీలత లేకుండా మొగుడూపెళ్లాల సరదా ముచ్చట్లతో సాగిపోయే 'భాగ్యవంతుడు బాబు'కు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీరిద్దరికీ ఉన్నది ఒకటే ఫోన్! అయితేనేం? 'అందరి సంతోషమే మా సంపద' అంటున్న ఈ పేదింటి జంట అసలు ముచ్చట్లివి.

ఎడ్ల బాబు ఎనిమిదో తరగతి వరకు చదివాడు. భాగ్య పదోతరగతి చదివింది. వీళ్లది పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని రూప్‌నారాయణపేట. బాబు పదహారు సంవత్సరాల వయసులోనే హమాలీ పని మొదలుపెట్టాడు. కూరగాయల మార్కెట్, పత్తి మార్కెట్‌లో పనిచేశాడు. ఎఫ్‌సీఐ గోదాముల్లో రెగ్యులర్ హమాలీకి బదులుగా పని చేయడానికి వెళ్లేవాడు. 'ఆ రోజుల్లో నాకు సెల్‌ఫోన్ లేదు. నాతోని పనిచేసేటోళ్లకు సెల్‌ఫోన్లు ఉండేది. వాళ్లు దాంట్ల టిక్ టాక్ వీడియోలు చూసి సంబురపడేది. పిల్లల పుస్తకాలకు, బట్టలు, తిండికి సర్దడానికే సంపాదన సాల్తలే. ఏడేండ్ల కింద చిన్న పాత ఫోను కొన్న. అందుల వీడియోలు చూసుకుంట సంబురపడ్డ. అందరి వీడియోలు నేను సూసుడేంది? నేనే ముచ్చట్లు చెబితే బాగుంటది కదా అనిపించింది. ఒక వీడియో చేద్దమనుకున్న. టిక్‌టాక్‌ల ఒకమ్మాయి వీడియోలు చేసేది. ఆ అమ్మాయి ఇంకో అబ్బాయితో మాట్లాడేది. కానీ, ఆ అబ్బాయి కండ్లపడేది కాదు. వాళ్లేం మాట్లాడుతున్నరో నాకు తెల్వకపోయేది. ఆ వీడియోని తీస్కోని దానికి తెలుగు మాటలు చేర్చిన.. అట్ల అందరూ నవ్వుకునేట్టు ముచ్చట్లు చెప్పేది. టిక్‌టాక్‌ల నాకు తొమ్మిది వందల మంది ఫాలోవర్స్ అయినరు. అట్ల రెండు సంవత్సరాలు చేసిన' అని టిక్‌టాక్ నవ్వుల గురించి బాబు గుర్తు చేసుకున్నాడు.

**రా భాగ్య వీడియో చేద్దాం**

ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు చేస్తే ఆదాయం కూడా వస్తుందన్న విషయం ఎవరి ద్వారానో బాబుకు తెలిసింది. ఇంకేముంది ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లో తెలుగు బాబు పేరుతో అకౌంట్స్ ఓపెన్ చేసిండు. వచ్చిన ఐడియా, నచ్చిన కాన్సెప్ట్‌తో చిన్న చిన్న వీడియోలు చేస్తూ జనాన్ని నవ్వించడం మొదలుపెట్టిండు. కొన్నాళ్లకు%ో% 'ఎప్పుడూ నేనొక్కడినేనా నువ్వు కూడా చేస్తే బాగుంటదని మా భాగ్యను చానాసార్లు బతిమాలిన. రా భాగ్య వీడియో చేద్దామని అడగంగ.. అడగంగ ఒప్పుకొన్నది. ఇద్దరం కలిసి 'గోంగూర పచ్చడి – గోర్ల మైదాకు' వీడియో చేసినం.

**రోజుకొక్క నవ్వు**

'రోజుకు ఒక్కటే వీడియో చేస్తం. రేపు ఏ వీడియో చేయాలో రాత్రే రాసి పెట్టుకుంటం. పొద్దున ఇంటి పనులన్నీ చేసుకున్నంక వీడియో తీయడం మొదలువెడతం. నా కొడుకు వీడియో తీస్తడు. తర్వాత ఎడిట్ చేసి అప్‌లోడ్ చేస్తం. రోజూ కైకిలి దొరకదు. కైకిలి లేని నాడు నూకలు



తింటం. పురుగులు పడ్డ బియ్యం తిన్న రోజులున్నయ్. ఇయ్యాల పైసలస్తెనే వండుకుని తినేది అన్నట్లుంది ఇంట్ల. కాబట్టి వీడియో చేసినంక ఆయన హమాలి పనికిపోతడు. మా అత్తమ్మతో కలిసి నేను కైకిలి పోత. నాట్లేస్తా, కలుపు తీస్తా, కోతలు కోస్తా, పత్తి తీస్తా, అన్ని పనులు చేసుకుంటనే వీడియోలు చేస్తా' అని భాగ్య ఇంటి కష్టాలు చెప్పుకున్నది.

బాబు: ఓ ఉప్పు లేదు. కారం లేదు. సప్పగ%ో% సతుకు అన్నం

భాగ్య: ఓ బిత్తిరోడా.. అది గోంగూర పచ్చడి కాదు. గోర్ల మైదాకు నూరి పెట్టుకున్న. గోంగూర ఆ పక్కనుంది. వేసుకుని తిను!.. ఇట్ల సరదాగా ఉంటుందని చెప్పుకొచ్చాడు బాబు.

ఈ వీడియోకి ఫేస్‌బుక్‌లో 30 లక్షల వ్యూస్ వచ్చాయి. చాలా మంచి కామెంట్స్ వచ్చాయి. ఆ కామెంట్స్‌ని భాగ్యకు చూపించాడట బాబు. తర్వాత ఎంతో బతిమాలితే గానీ మరో వీడియోకు ఒప్పుకోలేదట ఆమె. 'ఓ మేఘుమా పట్నంలో వర్షం కురిస్తె.. ఏమొస్తది?. ఇండ్లల్లకి నీళ్లొస్తయ్. పల్లెటూర్లల వర్షం పడితే పంటలు వండుతయ్. అక్కడికెందుకు పోతున్నవే మేఘమా? ఈ పల్లెటూళ్లల్ల కురువు..' అని చేసిన వీడియోకు మంచి రెస్పాన్స్ వచ్చింది. దానికొచ్చిన కామెంట్లు చూసి మళ్లీ సంబురపడ్డారు. ఇద్దరూ కలిసి ఇంకో వీడియో చేశారు. దానికి మిలియన్ వ్యూస్ వచ్చాయి. ఆ తర్వాత మరొకటి చేశారు. దానికి రెండు మిలియన్ల వ్యూస్ వచ్చాయి. అలా.. భాగ్య, బాబు సోషల్ మీడియా స్టార్లు అయిపోయారు.

**జోక్స్ అయిపోతాన్నయ్!**

'మా భాగ్య మారిపోయింది. మొదాల బతిమిలాడంగ.. బతిమిలాడంగ వీడియో చేసెటందుకు ఒప్పుకొన్నది. కామెంట్లు చూసి.. ఇంకొక్క వీడియో ఉంటే తయారు చెయ్యి నేను కూడా చేస్త అనడిగింది. ఇగ ఉత్సాహం పెరిగింది. అప్పటి నుంచెల్లి ఆపకుంట వీడియోలు చేసుకుంట వచ్చినం. మా ఇంట్ల మాట్లాడుకుంటంటే జరిగినయి చేశినం. తెలిసిన జోక్స్



చేశినం. రోజుకో వీడియో చేస్తాంటే జోక్స్ అయిపోతాన్నయ్. చిన్నప్పుడు కూరగాయల మార్కెట్లో హమాలి పనికి చేరిన. తొమ్మిదేండ్లు ఆ పనిచేసిన. అక్కడికి తీరొక్క మనిషొస్తడు. ఆరేడు వందల మంది ఉంటరు. ఆ తొమ్మిదేండ్లలో ఎన్నో విశేషాలు విన్న. గుర్తున్నయన్నీ వీడియోలు చేసిన. కొన్ని సేకరించిన. ఊళ్లల్ల ఉండే కైతికాల మాటలతోని మస్త్ జోక్స్ చేసిన. మా అవ్వను అడిగితె.. ఎనకటి సాత్రాలు, జోకులు చెప్పింది. వాటిని కొంత మార్చి చెప్పినం' అంటూ సోషల్ మీడియా జర్నీ గురించి పంచుకున్నాడు బాబు.

ఫన్

**జంటకు ఫాలోవర్స్**

**ఫేస్‌బుక్ : 195 వేలు**

**ఇన్‌స్టాగ్రామ్ : 191 వేలు**

**యూట్యూబ్ : 70 వేలు**

**డ్వాక్రా లోన్‌తో ఫోన్**

వీడియోలు క్వాలిటీ ఉంటేనే ఆడియన్స్‌ని మెప్పిస్తాయి. జనాన్ని మెప్పించడం కోసం కొన్ని పాట్లు కూడా పడ్డారు. 'డ్వాక్రా లోన్ తీసుకున్న. ముప్పై వేలు వస్తె.. అండ్ల ఇరవై వేలు అప్పు తీర్చిన. పది వేలతోని కొత్త ఫోన్ కొన్న. ఆ డబ్బా ఫోన్ పక్కన పడేశినం' అని రీల్స్ కోసం చేసిన త్యాగాన్ని భాగ్య గుర్తుచేసింది. క్వాలిటీ వీడియోలు మేము తీస్తే.. రచ్చ రవి అన్న మంచి పేరు పెట్టిండని బాబు గుర్తు చేసుకున్నడు. 'మా వీడియోలు చూసి జబర్దస్త్ రచ్చ రవి ఫోన్ చేసిండు. మీ వీడియోలు చూస్తాన్న. బాగున్నయ్. కానీ చానల్ పేరు బాగలే. తెలుగు బాబు పేరు మార్చుమన్నడు. మంచి పేరు ఐడియా రావట్లేదంటే.. మీ ఆవిడ పేరేందని అడిగిండు. భాగ్యని చెప్పిన. మీ ఆవిడ పేరులోనే ఉంది నీ భాగ్యమని చెప్పి, 'భాగ్యవంతుడు బాబు' పెట్టుకోమన్నడు. ఈ పేరు బాగుందని మార్చుకున్నం.

**సంతోషమే బలం**

'మేం వీడియోలు తీస్తాంటే బాగామంది పేర్లు పెట్టిన్రు. పనీపాట లేదన్నరు. మేం తప్పు మాట్లాడ్తలేం, తప్పు చేస్తలేం. ఎవరి మాటలూ పట్టించుకోకుండ ముందుకు పోతున్నం. కొద్దిమంది సుట్టాలు మాకు సపోర్ట్‌గా ఉన్నరు. వాళ్లని పట్టించుకోవద్దని అన్నరు. అందరినీ నవ్వించడం కోసం పనిచేసినం' అని గుర్తు చేసుకుంది భాగ్య. 'ఈ వీడియోలకు కొద్దిగ పైసలొచ్చినయ్. కానీ, మాకు తెలియక చేసిన చిన్న చిన్న తప్పులకి చానల్‌కు స్ట్రయిక్ పడ్డది. కంపెనీల నుంచి వచ్చే మెసేజ్‌లు సదువ రాక, అర్థం కాక ఇబ్బందులు పడ్డం. పైసలు రానీ, రాకపోనీ ఇట్లనే అందర్నీ నవ్విస్తం. ఫాలోవర్స్ కామెంట్లే మాకు ఆస్తి. సంతోషంగ ఉన్నం' అని బాబు ఇంతకాలం మోసిన భారాన్ని చెప్పుకొన్నాడు. లక్షలాది మంది సెల్‌ఫోన్ యూజర్సే వీళ్లకు అభిమానులు. కానీ, బాబుకి సెల్‌ఫోన్ లేదు. భాగ్య సెల్‌ఫోన్‌తోనే వీడియోలు చేస్తున్నారు. ఫోన్‌లేదని బాధపడడు బాబు! 'సంతోషమే సగం బలం' అంటారు. కానీ, వీళ్లకు పూర్తిగా అదే బలం!

# ఏ కలా పెద్దది కాదు

**పేదరికం, సామాజికమైన ఆంక్షలు, వరుస వైఫల్యాలు... ఏ పరిస్థితులు ఎదురైనా చెక్కుచెదరని సంకల్పంతో లక్ష్యాన్ని సాధించారు అదిబా అనమ్. ఆటో డ్రైవర్ కుమార్తె అయిన ఆమె సివిల్స్‌లో ఎంపికై, మహారాష్ట్రలో తొలి ముస్లిం మహిళా ఐఏఎస్‌గా బాధ్యతలు చేపట్టబోతున్నారు. 'పేదలకు సేవ చేయాలనే నా ఆశయంలో ఇది తొలి అడుగు' అంటున్న అదిబా స్ఫూర్తిదాయకమైన ప్రయాణం ఇది.**

"డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యాననే మాట ఇదివరకు బాగా వినిపించేది కదా! నా విషయంలోనూ అలాగే జరిగింది. నేను డాక్టర్ అవ్వాలనుకున్నా... ఐఏఎస్‌నయ్యాను. చిన్న వయసు నుంచీ వైద్యురాలు కావాలనేది నా కల. అయితే పదోతరగతికి వచ్చేసరికి... అది సాధ్యమయ్యే పని కాదని అర్థమయింది. కారణం మా ఆర్థిక పరిస్థితులు. దేశంలోనే రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉండే రాష్ట్రం మహారాష్ట్ర అయితే... అందులో అత్యధిక శాతం చోటు చేసుకున్నది మా యవత్మాల్ జిల్లాలోనే. గత 24 ఏళ్ళలో 6,200 మందికి పైగా రైతులు మా జిల్లాలో బలవన్మరణాలపాలయ్యారని ఈ నెల మొదటివారంలో విడుదలైన అధికారిక నివేదిక చెబుతోంది. కానీ ఆ సంఖ్య ఇంకా ఎన్నో రెట్లు ఉంటుంది. ఈ నేపథ్యంలో... వ్యవసాయ పనులు వదిలేసి ఇతర



వృత్తులను చేపట్టిన వేలాది మందిలో మా నాన్న అష్ఫక్ షేక్ ఒకరు. బాగా చదువుకోవాలని నాన్నకు ఎంతో ఆశ. కానీ ఆయన పదో తరగతి మధ్యలోనే ఆపేయాల్సి వచ్చింది. తొలి సంతానమైన నా ద్వారా తన కల తీర్చుకుందామని అనుకున్నారు.

**ఎంతో ఒత్తిడి ఎదుర్కొన్నాం...**

అమ్మా నాన్నా, నేను, ఇద్దరు తమ్ముళ్ళు... ఇదీ మా కుటుంబం. నాన్న అద్దె ఆటో నడిపి తెచ్చే సంపాదనతోనే కుటుంబం గడవాలి, మా చదువులు కొనసాగాలి. ఉండేది అద్దె ఇల్లే అయినా, ఎలాంటి ఆస్తులూ లేకపోయినా... ఏనాడూ మా తల్లితండ్రులు అధైర్యపడలేదు. పదో తరగతిలో 98 శాతం, ఇంటర్‌లో 97 శాతం మార్కులు తెచ్చుకున్నా. అప్పుడే యుపిఎస్‌సికి ప్రిపేర్ కావాలనే ఆలోచన వచ్చింది. దానికి కారణం పుణేలో ఉన్న మా మామయ్య. అతను 'సేవా ఎన్జీవో' అనే సంస్థలో కార్యదర్శిగా పని చేస్తారు.



ఆ సంస్థ కార్యక్రమాలకు హాజరయ్యే ఐఎఎస్ అధికారులకు నన్ను పరిచయం చేశారు. ఎంబీబీఎస్ ఆశ వదులుకున్న నాకు... ఐఎఎస్ కొత్త లక్ష్యంగా మారింది. పుణేలోనే డిగ్రీలో చేరాను. గణితంలో గ్రాడ్యుయేషన్ చేస్తూ... సివిల్స్ కోసం సన్నద్ధం కావడం మొదలుపెట్టాను. ఆ సమయంలో నేను, నా కుటుంబం ఎంతో ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వచ్చింది.

**ఎందరో సలహాలిచ్చారు...**

మా ముగ్గుర్ని చదివించడం కోసం నాన్న ఆర్థికంగా పడుతున్న సమస్యలకు తోడు కమ్యూనిటీపరంగానూ ఇబ్బందులు ఎదురయ్యాయి. "ఆడపిల్లకు పెద్ద చదువులు ఎందుకు? ఎక్కడో ఉంచి చదివించడం ఏమిటి? నీ స్థోమత తెలిసే చేస్తున్నావా? పెళ్ళి చేసి పంపెయ్. ఇంకా ఇద్దరు మగ పిల్లలున్నారు నీకు" అంటూ నాన్నకు ఎందరో సలహాలు ఇచ్చారు. కానీ నా తల్లితండ్రులు నా మీద నమ్మకం ఉంచారు. "సమాజం గురించి నువ్వు పట్టించుకోకు. నీ లక్ష్యం మీదే ఏకాగ్రత పెట్టు" అని చెప్పారు. నా మీద సామాజికమైన ఒత్తిడి ఎన్నడూ పడనివ్వలేదు. కానీ పరిస్థితి ఏమిటనేది నాకు తెలుసు. అందుకే ఎంతో కష్టపడి ప్రిపేర్ అయ్యాను. పరీక్ష రాశాను. ఒకసారి ఫెయిల్ అయ్యాను. రెండోసారి కూడా దగ్గరగా వచ్చినా వైఫల్యం ఎదురయింది. దాంతో నా పట్టుదల మరింత పెరిగింది. మూడోసారి ఇంటర్వ్యూ వరకూ వెళ్ళాను. కానీ అప్పుడు కూడా ఆశాభంగం తప్పలేదు. "ఇక ఇవన్నీ ఆపెయ్, ఏదైనా ఉద్యోగం చూసుకో. పెళ్ళి చేసుకో. ఇక నీ వల్ల కాదు" అనే సలహాలు బంధువులు, మిత్రుల నుంచి కూడా వినిపించాయి. కానీ "నువ్వు సాధించగలవు. మరింత గట్టిగా ప్రయత్నించు" అంటూ నా కుటుంబం నా వెనుక నిలిచింది. 'ఇప్పటివరకూ నేను చేసిన పొరపాట్లేమిటి?' అని మరోసారి విశ్లేషించుకున్నాను. 'ఓటములు జీవితంలో భాగం. వాటి నుంచి పాఠాలు నేర్చుకొని, కొత్త అడుగులను స్థిరంగా, సక్రమంగా వేయాలి. అప్పుడే మరింత బలంగా తయారవుతాం' అని నమ్మాను. నాలుగోసారి నా గురి తప్పలేదు. ఈసారి ఇంటర్వ్యూ కూడా బాగా చేశాను. ఫలితాల్లో నాకు 142వ ర్యాంక్ వచ్చింది. మహారాష్ట్రలో తొలి ముస్లిం మహిళా ఐఎఎస్‌ను నేనేనని అప్పటివరకూ నాకు తెలీదు. అది గొప్ప విషయంగా కూడా అనుకోవడం లేదు."

**అందుకోసం కృషి చేస్తా...**

సమాజానికి సేవ చెయ్యడానికి ఇది మొదటి అడుగుగా భావిస్తున్నాను. పేదల శ్రేయస్సుకు, ముఖ్యంగా బాలికల చదువు కోసం నా వంతు కృషి చేస్తాను. విద్య, వైద్యం... ఈ రెండూ ఎవరికైనా చాలా ముఖ్యం. అట్టడుగు వర్గాలకు అవి అందేలా చూడాలనుకుంటున్నాను. నేను చాలా సాధారణమైన కుటుంబం నుంచి వచ్చాను. పెద్ద నగరాల్లో చదవలేదు. స్థిరమైన ఆదాయం ఉన్న కుటుంబం కాదు. కానీ ఒక లక్ష్యం నిర్దేశించుకున్నాను. ఆ దిశగా కృషి చేశాను. ఏ కలా మరీ పెద్దది కాదు. ఏ లక్ష్యమూ మరీ దూరం కాదు. కావలసిందల్లా మన మీద మనకు విశ్వాసం. చిత్తశుద్ధితో ప్రయత్నించడం. నాలాంటి అమ్మాయిలు నన్ను ప్రేరణగా తీసుకొని... ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేస్తారనే నమ్మకం నాకుంది.




## ఎలివేట్ కొత్త అపెక్స్ సమ్మర్ ఎడిషన్‌ని లాంచ్ చేసిన హెూండా..



**న్యూఢిల్లీ-నవభూమి:** హెూండా కార్స్ ఇండియా వాహనాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నది. కంపెనీకి చెందిన సిటీ, అమేజ్ సెడాన్, ఎలివేట్ ఎస్‌యూవీలతో పోటీ కంపెనీలకు అత్యాధునిక ఫీచర్స్‌తో కార్లను మార్కెట్‌లోకి తీసుకువస్తున్నది. ఈ క్రమంలోనే ఎలివేట్ కొత్త స్పెషల్ అపెక్స్ సమ్మర్ లాంచ్ చేసింది. ఈ స్పెషల్ ఎడిషన్ స్టాండర్డ్ వేరియంట్ కంటే మరింత స్టయిలిష్ లుక్, ఆకర్షణీయమైన కలర్స్‌తో తీసుకువచ్చింది. ఈ సమ్మర్ అపెక్స్ ఎడిషన్ ఎక్స్ షోరూం ధర రూ.12.39లక్షలుగా నిర్ణయించింది. ఈ ధర పరిమిత కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని హెూండా కంపెనీ ప్రకటించింది. ఈ కారు ధర స్టాండర్డ్ వెర్షన్ కంటే దాదాపు రూ.32వేల తక్కువ. ప్రత్యేకత ఏమిటంటే ఈ ఎడిషన్ వీ ట్రిమ్ ఆధారంగా రూపొందించింది. అలాగే, ఈ ప్రత్యేకమైన అపెక్స్ బ్యాడ్జ్‌లను జోడించింది. డిజైన్‌పరంగా కొత్త రూపాన్ని తీసుకువచ్చింది. ఈ మార్పులతో సరికొత్త లుక్‌ను అందించనున్నది. అపెక్స్ సమ్మర్ ఎడిషన్‌కు కొత్త తొమ్మిది అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ టచ్‌స్క్రీన్ ఈ కారుకు సరికొత్త లుక్‌ను జోడించింది. ఈ స్క్రీన్ 360 డిగ్రీ కెమెరా సపోర్ట్‌ని కలిగి ఉంటుంది. దాంతో పార్కింగ్ సమయంలో మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. ఇంటీరియర్ డిజైన్ విషయంలో హెూండా మంచి కొత్త ఫీచర్స్‌ను అందిస్తున్నది. బయటి నుంచి చూస్తే దీనికి పియానో బ్లాక్, క్రోమ్ ఫినిషింగ్, అపెక్స్ ఎడిషన్ బ్యాడ్జ్, సైడ్ స్కర్ట్స్ ఉన్నాయి. ఇవి కారుకు ప్రత్యేక రూపునిస్తాయి. ఇంటీరియర్ గురించి చెప్పాలంటే బ్లాక్ అండ్ వైట్ డ్యూయల్-టోన్ ఇంటీరియర్, కొత్త లెదర్ లాంటి ఫినిష్ సీట్లు, డోర్ ట్రిమ్‌లు, సీట్ కుషన్లు, సెవెన్ కలర్ యాంబియంట్ లైటింగ్ వంటి ఫీచర్లు ఉన్నాయి.

## ఇక రుణాలు చౌకే.. భారీగా తగ్గనున్న వడ్డీరేట్లు

**న్యూఢిల్లీ-నవభూమి:** రుణగ్రహీతలకు శుభవార్త. గృహ, వాహన, వ్యక్తిగత తదితర లోన్లపై వడ్డీరేట్లు తగ్గబోతున్నాయన్న సంకేతాలను ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఇచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తమ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపోరేటును 125 నుంచి 150 బేసిస్ పాయింట్లదాకా తగ్గించే వీలుందని సోమవారం ఎస్బీఐ రిసెర్చ్ ఓ నివేదికను విడుదల చేసింది. ఇదే జరిగితే ఆ మేరకు ఆయా బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు కూడా కస్టమర్లకు తక్కువ వడ్డీకే అప్పులివ్వనున్నాయి. అలాగే ఇప్పటికే తీసుకున్న రుణాలపైనా వడ్డీరేట్లు తగ్గి, ఈఎంఐ భారం దిగొచ్చే వీలున్నది.

**దిగొస్తున్న ద్రవ్యోల్బణం**

హెూల్‌సేల్, రిటైల్ ద్రవ్యోల్బణం శాంతిస్తుండటంతో ఇన్నాళ్లూ కఠిన ద్రవ్య వైఖరిని అనుసరించిన ఆర్బీఐ.. ఇప్పుడు వడ్డీరేట్లను తగ్గిస్తూపోతున్నది. గత రెండు ద్రవ్యసమీక్షల్లో 25 బేసిస్ పాయింట్ల చొప్పున 50 బేసిస్ పాయింట్లు తగ్గిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో రాబోయే ద్రవ్యసమీక్షల్లోనూ మరిన్ని కోతలుంటాయంటున్న ఎస్బీఐ.. 'జంబో' రేట్ కటింగ్స్‌కూ చాన్స్ ఉందని, ఒకేసారి 50 బేసిస్ పాయింట్లు తగ్గవచ్చని కూడా చెప్తుండటం గమనార్హం. ఆహారోత్పత్తుల ధరలు శాంతించడంతో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం మార్చి నెలలో 67 నెలల కనిష్ఠాన్ని తాకుతూ 3.34 శాతానికే పరిమితమైంది. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నామినల్ జీడీపీ వృద్ధిరేటు 9-9.5 శాతంగా ఉంటుందన్న అంచనాలు సైతం వడ్డీరేట్ల కోతలకు ఉత్సాహాన్నిస్తున్నదని 'ఇన్‌ఫ్లేషన్ అండ్ రేట్ కట్ ట్రాజెక్టరీ' పేరిట ఎస్బీఐ ఆర్థిక పరిశోధన విభాగం నుంచి వచ్చిన రిపోర్టులో పేర్కొన్నారు.

**రూపీ 85-87 శ్రేణిలో..**

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఈ ఏడాది 85-87 శ్రేణిలో ఉండవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ అంచనా వేస్తున్నది. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా రూపీ తీవ్ర ఒడిదొడుకులనే ఎదుర్కొన్నది. అయితే ఇటీవలికాలంలో భారీగా పుంజుకున్నది. దీంతో 85 స్థాయికి దిగువనే మారకపు విలువ ఉన్నది. అయితే తాజా అంచనా దృష్ట్యా రాబోయే రోజుల్లో రూపాయికి మళ్లీ కష్టాలు తప్పవనిపిస్తున్నది.

**బీవోబీ వడ్డీరేట్ల తగ్గింపు**

బీవోబీ కీలక నిర్ణయం తీసుకున్నది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేటును అరశాతం వరకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. రూ.3 కోట్ల లోపు ఎంపిక చేసిన కాలపరిమితులపై మాత్రం ఈ తగ్గింపు రేట్లు వర్తించనున్నాయని పేర్కొంది. ఈ నూతన రేట్లు సోమవారం నుంచి అమలులోకి వచ్చాయని తెలిపింది. దీంతో ఏడు రోజుల నుంచి 10 ఏండ్లలోపు కాలపరిమితి కలిగిన ఎఫ్‌డీలపై వడ్డీరేటు 4 శాతం నుంచి 7.10 శాతం మధ్యలోకి దిగొచ్చాయి. అలాగే సీనియర్ సిటిజన్లకు 4.50 శాతం నుంచి 7.60 శాతం లోపు వడ్డీరేట్లను చెల్లిస్తున్నది బ్యాంక్.

## భారతీయులకు ఏఐపై అపార విశ్వాసం.. తాజా సర్వేలో వెల్లడి



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయులకు ఏఐపై అపార నమ్మకమని తాజా సర్వేలో తేలింది. ఏఐ తప్పులు చేస్తుందని తెలిసినా అనేక మంది దీనిపై ఆధారపడుతున్నారట. కేజీఎమ్‌జీ కన్సల్టింగ్ సంస్థ మెల్బోర్న్ బిజినెస్ స్కూల్ సంయుక్తంగా ఈ సర్వే నిర్వహించాయి. మొత్తం 47 దేశాల్లోని 48 వేల మంది ఈ సర్వేలో పాల్గొన్నారు. పెరుగుతున్న ఏఐ వినియోగం, విశ్వసనీయత, ఏఐతో సమస్యలు తదితరాలపై జనాల అభిప్రాయాలతో ఈ నివేదిక రూపొందించారు. ఈ సర్వే ప్రకారం, ఏఐని వినియోగించడం సబబేనని 90 శాతం మంది భారతీయులు అభిప్రాయపడ్డారు. ఏఐని విశ్వసించే వారిలో భారతీయులు టాప్‌లో ఉన్నారు. ప్రపంచ సగటు 49 శాతం కాగా భారతీయుల్లో ఏకంగా 76 శాతం మంది తాము ఏఐని నమ్ముతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా, ఏఐ లేకుండా తాము తమ పనిని పూర్తి చేయలేమని 67 శాతం మంది భారతీయులు చెప్పుకొచ్చారు. ఇక ఆఫీసుల్లో 73 శాతం మంది భారతీయ ఉద్యోగులు ఏఐ కారణంగా తప్పులు చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు. కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా తాము ఏఐని వినియోగిస్తున్నట్టు 72 శాతం మంది ఉద్యోగులు అంగీకరించారు. అయితే, ఏఐ నియంత్రణపై కూడా భారతీయులకు స్పష్టమైన అభిప్రాయాలు ఉన్నట్టు ఈ సర్వేలో తేలింది. ఏఐ ద్వారా తప్పుడు సమాచారా వ్యాప్తి కట్టడి కోసం మరింత శక్తిమంతమైన చట్టాలు చేయాలని 87 శాతం మంది భారతీయులు అభిప్రాయపడ్డారు. ఏఐతో అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని 94 శాతం మంది భారతీయులు అభిప్రాయపడ్డారు. ఈ ప్రయోజనాలను ప్రత్యక్షంగా చూశామని మరో 86 శాతం మంది చెప్పుకొచ్చారు. తమ పనితీరు మెరుగుపడిందని, ఉత్పాదకత పెరిగిందని అంగీకరించారు. అయితే, ఏఐ ఇచ్చే ఫలితాలను మరోసారి చెక్ చేసుకోకుండా గుడ్డిగా అనుసరిస్తున్నామని 81 శాతం మంది ఉద్యోగులు చెప్పుకొచ్చారు. తాము ఏఐని వినియోగిస్తున్నామన్న విషయాన్ని గోప్యంగా ఉంచి, ఏఐ పనిని తమదిగా చెప్పుకుంటున్నామని 57 శాతం చెప్పుకొచ్చారు. 'ఏఐ ఆధారిత భవిష్యత్తును అందుకునేందుకు భారత్ సిద్ధంగా ఉంది. ఏఐపై భారతీయుల ఆసక్తి ఈ విషయాన్ని ప్రతిఫలిస్తోంది. ఏఐతో ఉత్పాదకత, సృజనాత్మకత పెరగనుంది" అని కేపీఎమ్‌జీ ఉన్నతస్థాయి ఉద్యోగి ఒకరు వ్యాఖ్యానించారు.

## 60 సంవత్సరాల్లో 55 02 284 శాతం

**ఒమాహా (అమెరికా)-నవభూమి:** ప్రపంచ ప్రఖ్యాత స్టాక్ ఇన్వెస్టర్, బెర్క్‌షైర్ హ్యాత్‌వే చైర్మన్, సీఈఓ వారెన్ బఫెట్ ఎట్టకేలకు తన వారసుడిని ప్రకటించారు. ఈ ఏడాది చివరి నాటికి కంపెనీ సారథ్య బాధ్యతలను ప్రస్తుత వైస్ చైర్మన్ గ్రెగ్ అబెల్ చేతుల్లో పెట్టాలనుకుంటున్నట్లు గత శనివారం జరిగిన వాటాదారుల వార్షిక సమావేశం చివర్లో ప్రకటించారు. బఫెట్ సీఈఓ పదవి నుంచి తప్పుకోనున్నప్పటికీ కంపెనీ చైర్మన్‌గా మాత్రం కొనసాగుతారు. బఫెట్ నేతృత్వంలో బెర్క్‌షైర్ జైత్రయాత్ర సాగిందిలా..94 ఏళ్ల బఫెట్.. గత 6 దశాబ్దాలుగా (1964-2024) బెర్క్‌షైర్ హ్యాత్‌వేకు సారథ్యం వహిస్తున్నారు. ఈ 60 వసంతాల్లో బెర్క్‌షైర్ హ్యాత్‌వేను ఓ విఫల టెక్స్‌టైల్ కంపెనీ నుంచి దాదాపు 180 వ్యాపారాల అతిపెద్ద సామ్రాజ్యంగా తీర్చిదిద్దారు. 1.2 లక్షల కోట్ల డాలర్ల (రూ.101 లక్షల కోట్లు) మార్కెట్ క్యాప్‌తో ప్రపంచంలోని అత్యంత విలువైన కంపెనీల్లో ఒకటిగా నిలబెట్టారు. గడిచిన అరవై ఏళ్లలో కంపెనీ స్టాక్ 55,02,284 శాతం రిటర్నులు పంచింది.

## ఆర్థ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ డిస్ట్రెస్డ్ డెట్ ఫండ్స్‌లో పెట్టిన పెట్టుబడులకు 6 రెట్లు లాభం

**హైదరాబాద్ - నవభూమి:** ఆర్థ గ్లోబల్ అపర్చునిటీస్ ఫండ్, మొదటి విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్ తన కార్యాలయాన్ని మారిషస్ నుంచి గిఫ్ట్ సిటీ, గాంధీనగర్‌కు మార్చింది. ఈ ఫండ్ బాధాకరమైన ఆస్తులు మరియు ప్రత్యేక పరిస్థితులపై దృష్టి సారిస్తూ, భారతదేశంలో నిరర్థక ఆస్తుల సెక్యూరిటీ రసీదుల్లో పెట్టుబడి నుంచి నిష్క్రమించింది. ఇది తన ప్రారంభ 112 మిలియన్ డాలర్ల పెట్టుబడిపై 6 రెట్లు ఎక్కువ రాబడిని ఆర్జించింది. "మా పెట్టుబడిదారులకు ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్ పెంచేందుకు తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించిన తరువాత, మేము ఇప్పటివరకు 600 మిలియన్ డాలర్ల మొత్తాన్ని సంపాదించాము. ప్రారంభించినప్పటి నుంచి కేవలం రెండు సంవత్సరాల్లో, ఆర్థ గ్లోబల్ అపర్చునిటీస్ ఫండ్‌లో మా పెట్టుబడిదారులకు ఆరు రెట్లు ఎక్కువ రాబడిని అందించగలిగాం," అని మిస్టర్ సచిన్ సావ్రికర్, మేనేజింగ్ పార్టనర్, ఆర్థ భారత్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ %IFSC LLP% చెప్పారు. ఆర్థ గ్లోబల్ అపర్చునిటీస్ ఫండ్ అనేది 132.5 మిలియన్ డాలర్ల (సుమారు 1,100 కోట్ల రూపాయలు) విలువ గల క్లోజ్డ్-ఎండ్ ఫండ్, ఇది 7 సంవత్సరాల గడువుతో, నిబంధనల ప్రకారం కేటగిరీ ఆల్టర్నేట్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ )గా వర్గీకరించబడింది. ఈ ఫండ్, అధిక విలువ కలిగిన ప్రైవేట్ మార్కెట్ లావాదేవీల ద్వారా, కార్యాచరణ ఆస్తుల మద్దతుతో నిరర్థక రుణాలను పొందడంలో ప్రత్యేకత కలిగి ఉంది. "మేము ప్రస్తుతం, ఇప్పటి వరకు గ్రహించిన మూలధనాన్ని తిరిగి అమలు చేయడం ద్వారా, మరియు ఫండ్ మిగిలిన జీవితకాలంలో మా పెట్టుబడిదారులకు రాబడిని పెంచడం కోసం మూడు కొత్త డిస్ట్రెస్డ్ పెట్టుబడి అవకాశాలను అంచనా వేస్తున్నాము," అని సచిన్ సావ్రికర్ తెలిపారు. ఈ మైలురాయి లావాదేవీ, సాధారణంగా ప్రైవేట్ ఈక్విటీ మరియు వెంచర్ క్యాపిటల్ రంగాలలో కనిపించే ప్రత్యర్థి రాబడులను ప్రతిబింబిస్తూ, దివాలా మరియు దివాలా కోడ్ కింద భారతదేశం యొక్క డిస్ట్రెస్డ్ అసెట్ రిజల్యూషన్ ఫ్రేమ్‌వర్క్ ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది. "రుణదాతలు బకాయిలను వసూలు చేసుకోవడంలో IBC ప్రక్రియ తీసుకునే సమయం గురించి కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ, మా లావాదేవీ ఆస్తుల స్మార్ట్ ఎంపిక ద్వారా పెట్టుబడిదారులు తమ పెట్టుబడులపై చాలా ఆకర్షణీయమైన ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్ లను సాధించగలరని స్పష్టంగా చూపించింది," అని సచిన్ సావ్రికర్ అన్నారు. ఆర్థ భారత్, అనుభవజ్ఞుడైన ప్రైవేట్ ఈక్విటీ ప్రొఫెషనల్ మరియు మాజీ SBI మ్యూచువల్ ఫండ్ ఈక్విటీ ఫండ్ మేనేజర్ అయిన సచిన్ సావ్రికర్ స్థాపించిన సంస్థ. ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోది గారు ప్రతిపాదించిన గిఫ్ట్ సిటీని ప్రపంచ స్థాయి అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న దృష్టికోణానికి అనుగుణంగా తన కార్యకలాపాలను అక్కడకు తరలించింది.

## 2 లక్షల పుస్తకాలకు రూ. 7 కోట్లు..




**హైదరాబాద్ - నవభూమి:** ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన యూనియన్ బ్యాంక్ అనూహ్యమైన రీతిలో వివాదంలో చిక్కుకుంది. భారత ప్రభుత్వానికి గతంలో ముఖ్య ఆర్థిక సలహాదారుగా పనిచేసిన కేవీ సుబ్రమణియన్ రచించిన 'ఇండియాఏ100' పుస్తకాన్ని భారీ మొత్తంలో కొనుగోలు చేయడమే దీనికి కారణం. ఏకంగా రూ. 7.25 కోట్లు వెచ్చించి దాదాపు 2 లక్షల కాపీలను ఆర్డర్ చేయడం ఇప్పుడు బ్యాంకును ప్రశ్నల వర్షంలో ముంచెత్తుతోంది. ఇంతకీ ఏం జరిగిందంటే.. కృష్ణమూర్తి వి సుబ్రమణియన్ గత ఏడాది 'ఇండియాఏ100' అనే పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకాన్ని తమ కస్టమర్లకు, కార్పొరేట్ సంస్థలకు, పాఠశాలలు, కళాశా లలు, గ్రంథాలయాలకు పంపిణీ చేయాలని యూనియన్ బ్యాంక్ సెంట్రల్ ఆఫీస్ నిర్ణయించింది. ఈ నిర్ణయం మేరకు.. 1,89,450 పేపర్ బ్యాక్ కాపీలను ఒక్కోటి రూ. 350 చొప్పున, 10422 హార్డ్‌కవర్ కాపీలను ఒక్కోటి రూ. 597 చొప్పున కొనుగోలు చేయడానికి బ్యాంకు ఆర్డర్ ఇచ్చింది. దీని కోసం దాదాపు రూ. 7 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించడానికి సిద్ధమైంది.

విశేషం ఏమిటంటే, ఈ పుస్తకం 2024 ఆగస్టులో విడుదలైంది. అయితే, యూనియన్ బ్యాంక్.. విడుదలకు ముందే పుస్తక ప్రచురణ కర్త అయిన రూపా పబ్లికేషన్స్‌కు 50 శాతం చెల్లింపులు జరిపినట్లు 'ఎకనామిక్ టైమ్స్' పేర్కొంది. సాధారణంగా ఇంగ్లీషులో విడుదలయ్యే ఒక పుస్తకం 10 వేల కాపీల మార్క్‌ను దాటడమే అరుదు. అలాంటిది యూనియన్ బ్యాంక్ ఏకంగా 2 లక్షల కాపీలకు ఆర్డర్ ఇవ్వడం అనేక అనుమానాలకు తావిస్తోంది. బ్యాంకులోని 18 జోనల్ కార్యాలయాల నుంచి ఒక్కొక్కటి పదేసి వేల కాపీల చొప్పున ఈ ఆర్డర్ రావడం మరింత అనుమానాస్పదంగా ఉంది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడానికి కొన్ని రోజుల ముందే, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పదవి నుంచి కేవీ సుబ్రమణియన్‌ను భారత ప్రభుత్వం హఠాత్తుగా తప్పించడం గమనార్హం. 2018 నుంచి 2021 వరకు ప్రభుత్వానికి ఆర్థిక సలహాదారుగా పనిచేసిన సుబ్రమణియన్‌ను 2022లో ఐఎంఎఫ్‌కు.. భారత్ నియమించింది. ఆయన మూడేళ్ల పదవీ కాలం పూర్తి కావడానికి ఇంకా 6 నెలలు ఉండగానే ఈ ఏడాది ఏప్రిల్ 30న తిరిగి పిలిపించింది. తొలుత దీనికి ఇతర కారణాలు చెబుతున్నప్పటికీ, బహుశా ఈ పుస్తకాన్ని ప్రోత్సహించడంలో అవకతవకలు జరిగి ఉండొచ్చనే అనుమానాలు ఇప్పుడు బలపడుతున్నాయి. మరోవైపు, సుబ్రమణియన్ తొలగింపు పూర్తిగా భారత ప్రభుత్వ నిర్ణయమని ఐఎంఎఫ్ స్పష్టం చేసింది. సుబ్రమణియన్ స్థానంలో పరమేశ్వరన్ అయ్యర్‌ను భారత్

## ఎలివేట్ కొత్త అపెక్స్ సమ్మర్ ఎడిషన్‌ని లాంచ్ చేసిన హెూండా.. కారు ధర, ప్రత్యేకతలు ఇవే..!




**న్యూఢిల్లీ-నవభూమి:** హెూండా కార్స్ ఇండియా వాహనాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నది. కంపెనీకి చెందిన సిటీ, అమేజ్ సెడాన్, ఎలివేట్ ఎస్‌యూవీ లతో పోటీ కంపెనీలకు అత్యాధునిక ఫీచర్స్‌తో కార్లను మార్కెట్‌లోకి తీసుకువస్తున్నది. ఈ క్రమంలోనే ఎలివేట్ కొత్త స్పెషల్ అపెక్స్ సమ్మర్ లాంచ్ చేసింది. ఈ స్పెషల్ ఎడిషన్ స్టాండర్డ్ వేరియంట్ కంటే మరింత స్టయిలిష్ లుక్, ఆకర్షణీయమైన కలర్స్‌తో తీసుకువచ్చింది. ఈ సమ్మర్ అపెక్స్ ఎడిషన్ ఎక్స్ షోరూం ధర రూ.12.39లక్షలుగా నిర్ణయించింది. ఈ ధర పరిమిత కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని హెూండా కంపెనీ ప్రకటించింది. ఈ కారు ధర స్టాండర్డ్ వెర్షన్ కంటే దాదాపు రూ.32వేల తక్కువ. ప్రత్యేకత ఏమిటంటే ఈ ఎడిషన్ వీ ట్రిమ్ ఆధారంగా రూపొందించింది. అలాగే, ఈ ప్రత్యేకమైన అపెక్స్ బ్యాడ్జ్‌లను జోడించింది. డిజైన్‌పరంగా కొత్త రూపాన్ని తీసుకువచ్చింది. ఈ మార్పులతో సరికొత్త లుక్‌ను అందించనున్నది. అపెక్స్ సమ్మర్ ఎడిషన్‌కు కొత్త తొమ్మిది అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ టచ్‌స్క్రీన్ ఈ కారుకు సరికొత్త లుక్‌ను జోడించింది. ఈ స్క్రీన్ 360 డిగ్రీ కెమెరా సపోర్ట్‌ని కలిగి ఉంటుంది. దాంతో పార్కింగ్ సమయంలో మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. ఇంటీరియర్ డిజైన్ విషయంలో హెూండా మంచి కొత్త ఫీచర్స్‌ను అందిస్తున్నది. బయటి నుంచి చూస్తే దీనికి పియానో బ్లాక్, క్రోమ్ ఫినిషింగ్, అపెక్స్ ఎడిషన్ బ్యాడ్జ్, సైడ్ స్కర్ట్స్ ఉన్నాయి. ఇవి కారుకు ప్రత్యేక రూపునిస్తాయి. ఇంటీరియర్ గురించి చెప్పాలంటే బ్లాక్ అండ్ వైట్ డ్యూయల్-టోన్ ఇంటీరియర్, కొత్త లెదర్ లాంటి ఫినిష్ సీట్లు, డోర్ ట్రిమ్‌లు, సీట్ కుషన్లు, సెవెన్ కలర్ యాంబియంట్ లైటింగ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. డాష్‌బోర్డ్, తలుపులు, సాఫ్ట్ టచ్ మెటీరియల్స్ వాడకంతో కేబిన్ గతానికంటే మరింత ప్రీమియం అనుభూతినిస్తాయి.

సమ్మర్ ఎడిషన్‌ను సాధారణ మోడల్‌కు కాస్మెటిక్ అప్‌డేట్ మాత్రమే కాకుండా.. టెక్నాలజీ, ఇంటీరియర్‌లో మార్పులు చేసింది. ఇంజిన్ పవర్ అపెక్స్ సమ్మర్ ఎడిషన్‌లో అదే 1.5 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ వేరియంట్ ప్రధానంగా బ్లాక్ కలర్ స్కీమ్‌లో అందుబాటులో ఉంటుంది. ప్లాటినం వైట్ పెర్ల్ కలర్ కూడా అందుబాటులో ఉంటుంది. కానీ దీని కోసం రూ.8వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ప్రీమియం ఎస్‌యూవీని కోరుకునే కస్టమర్లను దృష్టిలో ఉంచుకుని, బడ్జెట్‌లో కొంచెం రాజీ పడాలనుకునే హెూండా ఈ కొత్త ఎడిషన్‌ని తీసుకువచ్చింది. తక్కువ ధర, మరిన్ని ఫీచర్లు, ఆకర్షణీయమైన డిజైన్ మారుతి సుజుకి గ్రాండ్ విటారా, టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్, కియా సెల్టోస్, హ్యుందాయ్ క్రెటాకి బలమైన పోటీ ఇవ్వనున్నది. ఏప్రిల్‌లో హెూండా అమ్మకాలు తగ్గుతాయని అంచనా వేయగా.. ఈ క్రమంలో వాహనదారులను ఆకర్షించి మే నెలల్లో అమ్మకాలను పెంచుకునే లక్ష్యంతో ఈ కొత్త ఎడిషన్‌ను తీసుకువచ్చింది.

## పాత వర్సెస్ కొత్త పన్ను విధానం..




**హైదరాబాద్ - నవభూమి:** ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసే సమయం దగ్గర పడుతోంది. ఆర్థిక సంవత్సరం 2024-25కు సంబంధించిన కొత్త ఐటీఆర్ ఫారమ్‌లను ఆదాయపు పన్ను శాఖ ఇప్పటికే విడుదల చేసింది. త్వరలోనే ఎక్సెల్ యుటిలిటీ కూడా అందుబాటులోకి రానుంది. అయితే, చాలా మంది పన్ను చెల్లింపుదారులు ఎదుర్కొనే అతి ముఖ్యమైన ప్రశ్న ఏమిటంటే.. పాత పన్ను విధానాన్ని ఎంచుకోవాలా లేక కొత్త పన్ను విధానాన్ని ఎంచుకోవాలా? ఈ రెండింటి మధ్య మీ గందరగోళానికి తెరదించుతూ, సరైన నిర్ణయం తీసుకోవడానికి సహాయపడే 6 ముఖ్యమైన విషయాల గురించి మనం ఇప్పుడు చూద్దాం. 1. తక్కువ పన్ను శ్లాబ్‌లు: కొత్త విధానం ఆకర్షణీయంగా అనిపించినా..

కొత్త పన్ను విధానంలో తక్కువ పన్ను శ్లాబులు ఉన్నాయనడంలో సందేహం లేదు. ఎక్కువ మంది యువతరం దీనివైపు ఆకర్షితులు కావడానికి ఇది ఒక ముఖ్య కారణం. అయితే, ఇక్కడ మీరు ఎలాంటి ఆదాయపు పన్ను తగ్గింపులను క్లెయిమ్ చేసుకోలేరు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. 2. తగ్గింపుల ప్రయోజనాలు: పాత విధానంలో మీకు అన్నీ లభిస్తాయి. పాత పన్ను విధానంలో సెక్షన్ 80%C, 80D, 80DD, 80U% వంటి వివిధ సెక్షన్ల కింద మీరు అనేక రకాల తగ్గింపులను క్లెయిమ్ చేసుకోవచ్చు. అయితే, ఇక్కడ పన్ను రేట్లు కొత్త విధానంతో పోలిస్తే కాస్త ఎక్కువగా ఉంటాయి. మీరు ఎక్కువ మొత్తంలో పెట్టుబడులు పెడుతూ, వివిధ రకాల తగ్గింపులకు అర్హులైతే, పాత విధానం మీకు లాభదాయకంగా ఉండవచ్చు.

**3. HRA మినహాయింపు: జీతం పొందే వారికి కీలకం**

ఇంటి అద్దె భత్యంపొందే జీతం కలిగిన వ్యక్తులకు పాత పన్ను విధానం ఒక ముఖ్యమైన ప్రయోజనాన్ని అందిస్తుంది. సెక్షన్ 10(13%ూ%) కింద హెచ్‌ఆర్ఏపై పన్ను మినహాయింపు పొందొచ్చు. కొత్త పన్ను విధానంలో ఈ మినహాయింపు లేదు. కాబట్టి, మీరు ఎక్కువ %ం=ూ% పొందుతుంటే, పాత విధానాన్ని ఎంచుకోవడం తెలివైన నిర్ణయం కావచ్చు.

**4. గృహ రుణంపై వడ్డీ: సొంతిల్లు ఉన్నవారికి..**

కొత్త పన్ను విధానంలో గృహ రుణంపై చెల్లించే వడ్డీని ఇంటి ఆస్తి నుంచి ఆదాయం నుంచి తగ్గింపుగా క్లెయిమ్ చేయడానికి అనుమతి లేదు. మీరు సొంతిల్లు కలిగి ఉండి, గృహ రుణంపై వడ్డీ తగ్గింపు పొందాలనుకుంటే, మీరు తప్పనిసరిగా పాత పన్ను విధానాన్ని ఎంచుకోవాలి.

**5. సెక్షన్ 87%A% కింద రిబేట్: తక్కువ ఆదాయం ఉన్నవారికి..**

పాత పన్ను విధానంలో, రూ. 5 లక్షల వరకు ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారులు సెక్షన్ 87%ూ% కింద ఆదాయపు పన్ను రిబేట్ క్లెయిమ్ చేసుకోవచ్చు. అయితే, కొత్త పన్ను విధానంలో ఈ పరిమితి ఆర్థిక సంవత్సరం 2023-24 నుంచి రూ. 7 లక్షలకు పెంచారు. బడ్జెట్ 2025లో ఈ పరిమితిని మరింతగా రూ. 12 లక్షలకు పెంచారు. మీ ఆదాయం తక్కువగా ఉంటే, కొత్త విధానం మీకు పన్ను భారం తగ్గించడంలో సహాయపడుతుంది.

**6. ప్రామాణిక తగ్గింపు: రెండిటిలోనూ ప్రయోజనం!**

పాత పన్ను విధానంలో ప్రామాణిక తగ్గింపు రూ. 50,000 ఉండగా, కొత్త పన్ను విధానంలో దీనిని 2024లో రూ. 75,000కు పెంచారు. కాబట్టి, ప్రామాణిక తగ్గింపు విషయంలో కొత్త విధానం కొంచెం ఎక్కువ ప్రయోజనం కలిగి ఉంది. ఇది వేతన జీవులకు మాత్రమే వర్తిస్తుంది.

## ఈ ప్రాంతాల్లో భారీగా నగదు వాడకం



**హైదరాబాద్ - నవభూమి:** వేగంగా అభివృద్ధి చెందుతుంది. అయినప్పటికీ పలు ప్రాంతాల్లో మాత్రం ఇంకా నగదు లావాదేవీలు చాలా కీలక పాత్ర పోషిస్తున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోని పలు ప్రాంతాల్లో మాత్రం 2025 ఆర్థిక సంవత్సరంలో ఏటీఎంల నుంచి సగటున రూ.1.3 కోట్ల నగదు విత్‌డ్రా అవుతోందని %జమీ% ఇన్ఫో సిస్టమ్స్ నివేదిక తెలిపింది. ప్రధానంగా ఉత్తర భారతదేశంలో ఈ నగదు వినియోగం ఎక్కువగా ఉన్నట్లు రిపోర్ట్ తెలిపింది. ఈ క్రమంలో బీహార్, న్యూఢిల్లీ, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలు అత్యధిక వృద్ధిని నమోదు చేసినట్లు నివేదిక తెలిపింది.

**నగదు వినియోగంలో కొత్త హాట్‌స్పాట్‌లు**

ఇన్ఫో సిస్టమ్స్ నివేదిక ప్రకారం, %ఖీ%25లో నగదు విత్‌డ్రాయల్‌లో అత్యధిక వృద్ధి నమోదైన రాష్ట్రాలలో బీహార్ (8%), న్యూఢిల్లీ (4%), ఉత్తరప్రదేశ్ (4%), హిమాచల్ ప్రదేశ్ (3%), ఛత్తీస్‌గఢ్ (2%) ఉన్నాయి. గత మూడేళ్లలో బీహార్, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లు మొదటిసారిగా నగదు ఆధారిత వినియోగంలో అగ్రగామిగా నిలిచాయి. న్యూఢిల్లీ గత మూడు సంవత్సరాలుగా స్థిరంగా టాప్-5లో నిలిచిన ఏకైక రాష్ట్రంగా ఉంది. ఈ రాష్ట్రాల్లో నగదు వినియోగం పెరగడం వెనుక రిటైల్, చిన్న తరహా వ్యాపారాలు, రోజువారీ వినియోగ అవసరాలు ప్రధాన కారణాలుగా ఉన్నాయి.

ఏటీఎం విత్‌డ్రాయల్‌లో టికెట్ సైజు పెరుగుదల %FY%25లో ఏటీఎం విత్‌డ్రాయల్‌ల సగటు టికెట్ సైజు రూ.5,658గా నమోదైంది. ఇది గత ఏడాదితో పోలిస్తే 3% వృద్ధిని సూచిస్తోంది. అక్టోబర్ 2024, జనవరి 2025, ఫిబ్రవరి 2025, మార్చి 2025 నెలల్లో ఈ టికెట్ సైజు వృద్ధి వరుసగా 4%, 4%, 5%, 6%గా నమోదైంది. ఇది నగదు ఆధారిత లావాదేవీల పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రస్తావించింది. ఇదే సమయంలో యూపీఐ లావాదేవీల సగటు టికెట్ సైజు 2023 హాఫ్-1లో రూ.1,603 నుంచి 2024 హాఫ్-1లో రూ.1,478కి 8% తగ్గింది. పర్సన్-టు-మర్చంట్ (%ౄ2వీ%) లావాదేవీల కూడా రూ.667 నుంచి రూ.643కు 4% తగ్గింది. ఈ గణాంకాలు డిజిటల్ చెల్లింపులు పెరుగుతున్నప్పటికీ, నగదు ఇప్పటికీ ఆధిపత్యం వహిస్తున్నట్లు సూచిస్తున్నాయి. నగదు వినియోగంలో దీర్ఘకాలిక ధోరణులు 2014 నుంచి 2024 వరకు, దేశంలో కరెన్సీ ఇన్ సర్క్యులేషన్ (%జ×జ%) 157% పెరిగింది. అదే కాలంలో ఏటీఎంల సంఖ్య 32%, బ్యాంకు శాఖల సంఖ్య 36% వృద్ధి చెందాయి. ఈ బలమైన మౌలిక సదుపాయాలు భారతదేశంలో నగదు ఆధారిత వినియోగ ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా సమర్థిస్తున్నాయి.

**ఏటీఎంల ఆధిపత్యం**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅక్టోబర్ 2024 బులెటిన్ ప్రకారం కరెన్సీ-టు-డిమాండ్ డిపాజిట్స్ నిష్పత్తి డిజిటల్ చెల్లింపుల కంటే భౌతిక కరెన్సీ పట్ల పెరుగుతున్న ఆసక్తిని సూచిస్తోంది. ఏప్రిల్ 2023 నాటికి, ఈ నిష్పత్తి దీర్ఘకాల సగటు 1.61 కంటే ఎక్కువగా ఉంది, ఇది డీమోనిటైజేషన్ తర్వాత పునరుద్ధరణను సూచిస్తోంది. మార్చి 2024 నాటికి, వినియోగ వ్యయంలో 60% నగదు ఆధారితంగా ఉంది. భారతదేశంలో ఏటీఎంలు నగదుకు సులభమైన యాక్సెస్‌ను అందిస్తూ, దేశవ్యాప్తంగా ఉన్న జనాభాకు కీలక మార్గాంగా ఉన్నాయి. %FY%17లో ఏటీఎం ఒక్కొక్కటి సగటున రూ.1.02 కోట్ల నగదును డిస్పెన్స్ చేస్తే, %ఖీ%25 నాటికి ఇది రూ.1.3 కోట్లకు పెరిగింది. ఈ వృద్ధి నగదు ఆధారిత లావాదేవీల డిమాండ్‌ను మరోసారి గుర్తు చేస్తోంది.

## ఆర్‌బీఐ వద్ద 880 టన్నుల పసిడి




**న్యూఢిల్లీ-నవభూమి:** ఆర్‌బీఐ కూడా పెద్ద ఎత్తున పసిడి కొనుగోలు చేస్తోంది. గత ఆర్థిక సంత్సరం 57 టన్నుల పసిడి కొనుగోలు చేసింది. గత ఏడేళ్లలో ఆర్‌బీఐ ఎన్న దూ ఇంత పెద్ద మొత్తంలో పసిడి కొనుగోలు చేయలే దు. ఇందులో 25 టన్నులు 2024 సెప్టెంబరు-2025-మార్చి మధ్య కొనుగోలు చేసింది. దీంతో గత నెలాఖరు నాటికి ఆర్‌బీఐ వద్ద ఉన్న పసిడి నిల్వలు 879.59 టన్నులకు చేరాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 24.86 టన్నులు ఎక్కువ. దీంతో ఆర్‌బీఐ మొత్తం విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో పసిడి వాటా గత నెలాఖరుకు 11.70 శాతానికి చేరింది.

## వడ్డీరేట్లు మరింత కిందికే

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో వడ్డీరేట్లు మరింత తగ్గడమే తప్ప, పెరిగే అవకాశం లేదని ఎస్‌బీఐ రీసెర్చి తేల్చి చెప్పింది. 2026 మార్చితో ముగిసే వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ కీలక రెపోరేటును 1.25 శాతం నుంచి 1.5 శాతం వరకు తగ్గించే అవకాశం ఉందని అంచనా వేసింది. గత నెల జరిగిన ఎంపీసీ భేటీలో ఆర్‌బీఐ రెపోరేటును 6.25 శాతం నుంచి ఆరు శాతానికి తగ్గించింది. వచ్చే ఏడాది మార్చిలోగా మరో ఒక శాతం నుంచి 1.25 శాతం తగ్గించే అవకాశం ఉందని 'ద్రవ్యోల్బణం, రేట్ల కోత గమనం' పేరుతో విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. జూన్, ఆగస్టుల్లో జరిగే ఎంపీసీ సమావేశాల్లో ముప్పావు శాతం, వచ్చే ఏడాది మార్చిలోగా జరిగే భేటీల్లో మరో అర శాతం రెపో రేటు తగ్గించే అవకాశం ఉందని అంచనా వేసింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్
బుధవారం
07। మే । 2025



## సీబీఐ చీఫ్‌గా ప్రవీణ్ సూద్ కొనసాగింపు



**న్యూఢిల్లీ-నవభూమి:**ఃంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) చీఫ్ గా ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్ కొనసాగింపుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆయన పదవీకాలం మరో ఏడాది పొడిగించారు (%వఙ్వఅవం%). ఈ మేరకు డీవోపీటీ త్వరలో ఉత్తర్వులు ఇవ్వనుంది. ఈనెల 25తో ప్రవీణ్ సూద్ రెండేళ్ల పదవీకాలం ముగియనుంది. ఈ క్రమంలో ఆయన పదవీ కాలం మరో ఏడాది పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. 2023, మే 25న సీబీఐ డైరెక్టర్‌గా ప్రవీణ్ సూద్ నియమితులయ్యారు. కాగా నూతన డైరెక్టర్ నియామకంపై సెలెక్ట్ కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదు. కాగా నూతన సీబీఐ డైరెక్టర్ నియామకం కోసం నిన్న (సోమవారం) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ కన్నాలతో కూడిన సెలెక్ట్ కమిటీ సమావేశమైంది. తదుపరి డైరెక్టర్ కోసం పలువురు పేర్లతో డీవోపీటీ జాబితాను రూపొందించింది. ప్రతిపాదిత అధికారుల పేర్లపై సెలెక్ట్ కమిటీలో చర్చ జరిగింది. ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీ కాలాన్ని మరో సంవత్సరం పొడిగించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రధాని మోదీతో రాహుల్ గాంధీ భేటీ..లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. పహల్గాం దుర్ఘటన అనంతరం తలెత్తిన పరిస్థితులు, సైన్యం సన్నద్ధతపై రాహుల్‌తో అభిప్రాయాలు పంచుకున్నట్టు సమాచారం.

## పాత బంకర్లను పునరుద్ధరిస్తున్న ఇండియన్ ఆర్మీ



**న్యూఢిల్లీ-నవభూమి:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. పాక్ ఉగ్రవాదులను వెంటాడి వేటాడుతామంటూ భారత్ భీషణ ప్రతిజ్ఞ చేయడంతో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఢిల్లీ ముంబై సహా దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌కు భారత్ సిద్ధమవుతుండగా, ఇదే సమయంలో అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి దశాబ్దాల నాటి పాత బంకర్లను పునరుద్ధరించే పనులను ఇండియన్ ఆర్మీ చేపట్టింది. కంచుకోట లాంటి ఈ బంకర్లను 1965, 1971 యుద్ధ సమయాల్లో ఆర్మీ వినియోగంలోకి తెచ్చింది. ఇప్పుడు మరోసారి వాటిని పునరుద్ధరిస్తూ ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతోంది.

**బంకర్లలో షెల్టర్**

జమ్మూకశ్మీర్‌లోని సరిహద్దుల వద్ద బలగాలు మరింత అప్రమత్తత పాటిస్తున్నాయి. అత్యవసర పరిస్థితి అంటూ వస్తే సరిహద్దులకు సమీపంలోనే జనవాసాలను ఖాళీ చేయించి వారిని కొత్తగా నిర్మించిన అండర్‌గ్రౌండ్ బంకర్లకు తరలించనున్నారు. సున్నిత ప్రాంతాలైన ఉరి నుంచి నౌషెరా సెక్టార్ వరకూ ప్రజలను ఆ బంకర్లకు తరలిస్తారు. ఎల్ఐసీ, అంతర్జాతీయ సరహద్దులకు సమీపంలోని ఈ బంకర్లలో నీటి సరఫరా, కనీస అవసరాలను అందుబాటులో ఉంచనున్నారు. యుద్ధం అంటూ మొదలైతే ఆ ప్రభావం మొదటగా ఎల్ఓసీ వెంబడి ప్రజలపై పడే అవకాశం ఉండటంతో ముందస్తు భద్రతా చర్యలను ఆర్మీ చేపడుతోంది.

**ఎయిర్ రైడ్ సైరన్ టెస్ట్**

కాగా, శ్రీనగర్‌లో దాల్‌లేక్ సమీపంలో ఎయిర్ రైడ్ సైరెన్ మాక్ డ్రిల్స్‌ను మంగళవారంనాడు నిర్వహించారు. హైఅలర్ట్ పరిస్థితుల్లో స్థానిక అధికారులు, భద్రతా అధికారులను అప్రమత్తం చేయడానికి లౌడ్ సైరన్ డ్రిల్స్ జరిపారు. జమ్మూకశ్మీర్‌లోని పూంచ్, రాజౌరి జిల్లాలో భద్రతను మరింత ఎక్కువ చేశారు. కీలకమైన మార్గాల్లో వాహనాల తనిఖీలను మరింత కట్టుదిట్టం చేశారు.

## ఒకే ఒక్కడు.. 78 ఏళ్ల చరిత్రను తిరగరాశాడు..



**న్యూఢిల్లీ-నవభూమి:**సీనియర్ ఎన్టీఆర్ సూపర్ హిట్ సినిమా 'అడవి రాముడు'లో ఈ పాట ఉంటుంది. వేటూరి సుందర రామ్మూర్తి రాసిన ఈ పాట అక్షర సత్యం. ఏ రంగంలోనైనా సక్సెస్ సాధించాలంటే కష్టపడాల్సిందే. చెమట చిందాకుండా చరిత్ర రాయటమో.. తిరగరాటమో జరగదు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తున్నాడు ఓ 15 ఏళ్ల బాలుడు. ఆ బాలుడు 78 ఏళ్ల చరిత్రను మార్చేశాడు. కొత్త శకానికి నాంది పలికాడు. పేదరికాన్ని జయించి.. కష్టాన్ని నమ్ముకుని పదవ తరగతి పరీక్షలు రాసి పాసయ్యాడు. 'అయ్యో.. ఇందులో ఏముంది అంత గొప్ప' అనుకోకండి.మనకు ఎంతో సింపుల్‌గా అనిపిస్తున్న ఈ విషయం ఆ ప్రాంతం వారికి ఎంతో కష్టమైన పని. ఎంత కష్టం అంటే.. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి ఇప్పటి వరకు ఆ ప్రాంతం వారిలో టెన్త్ పాసైన వారు ఒక్కరూ లేరు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే.. ఉత్తర ప్రదేశ్, బరబంకి జిల్లా నిజామ్‌పూర్ గ్రామానికి చెందిన రామ్ కేవల్‌ది అత్యంత నిరుపేద కుటుంబం. ఇతడిదొక్కడిదే కాదు.. ఊరిలోని వారందరూ దాదాపు నిరుపేదలే. 300 మంది ఉండే ఆ గ్రామంలో చాలా మంది దళిత కులానికి చెందిన వారే.స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఇప్పటి వరకు ఈ గ్రామంలో పదవ తరగతి పాస్ అయినవారు లేరు. రామ్ కేవల్‌కు చదువంటే ఎంతో ఇష్టం. అందుకే పేదరికంతో పోరాడి మరీ తనకు ఇష్టమైన చదువును కొనసాగిస్తూ వచ్చాడు. పెళ్లిళ్లలో లైట్లు మోయడానికి వెళ్లేవాడు. అలా చేస్తే 200 నుంచి 300 రూపాయలు వచ్చేవి. రాత్రి ఇంటికి తిరిగి రాగానే సోలార్ లైటు కింద రెండు గంటలు చదివేవాడు. గ్రామంలోని కొంతమంది రామ్‌ను ఎగతాళి చేసేవారు. 'పది పాస్ కావటం నీ వల్ల కాదు' అని అనేవారు. అయినా రామ్ పట్టించుకోలేదు. చదువు మీద దృష్టిపెట్టాడు.గ్రామస్తుల అంచనాలను తలకిందులు చేస్తూ.. 78 ఏళ్ల చరిత్రను తిరగరాస్తూ రామ్ పదవ తరగతి పాస్ అయ్యాడు. ఈ విషయంపై జిల్లా మెజిస్ట్రేట్ శశాంక్ త్రిపాఠి సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం రామ్‌తో పాటు అతడి తల్లిదండ్రులకు కూడా సన్మానం చేశాడు. పై చదువులకు కావాల్సిన సాయం చేస్తానని భరోసా ఇచ్చాడు. పై చదువుల గురించి రామ్ మాట్లాడుతూ.. 'నేను ఇంజనీర్ కావాలనుకుంటున్నాను. అయితే, నేను పదవ తరగతి పాస్ అయ్యానన్న సంగతి ఇంకా నమ్మలేకపోతున్నాను. ఇది నిజం అని నమ్మడానికి కొంత టైం పడుతుంది' అని అన్నాడు.

## పహల్గాం ఉగ్రదాడి ప్రదేశంలో కలకలం.. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌తో అనుమానాస్పద వ్యక్తి..!

**శ్రీనగర్--నవభూమి:** పహల్గాం ఉగ్రదాడి యావత్ భారతదేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ప్రపంచ దేశాలు ఈ దాడిని తీవ్రంగా ఖండించాయి. ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు ఆధారాలు లభించడంతో రెండు దేశాల మధ్య పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. జమ్ముకశ్మీర్ లో భద్రతా బలగాలు భద్రతను కట్టుదిట్టం చేశాయి. దాడికి పాల్పడిన ముష్కరుల కోసం ముమ్మరంగా గాలింపులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఉగ్రదాడి జరిగిన ప్రాంతంలో మంగళవారం సాయంత్రం కలకలం చెలరేగింది.ఉగ్రదాడి జరిగిన బైసరన్ లోయ సమీపంలో ఓ వ్యక్తి బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించి అనుమానాస్పదంగా తచ్చాడుతుండటంతో భద్రతా బలగాలు అతడిని అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం అతడిని విచారించగా పొంతన లేని సమాధానాలు చెప్పాడు. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ఎక్కడి నుంచి వచ్చిందని అడిగితే కూడా సమాధానం చెప్పలేదు. దాంతో అతడిని పోలీసులకు అప్పగించారు. కాగా పహల్గాంలోని బైసరన్ లోయలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడికి పాల్పడ్డారు.ఈ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి పాల్పడింది తామేనని 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ప్రకటించుకుంది. ఇది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబాకు ఉగ్రవాద సంస్థకు అనుబంధ సంస్థ. అందుకే దీన్ని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్ర సంస్థగా ప్రకటించింది. ఈ క్రమంలో దాడికి తామే బాధ్యులమని ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించుకోవడం భారత్‌కు పాకిస్థాన్‌పై ఆగ్రహం తెప్పించింది. ఆ దేశాన్ని అన్ని వైపుల నుంచి దిగ్బంధించింది.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తి వివరాలు.. ఎవరెవరికి ఎన్ని వేల కోట్లు ఉన్నాయంటే?



**న్యూఢిల్లీ-నవభూమి:**న్యాయ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించే చర్యల్లో భాగంగా జడ్జీల వివరాలును.. భారత అత్యున్నత న్యాయస్థానం సోమవారం వెల్లడించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే మొత్తంగా సుప్రీం కోర్టులో 31 మంది న్యాయమూర్తులు ఉండగా.. వారిలో 21 మంది ఆస్తుల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. ఈ విషయం తెలిసినప్పటి నుంచి ప్రజలంతా ఎవరి ఆస్తులు ఎంతో తెలుసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుత సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, తదుపరి సీజేఐ జస్టిస్ గవాయ్‌లకు ఎంత మొత్తంలో ఆస్తులు ఉన్నాయో ప్రత్యేకంగా తెలుసుకుంటున్నారు. అలాంటి వారి కోసమే వీరి ఆస్తులు వివరాల గురించి అందిస్తున్నాం. ఇంకెందుకు ఆలస్యం ఓ లుక్కేయండి.

**ప్రస్తుత సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆస్తులు..**

సుప్రీం కోర్టులో మొత్తంగా 31 మంది న్యాయమూర్తులు ఉండగా.. కేవలం 21 మంది ఆస్తుల వివరాలను మాత్రమే న్యాయస్థానం అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది. వాటి ప్రకారం.. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నాకు రూ.55.75 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్, రూ.14,000 విలువైన షేర్లు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో రూ.1.06 కోట్లు, రూ.1.2 కోట్ల జనరల్ ప్రావిడెంట్ ఫండ్, రూ.29,625 ఎల్ఐసీ మనీ బ్యాక్ పాలసీ వార్షిక ప్రీమియంలు ఉన్నాయి. అలాగే స్థిరాస్తుల వద్దకు వస్తే దక్షిణ ఢిల్లీలో ఫ్లాట్, కాన్వెల్త్ గేమ్స్ విలేజ్‌లో 2,446 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఓ అపార్ట్‌మెంట్, హిమాచల్ ప్రదేశ్‌లోని డల్హౌసీలో ఇల్లు కూడా ఉంది. ఇక చరాస్తుల విషయానికి వస్తే 250 గ్రాముల బంగారం, 2 కిలోల వెండి, మారుతి స్విఫ్ట్ కారు ఉన్నాయి.

**తదుపరి సీజేఐ జస్టిస్ గవాయ్ ఆస్తులు..**

మే 15వ తేదీన నెక్స్ట్ సీజేఐగా బాధ్యతలు చేపట్టబోతున్న జస్టిస్ బి.ఆర్ గవాయ్‌కు బ్యాంకులో రూ.19.63 లక్షల నగదు, రూ.5.25 లక్షల విలువైన బంగారు ఆభరణాలు ఉన్నాయి. అలాగే మహారాష్ట్రలోని అమరావతిలో తన తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఇల్లు, ముంబయిలోని బాంద్రా, ఢిల్లీలోని డిఫెన్స్ కాలనీల్లో అపార్ట్‌మెంట్‌లు, వ్యవసాయ భూములు ఉన్నాయి. అంతేకాకుండా ఆయన సతీమణి వద్ద రూ.29.70 లక్షల విలువైన ఆభరణాలు, రూ.61,320 నగదు డిపాజిట్ ఉన్నాయి.

జస్టిస్ సూర్యకాంత్ ఆస్తులు..

జస్టిస్ గవాయ్ తర్వాత నవంబర్ 24వ తేదీన భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించబోతున్న జస్టిస్ సూర్యకాంత్‌కు చండీగఢ్‌లో ఒక ఇల్లు, పంచకులలో 13 ఎకరాల వ్యవసాయ భూమి, గురుగ్రామ్‌లో ఇంటి స్థలం, రూ.4.11 కోట్ల విలువైన స్థిర డిపాజిట్లు, 100 గ్రాముల విలువైన బంగారు ఆభరణాలు, మూడు లగ్జరీ వాచీలు ఉన్నాయి. ఇలా వీరివి మాత్రమే కాకుండా మరో 18 మంది జడ్జీల ఆస్తుల వివరాలు కూడా వెబ్‌సైట్‌లో ఉన్నాయి. కావాలంటే ఓసారి వెళ్లి చూసేయండి.అసలు ఈ ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు అందరికీ తెలిసేలా పెట్టడానికి చాలానే కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా ఇటీవలే జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ మొత్తంలో నగదు లభ్యం అయిదంటూ ఆరోపణలు రాగా.. న్యాయవ్యవస్థ విశ్వసనీయతపై అనుమాలు చెలరేగాయి. ఈక్రమంలోనే న్యాయమూర్తులు ఈ నిర్ణయం తీసుకోవడంతో.. ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గుజరాత్‌లో భీకర వర్షాలు



**న్యూఢిల్లీ-నవభూమి:** గుజరాత్ రాష్ట్రాన్ని వర్షాలు వణికిస్తున్నాయి. ముఖ్యంగా పెద్ద ఎత్తున వర్షం కురుస్తుండగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. బలమైన ఈదురు గాలులు వస్తుండగా.. చెట్లు, స్తంభాలు, పలు భవనాలు కుప్పకూలిపోయి. అలాగే ఉరుములు, మెరుపులు, పలుమార్లు పిడుగులు కూడా పడగా.. ప్రజలు సహా పలు జంతువులు కూడా ప్రాణాలు కోల్పోయాయి. ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాల వల్ల 14 మంది చనిపోగా.. 16 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. అలాగే మొత్తంగా 26 మూగ జీవాలు సైతం చనిపోయినట్లు వివరించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.గత 24 గంటలుగా గుజరాత్ రాష్ట్రాన్ని వర్షాలు ముంచెత్తుతు న్నాయి. రాష్ట్రంలో మొత్తంగా 253 తాలూకాలు ఉండగా.. 168 ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఖేడా, గాంధీ నగర్, మెహ్సానా, వడోదర వంటి జిల్లాల్లో 25 నుంచి 40 మిల్లీ మీటర్ల మధ్య వర్షపాతం నమోదు అయింది. వర్షంతో పాటు బలమైన ఈదురు గాలులు కూడా వీచాయి. ఫలితంగా పెద్ద ఎత్తున చెట్లు పడిపోయియి. హోర్డింగులూ విరిగిపోయాయి. శిథిలావస్థకు చేరిన అనేక ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఫలితంగా అహ్మదాబాద్, ఆనంద్, ఖేడా, దాహోద్, ఆరావళి, వడోదర జిల్లాలో సోమవారం ఒక్కరోజే 13 మంది చనిపోయారు.అలాగే ఆదివారం రోజు అహ్మదాబాద్‌లోని విరామ్ గామ్‌లో పిడుగుపాటుకు గురై మరకొందరు ప్రాణాలు విడిచారు. ఇందులో చెట్లు కూలడం వల్ల నలుగురు, హోర్డింగులు కింద పడి ఇద్దరు, విద్యుదాఘాతంలో ఇద్దరు, పిడుగుపాటుకు గురై ముగ్గురు, ఇళ్లు భాగాలు కూలిపోయిన ఘటనల్లో ముగ్గురు.. ఇలా ఇప్పటి వరకు మొత్తంగా 14 మంది చనిపోగా, 16 మంది గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. అయితే మృతుల్లో ఖేడా జిల్లాకు చెందిన వారే నలుగురు ఉండగా.. వడోదర జిల్లాలో ముగ్గురు, అహ్మదాబాద్, దాహోద్, ఆరావళి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. అలాగే ఆయా ప్రమాదాల వల్ల 26 మూగ జీవాలు సైతం చనిపోయినట్లు అధికారులు వివరించారు.ఇదిలా ఉండగా.. మరకొన్ని రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉందని గుజరాత్ వాతావరణ కేంద్రం తెలిపింది. ముఖ్యంగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉండడతో.. ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని.. ఒకవేళ వర్షం పడుతుంటే ఎక్కడా చెట్ల కింద నిల్చోకుండా త్వరగా ఇళ్లకు చేరాలని సూచిస్తున్నారు. చెట్లకింద ఉండడం వల్ల పిడుగులు పడి.. ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

## భారత్ పోరాటానికి అన్ని విధాలుగా అండగా అగ్రరాజ్యం



**శ్రీనగర్--నవభూమి:**పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్%-%పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదులకు అడ్డాగా ఉన్న పాకిస్తాన్‌కు అన్ని రకాలుగా భారత్ చుక్కలు చూపిస్తోంది. ఇక ఉగ్రవాద స్థావరాలు, ఉగ్రవాదులను సమూలంగా ఏరివేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇక ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు.. భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయంగా మద్దతు పెరుగుతోంది. తాజాగా అమెరికా కీలక ప్రకటన వెలువరించింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేస్తున్న పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు అందిస్తామని తెలిపింది. ఈ మేరకు అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ మైక్ జాన్సన్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఉగ్రవాదంపై భారత్ తీసుకునే కఠిన చర్యలకు అమెరికా అండగా నిలుస్తుందని మైక్ జాన్సన్ పేర్కొన్నారు. ఈ పోరాటంలో భారత్ బలంగా నిలవాలని.. అందుకు కావాల్సిన శక్తివనరులు, సహకారాన్ని అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. భారత్‌తో సంబంధానికి అమెరికా ఎంత ప్రాధాన్యం ఇస్తుందో ట్రంప్ ప్రభుత్వానికి తెలిసిందని తెలిపారు. రెండు దేశాల మధ్య సంబంధాల్లో ఇది కూడా ఒక భాగమేనని అన్నారు. ఉగ్రవాదం నుంచి ఎదురయ్యే పరిణామాలు ఎలా ఉంటాయో తమకు తెలుసని మైక్ జాన్సన్ వెల్లడించారు.

ఇక ఇప్పటికే పహల్గామ్ ఉగ్రదాడిని అమెరికా తీవ్రంగా ఖండించింది. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఈ ఉగ్రదాడి తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఇంతటి మారణహోమానికి పాల్పడినవారికి తగిన శిక్ష పడేలా అన్ని రకాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో ఉగ్రవాదంపై పోరులో భారత్, అమెరికా దేశాలు కలిసి పనిచేస్తాయని ట్రంప్ స్పష్టం చేశారు.

ఇక పహల్గామ్ ఉగ్రదాడిపై ఇప్పటికే తీవ్రంగా స్పందించిన ప్రధాని మోదీ.. ఈ మారణహోమం సృష్టించిన వారిని ఎవరూ ఊహించనంత కఠినంగా శిక్షిస్తామని తీవ్ర హెచ్చరికలు చేశారు. మరోవైపు.. భద్రతా పరంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాలకు హైఅలర్ట్ విధించి.. వైమానిక దాడుల హెచ్చరిక సైరన్లు, ప్రజల భద్రతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఇప్పటికే కేంద్ర హోంశాఖ ఆదేశించింది.

## ఐరాస సమావేశంపై శశిథరూర్ కీలక వ్యాఖ్యలు



**తిరువనంతపురం-నవభూమి:** భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు, పహల్గాం ఉగ్రదాడి ఘటనపై చర్చించేందుకు సోమవారం రాత్రి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సభ్యులు సమావేశం కావడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, యూఎన్ మాజీ దౌత్యవేత్త శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇదంతా మామూలేనని, సమావేశం వల్ల ప్రత్యేకంగా జరిగేది ఏమీ ఉండకపోవచ్చని ఆయన అంచనా వేశారు. ఇదంతా "విచారకరమైన వాస్తవం" అంటూ వ్యాఖ్యానించారు."నేను చాలా కచ్చితంగా ఒక విషయం చెప్పగలను, పాకిస్థాన్‌ను విమర్శిస్తూ కౌన్సిల్ ఎలాంటి తీర్మానం చేయదు. ఎందుకంటే చైనా దానిని వీటో చేస్తుంది. అలాగే మనను (భారత్) విమర్శిస్తూ కూడా తీర్మానం చేయరు. ఎందుకంటే దానినికూడా చేలా దేశాలు అడ్డుకుంటాయి. వీటో కూడా చేయొచ్చు. శాంతి కోసం పిలుపునివ్వడం, ఉగ్రవాదం పట్ల ఆందోళన వ్యక్తం చేయడం వంటి మాటలే ఉంటాయి. అందుకు మించి ఏమీ జరుగుతుందని నేను అనుకోవడం లేదు. ఇదంతా విచారకరమైని వాస్తవం" అని శశిథరూర్ చెప్పారు.సహజంగానే ఇలాంటి పరిస్థితుల్లో తమకు అడ్వాంటేజ్ ఉంటుందని పాక్ అనుకుంటుందని, అయితే సభ్యదేశాలు పాక్‌ను కఠిన ప్రశ్నలు వేస్తాయని, ముఖ్యంగా పహల్గాం ఘటనను తామే బాధ్యులమని తొలుత లష్కరే తొయిబా ప్రకటించడం గురించి నిలదీయాలని మన అంచనాగా ఉంటుందని శశిథరూర్ అన్నారు. కాగా, ఐరాసా భదత్రా మండలి క్లోజ్డ్‌డోర్ సమావేశానికి సంబంధించి ఇటు భద్రతా మండలి నుంచి కానీ, ఇండియా నుంచి కానీ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## అమెరికాలో జనాభా పరంగా నెం.2లో భారతీయులు

**న్యూయార్కు-నవభూమి:** అమెరికాలో ఉంటున్న ఆసియా దేశాల వారిలో భారతీయులు సంఖ్యా పరంగా నెం.2కు చేరుకున్నారు. జనాభాలో చైనీయులు టాప్‌లో ఉండగా అంతర్జాతీయ విద్యార్థుల్లో మాత్రం భారతీయ స్టూడెంట్స్ జనాభానే అత్యధికం.అమెరికాలో ఉంటున్న ఆసియా దేశాల వారిలో భారతీయులు సంఖ్యా పరంగా రెండవ స్థానంలో నిలిచారు. ప్రస్తుతం చైనా తరువాతి స్థానంలో ఉన్న భారతీయుల జనాభా 5.2 మిలియన్లు. ప్యూ రీసెర్చ్ సంస్థ నివేదిక ప్రకారం 2000లో భారతీయుల సంఖ్య 1.8 మిలియన్లు కాగా 2023 నాటికి 174 శాతం మేర పెరిగి 4.9 మిలియన్లకు చేరుకుంది. ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న భారత సంతతి వారిలో 66 శాతం మంది స్వదేశం నుంచి వలసెళ్లిన వారే. 2000లో వలసొచ్చిన భారతీయుల వాటా 73 శాతం ఉండేది. అయితే, సంఖ్య పరంగా మాత్రం వలసొచ్చిన భారతీయుల సంఖ్య 3.2 మిలియన్లకు చేరుకుంది. అక్కడి భారతీయుల్లో దాదాపు 60 శాతం మంది పదేళ్లుగా నివసిస్తున్నారు. 51 శాతం మందికి అమెరికా పౌరసత్వం లభించింది.అమెరికాలోని అంతర్జాతీయ విద్యా ర్థుల్లో భారతీయులు సంఖ్యాపరంగా టాప్‌లో ఉన్నారు. 2023-24 లో చైనీయులను దాటి మొదటి స్థానానికి చేరుకున్నారు. ఈ ఏడాదిలో మొత్తం 331602 మంది భారతీయులు అమె రికాలో ఉన్నత విద్యను అభ్యసించారు. అమెరికాలో ఐదేళ్లకు పైబడిన భారతీయుల్లో 84 శాతం మంది ఇంగ్లిష్‌లో మంచి ప్రావీణ్యం సంపాదించారు. ఇతర ఆసియా దేశాల వారితో పోలిస్తే ఇది అత్యధికం. ఇక భారతీయులుఅత్యధికంగా మాట్లాడే భాషల్లో హిందీ,

## యుద్ధానికి సిద్ధమా.. తర్వాత పరిస్థితి ఏమిటి



**న్యూఢిల్లీ-నవభూమి:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఈ రెండు దేశాల మధ్య యుద్ధం తప్పదనే వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైతే గెలుపు ఓటములు అనేవి తర్వాత సంగతి.. ముందుగా యుద్ధం చేయాలంటే భారీగా నిధులు కలిగి ఉండాలి. అది కూడా బిలియన్లు, ట్రిలియన్లలో నగదు ఉండాలి. మరి భారత్, పాకిస్థాన్ దేశాలకు అంత భారీగా నిధులు ఉన్నాయా? అదీకాక యుద్ధాల వల్ల భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సైతం సంభవిస్తుంది. అలాగే భారీగా ఆయుధ సంపత్తి సైతం కలిగి ఉండి తీరాలన్నది సుస్పష్టం. అంతేకాదు.. ఈ యుద్ధం తర్వాత ఏ దేశమైనా మళ్లీ తిరిగి కోలుకోవాలంటే చాలా ఏళ్లు పడుతుంది. అది కూడా అంత ఆషామాషీ వ్యవహారం కాదన్న సంగతి అందరికీ తెలిసిందే.

**యుద్ధం ప్రారంభమే కాకూడదు..**

ఇక యుద్ధం అనేది ప్రారంభమే కాకూడదు. ఓ వేళ ప్రారంభమైతే.. దానిని ఆపే శక్తి ఆ యుద్ధాన్ని ప్రారంభించిన ఆ దేశాల చేతుల్లో ఉండదన్న విషయం కూడా విధితమే. అందుకు గత చరిత్రలోనే కాదు.. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ల మధ్య జరుగుతోన్న యుద్ధాన్ని పరిశీలిస్తే పరిస్థితులు ఇట్టే బోధపడతాయి. దాదాపు 1990లో ఓ సంస్థ సర్వే ప్రకారం పాకిస్థాన్ తో సుమారు 1000 గంటలపాటు భారత్ యుద్ధం చేస్తే.. అందుకు రూ. 27 వేల కోట్ల ఖర్చవుతుందని ఓ అంచనా. దాదాపు 4 దశాబ్దాల క్రితం జరిగిన తర్వాత ఈ సర్వేను పరిశీలిస్తే.. ప్రస్తుతం ఇదే సమయంలో పాక్ తో యుద్ధానికి దిగితే భారత్ కు అయ్యే ఖర్చు విలువ దాదాపు కొన్ని వందల రెట్లు పెరిగే అవకాశముంది. నాడు యుద్ధ ఖర్చు వేల కోట్లలో ఉంటే.. నేడు అది లక్షల కోట్లలోకి ఎగబాకిందన్నది సుస్పష్టం. అలాగే పాకిస్థాన్ కు సైతం దాదాపుగా ఇదే రీతిలో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కానుంది.

**ఆ రంగానికే భారీగా నిధులు..**

అలాగే ప్రతి ఏటా బడ్జెట్ కేటాయింపుల్లో రక్షణ రంగానికి భారీగా కేంద్రం నిధులు కేటాయిస్తుందన్న సంగతి అందరికీ తెలిసిందే. గతేడాది అంటే.. 2024-25 మధ్య రక్షణ రంగానికి రూ. 6.21 లక్షల కోట్లు కేటాయించింది. ఒకవేళ యుద్ధం జరిగితే మాత్రం ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుదన్నది ఎవరు కాదనలేని సత్యం. ఇక భారత్ లో విదేశీ మారక నిల్వలు సైతం రూ.681.15 బిలియన్ డాలర్లు ఉన్నాయి. ఇవి కూడా యుద్ధ అగ్ని గుండంలో సమిధి కాక తప్పదనే వాదన కూడా వినిపిస్తోంది.

**ఒక వేళ యుద్ధం జరిగితే మాత్రం..**

ఈ యుద్ధం కారణంగా రెండు దేశాల్లోని దాదాపు అన్ని రంగాలపై పన్నులు విధించే అవకాశముంది. ఇది సామాన్యుడిపై సైతం భారం పడే అవకాశముంది. ఇది ప్రపంచ మార్కెట్ లో భారత్ తయారు చేసే ఉత్పత్తులపై పడే అవకాశం ఉంది. ఇప్పటికే భారత్ లో జీఎస్టీ పేరిట ప్రతి దానిపై పన్ను పోటు తప్పడం లేదు. ఇక యుద్ధం జరిగితే మాత్రం పన్ను పోటు అలా ఇలా కాదు.. ఓ రేంజ్ లో ఉంటేందనే వాదన ఉంది. అలాగే సబ్సిడీ మీద ప్రభుత్వం పలు పథకాలను అందిస్తోంది. వీటికి సైతం దాదాపుగా కోత పడే అవకాశముంది. అలాగే రుణాల కోసం అంతర్జాతీయ ద్రవ్య నిధుతోపాటు ప్రపంచ బ్యాంకుల ముందు ఈ దేశాలు మోకరిల్లే పరిస్థితి ఏర్పడుతోంది.

**వార్ ట్యాక్స్ అంటే..**

యుద్ధం అంటేనే విపత్కర పరిస్థితుల్లో చోటు చేసుకుంటుంది. సాధారణ సమయంలో ప్రజలపై పన్నులను ప్రభుత్వం విధిస్తోంది. కానీ యుద్ధం జరిగితే మరిన్ని నిధులు ప్రభుత్వానికి అత్యవసరమవుతాయి. అలాంటి వేళ.. వార్ ట్యాక్స్‌ను ప్రభుత్వం విధిస్తుంది. అది కూడా ఎందుకంటే.. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే.. సైనికులు కోసం.. యుద్ధ సామాగ్రి కోసం, వారికి ఆహారం అందించడం కోసం, సైనికులను తరలించేందుకు తదితర అంశాలు చాలా ఖర్చుతో కూడిన వ్యవహారం. అందుకు భారీగా నిధులు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వార్ ట్యాక్స్ విధించే అవకాశముంది.

**ఇప్పటికే పరిస్థితి దారుణం..**

ఇప్పటికే భారత్, పాకిస్థాన్ ల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇరుదేశాలూ పలు ఆంక్షలు విధించుకున్నాయి. అందులో భాగంగా ఇరు దేశాలు తమ గగనతలంలో ప్రత్యర్థి దేశాల విమాన రాకపోకలపై నిషేధం విధించుకున్నాయి. ఈ కారణంగా భారత్ నుంచి యూరప్, బ్రిటన్, ఉత్తర అమెరికా దేశాలకు వెళ్లే విమానాలు.. పాక్ గగన తలం నుంచి కాకుండా.. మరో మార్గం ద్వారా పయనిస్తున్నాయి. ఈ విధంగా నిషేధం విధించిన కొద్ది రోజులకే ఇరు దేశాల విమానయాన సంస్థలకు బిలియన్ల డాలర్ల మేర నష్టం వాటిల్లిన సంగతి అందరికీ తెలిసిందే. ఆయా విమానాల దూరాభారం పెరగడం, అధిక సమయం ప్రయాణించడంతోపాటు విమానయాన సంస్థలకు అదనపు సిబ్బందిని ఉద్యోగాల్లోకి తీసుకోవాల్సి ఉంది. తద్వారా ఏడాదికి రూ. 6 వందల మిలియన్ల మేర ఖర్చవుతోందని అంచనా వేస్తున్నారు.

**ఒక్కటి కాదు.. అన్ని రంగాలకు దెబ్బే..**

మరోవైపు గతంలో పాక్ తో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. ఈ సింధు జలాలతోపాటు దాని ఉపనదుల నీటిని సైతం పాక్ లో పంటల సాగుకు వినియోగిస్తారు. ఈ నీరు ఆ దేశానికి వెళ్లక పోవడంతో.. ఆ దేశంలో పంట భూములు ఏడారిగా మారే అవకాశముంది. యుద్ధం జరిగితే.. అది కాశ్మీర్ పర్యటకంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

12 | హైదరాబాద్ | బుధవారం | 07। మే ।2025




## ఫ్యామిలీస్‌తో ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్.. తెగ నవ్వించేస్తున్న జూనియర్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ , స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ మూవీ డ్రాగన్ అనే టైటిల్‌తో ప్రచారంలో ఉంది. ఇప్పటి వరకు ప్రశాంత్ నీల్ తీసిన సినిమాలు బాక్సాఫీస్‌ని షేక్ చేయడం మనం చూశాం. చివరిగా సలార్‌తో బిగ్గెస్ట్ హిట్ కొట్టిన ప్రశాంత్ నీల్ ఇప్పుడు ఎన్టీఆర్‌తో క్రేజీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ మూవీ బాక్సాఫీస్‌ని షేక్ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. ఇటీవలే ఎన్టీఆర్ షూటింగ్ లో జాయిన్ అయినట్టు తెలుస్తుండగా, ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఎన్టీఆర్ ఫ్యాన్స్ మాస్ పల్స్‌కు తగ్గట్టుగా భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు తెలుస్తుంది.కర్ణాటకలో ఎన్టీఆర్‌పై కీలక యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కాస్త గ్యాప్ దొరికిన కూడా ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ఫ్యామిలీ సరదాగా ఎంజాయ్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలని ప్రశాంత్ నీల్ తన ఇన్ స్టా అకౌంట్‌లో షేర్ చేయగా వైరల్ అవుతున్నాయి. 'డ్రాగన్ మూవీ షూటింగ్ బ్రేక్ టైంలో వీరు సందడి చేసినట్టు తెలుస్తుంది. ఎన్టీఆర్, నీల్ వారి ఫ్యామిలీస్‌తో ఉన్న ఫోటోలను చూసి ఫ్యాన్స్, నెటిజన్లు ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఎప్పుడు సరదాగా ఉండే ఎన్టీఆర్ ఏదో జోక్ వేసినట్టు తెలుస్తుంది. ఆ జోక్‌కి ప్రతి ఒక్కరు తెగ నవ్వేస్తున్నారు.'డ్రాగన్' మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్, టీ సిరీస్ ఫిలిమ్స్ (గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్) సమర్పణలో మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎర్నేని, రవిశంకర్.వై నిర్మిస్తున్నారు. చిత్రంలో కథానాయికగా సప్త సాగరాలు దాటి ఫేమ్ రుక్మిణి వసంత్ నటిస్తున్నారు.



## 'పెద్ది'లో శ్రీలీల ఐటెమ్ సాంగ్?



పాత సినిమాలల్లో ఐటెం సాంగ్స్ చేసేందుకు ప్రత్యేకంగా నటీమణులు ఉండేవారు. జ్యోతిలక్ష్మి, జయమాలిని, అనురాధ, సిల్క్‌స్మిత, ఆల్ఫాన్సా.. ఇలా ఎంతోమంది ఐటెం గర్ల్స్ తెలుగు సినీ ప్రేక్షకుల్ని తమ అందచందాలు, డ్యాన్సులతో అలరించారు. ఆ తర్వాత బాలీవుడ్ తారలు, ఫారిన్ అమ్మాయిలతోనూ కొన్ని సాంగ్స్ చేయించారు. అయితే కాలం మారడంతో ట్రెండ్ కూడా మారిపోయింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్లు కూడా ఐటెం సాంగ్స్‌కి సై అంటున్నారు. ప్రేక్షకుల టేస్ట్‌కి అనుగుణంగా దర్శక నిర్మాతలు కూడా వారికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'పుష్ప' మూవీలో ఊ అంటావా మావ.. ఊ ఊ అంటావా మావా.. అంటూ సమంత అల్లు అర్జున్‌తో చిందులేస్తే జనాలు ఎగబడి చూశారు. అప్పటివరకు హోమ్లీ పాత్రలు, గ్లామర్ రోల్స్ చేసే సమంత ఐటెం సాంగ్ చేస్తుందంటే జనాలు నోరెళ్లబెట్టారు. తీరా సాంగ్‌లో దుమ్ములేపి ఆ చిత్ర విజయంలో కీరోల్ ప్లే చేసింది. ఇక 'పుష్ప 2'లో కిస్సిక్ అంటూ శ్రీలీల కూడా సందడి చేసింది. అయితే సమంత చూపించిన గ్రేస్ అండ్ హాట్ నెస్‌లో సగం కూడా శ్రీలీల మ్యాచ్ చేయలేకపోయిందని చాలామంది పెదవి విరిచారు.హీరోయిన్లతో ఐటెం సాంగ్స్ చేసే ట్రెండ్‌కి మంచి రెస్పాన్స్ వస్తుండటంతో మేకర్స్ దానిపై ఫోకస్ పెట్టారు. రామ్‌చరణ్, సానా బుచ్చిబాబు కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'పెద్ది'లోనూ మంచి ఐటెం సాంగ్ ఉందట. దీనికోసం మేకర్స్ శ్రీలీలని తీసుకున్నట్లు తెలుస్తోంది. 'పుష్ప 2'లో నిరాశ పరిచినా ఈ మూవీలో తన గ్రేస్, హాట్‌నెస్‌తో రెచ్చిపోవాలని శ్రీలీల ఫిక్స్ అయిందట. అటు రామ్‌చరణ్ మంచి డ్యాన్సర్ కావడంతో ఆ విషయంలో తనకి పోటీ ఇచ్చేందుకు తెగ కష్టపడుతోందట. ఏఆర్ రెహమాన్ కంపోజ్ చేసిన ఫుల్ ఎనర్జిటిక్ మాస్ పాట ప్రేక్షకులకి పూనకాలు తెప్పించేలా ఉంటుందని అంటున్నారు. శ్రీలీల కూడా మంచి డ్యాన్సర్ కావడంతో ఇద్దరి స్టెప్పులతో థియేటర్లు దద్దరిల్లడం ఖాయమని అంటున్నారు. అయితే దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.'గేమ్ ఛేంజర్' నిరాశపరచడంతో 'పెద్ది'పై రామ్‌చరణ్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. రంగస్థలం తరహాలో రా అండ్ రస్టిక్ లుక్‌లో అదరగొట్టేస్తున్నాడు. ఇటీవల వదిలిన గ్లింప్స్‌లో ఆయన లుక్, పర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంది. చివర్లో చెర్రీ కొట్టే క్రికెట్ షాట్ అయితే నెక్స్ట్ లెవల్. దీంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. మరోవైపు శ్రీలీల నటించిన 'రాబిన్‌హుడ్' మూవీ ఇటీవలే విడుదలైన డిజాస్టర్‌గా నిలిచింది. ప్రస్తుతం ఆమె రవితేజతో 'మాస్ జాతర'లో నటిస్తోంది. ఈ మూవీ త్వరలోనే రిలీజ్ కానుంది. ఇక బాలీవుడ్‌లోనూ వరుస ఆఫర్లు దక్కించుకుంటూ దూకుడు మీదుంది ఈ డాక్టరమ్మ.

## అప్పుడు భార్య, ఇప్పుడు చెల్లి?



పటాస్'తో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చి వరుస హిట్లతో దూసుకుపోతున్న అనిల్ రావిపూడి. గతేడాది నందమూరి బాలకృష్ణతో 'భగవంత్ కేసరి' తీసి హిట్టు కొట్టిన అనిల్.. రీసెంట్‌గా వెంకటేష్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం'తో ఇండస్ట్రీ హిట్ కొట్టాడు. ఏకంగా రూ.300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం నిర్మాత దిల్ రాజుకు కాసుల వర్షం కురిపించింది. వరుసగా సీనియర్ హీరోలతో మూవీస్ చేస్తోన్న ఆయన ఇటీవలే మెగాస్టార్ చిరంజీవితో ప్రాజెక్ట్ మొదలుపెట్టారు. షైన్ స్క్రీన్ సాహు గారపాటి నిర్మించనున్న ఈ సినిమా నిర్మాణంలో మెగా డాటర్ సుస్మిత కొణిదెలకు చెందిన గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ కూడా భాగం పంచుకోనుంది. భీమ్స్ సిసిరీలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ప్రారంభ కార్యక్రమాలు పూర్తికాగా.. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.వచ్చే సంక్రాంతి పండక్కి ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలన్న ఆలోచనలో ఉన్న అనిల్ రావిపూడి శరవేగంగా షూటింగ్ చేసేలా పక్కా ప్లాన్ వేసుకుంటున్నాడట. మే నెలలో హైదరాబాద్‌లో ఫస్ట్ షెడ్యూల్ మొదలుకానున్నట్లు తెలుస్తోంది. వినోద ప్రధానంగా సాగే ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవికి జోడీగా ఇద్దరు హీరోయిన్లు నటించనున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ సినిమా క్యాస్టింగ్‌కి సంబంధించి రోజుకొక వార్త బయటికి వస్తోంది. విలన్‌గా యంగ్ హీరో కార్తికేయను సెలక్ట్ చేసినట్లు వార్తలు రాగా దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు ఇందులో ఇద్దరు హీరోయిన్లు ఉంటారని తెలుస్తోంది. చిరుకు చెల్లెలి పాత్రకు కూడా చాలా ప్రాధాన్యత ఉంటుందని.. దానికోసం ఓ సీనియర్ హీరోయిన్‌ని తీసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ క్యారెక్టర్ కోసం ముందుగా నయనతారని సంప్రదించారట. నయనతార చిరుతో గతంలో 'సైరా'లో భార్యగా నటించగా.. 'గాడ్ ఫాదర్'లో సోదరిగా నటించిన సంగతి తెలిసిందే. అయితే ఆమె ఎక్కువ రెమ్యునరేషన్ అడగడంతో వద్దనుకున్నారట. తాజాగా లైన్లోకి జ్యోతిక వచ్చినట్లు తెలుస్తోంది. చిరంజీవి కెరీర్లోనే వన్ ఆఫ్ ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన 'ఠాగూర్'లో జ్యోతిక ఆయనకు భార్యగా నటించిన సంగతి తెలిసిందే. వీరిద్దరి జోడీకి అప్పట్లో ప్రేక్షకులు మంచి మార్కులే వేశారు. మళ్లీ ఇన్నాళ్లకు ఆమె చిరంజీవికి చెల్లెలిగా నటించనుందని ప్రచారం జరుగుతోంది.ఈ మూవీలో చిరంజీవి చెల్లెలి క్యారెక్టర్ చాలా ఎనర్జిటిక్‌గా, ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. అందువల్లే ఈ పాత్రకి జ్యోతిక పర్‌ఫెక్ట్‌గా సూట్ అవుతుందని అనిల్ రావిపూడి అనుకంటున్నాడట. అయితే ఈ వార్త నిజమో కాదో ఇంకా తెలియలేదు. దీనిపై యూనిట్ క్లారిటీ ఇస్తే గానీ రూమర్స్ ఆగేలా లేవు. ఇటీవల జోరు పెంచిన జ్యోతిక తమిళంతో పాటు హిందీ చిత్రాల్లోనూ, వెబ్ సిరీస్‌ల్లోనూ నటిస్తూ బిజీగా మారిపోయింది. దీంతో ఒకవేళ అనిల్ రావిపూడి అడిగినా ఆమె చిరంజీవికి చెల్లిగా చేస్తుందా? లేదా? అన్నది సస్పెన్స్‌గా మారింది.మరోవైపు జ్యోతిక సిస్టర్స్ అయిన రోషిణి, నగ్మా సరసన కూడా చిరంజీవి హీరోగా నటించిన సంగతి తెలిసిందే. జ్యోతికతో 'ఠాగూర్', రోషిణితో 'మాస్టర్' సినిమాల్లో నటించిన చిరంజీవి నగ్మాతో ఘరానా మొగుడు, రిక్షావోడు, ముగ్గురు మొనగాళ్లు సినిమాల్లో నటించారు

## మెట్ గాలాలో మెరిసిన బీటౌన్ తారలు.. డిఫరెంట్ లుక్‌లో షారుఖ్..



మెట్ గాలా ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్యాషన్ ఈవెంట్లలో ఒకటి. న్యూయార్క్ నగరంలోని మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్ లో ఏటా మే తొలి సోమవారం ఈ వేడుకను నిర్వహిస్తుంటారు. భారత్ సహా ప్రపంచం నలుమూలల నుంచి బాగా పేరున్న అతికొద్దిమంది సెలబ్రిటీలు మాత్రమే ఈ గాలాకు హాజరై సందడి చేస్తుంటారు. ఈ ఏడాది కూడా మెట్‌గాలా గ్రాండ్‌గా ప్రారంభమైంది.ఈ ఏడాది మెట్‌గాలాలో బాలీవుడ్ స్టార్ నటులు షారుఖ్ ఖాన్ కియారా అద్వాణీ , ప్రియాంక చోప్రా, నిక్‌జొనాస్, సింగర్ దిల్జిత్ దోసాంజ్, నటాషా పూనావాలాతోపాటు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ చిన్న కుమార్తె ఇషా అంబానీ తదితరులు రెడ్ కార్పెట్‌పై సందడి చేశారు. 'సూపర్‌ఫైన్: టైలరింగ్ బ్లాక్ స్టైల్' థీమ్‌లో విభిన్న ఫ్యాషన్ దుస్తుల్లో మెరిసిపోయారు. ముఖ్యంగా బాద్‌షా డిఫరెంట్ లుక్‌లో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## తల్లిదండ్రులు కాబోతున్న వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి.!



మెగా హీరో వరుణ్ తేజ్ తండ్రి కాబోతున్నారు. ఆయన భార్య, నటి లావణ్య త్రిపాఠి గర్భవతి అని త్వరలోనే తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు ఈ దంపతులు ఇన్‌స్టా వేదికగా అధికారికంగా ప్రకటించారు. "జీవితంలోనే అత్యంత అందమైన పాత్రలోకి అడుగుపెట్టబోతున్నాం త్వరలో రాబోతోంది" అంటూ చేతులు పట్టుకుని ఉన్న ఒక అందమైన ఫోటోను, రెండు చిన్న వైట్ బూట్ల ఫోటోను వారు తమ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫోటో వైరల్‌గా మారింది.వరుణ్ తేజ్ మరియు లావణ్య త్రిపాఠి 2023 నవంబర్‌లో ఇటలీలో వివాహం చేసుకున్నారు. వారి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఇప్పుడు వారు తమ మొదటి బిడ్డను స్వాగతించడానికి సిద్ధమవుతున్నారు. ఈ శుభవార్తతో మెగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.



## సింహం-చిరు మధ్య దసరా వార్!



నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తోన్న అఖండ 2 శివతాండవం దసరా సందర్భంగా రిలీజ్ చేస్తామని ముందే ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రారంభోత్సవ సమయంలోనే రిలీజ్ సంగతి రివీల్ చేసారు. దీంతో దసరా రిలీజ్ లో ఇదే పెద్ద సినిమాగా ఇంత వరకూ హైలైట్ అయింది. అయితే ఇప్పుడీ బరిలోకి మెగాస్టార్ చిరంజీవి కూడా దిగుతున్నట్లు సమాచారం. ఆయన కథానాయకుడిగా విశ్వంభర తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. చిత్రీకరణ పూర్తి చేసుకున్న చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇప్పటికే రిలీజ్ అవ్వాల్సిన సినిమా సీజీ ఆలస్యం కారణంగా డిలే అవుతుంది. ఏప్రిల్ రిలీజ్ అనుకున్నారు కానీ సాధ్యపడలేదు. దీంతో జూన్ తర్వాత ఎప్పుడైనా ఉండే అవకాశం ఉందని కొత్త ప్రచారం మొదలైంది. అయితే మేకర్స్ మాత్రం దసరా సీజన్ అయితే బాగుంటుందని ఆ తేదీని పరిశీలిస్తున్నట్లు సమాచారం. దసరాకి అయితే కావాల్సిన సమయం కూడా ఉంటుందని కూల్ గా సీజీ పూర్తి చేయొచ్చని భావిస్తున్నారుట. ఈ నేపథ్యంలో విశ్వంభర దసరా రేసులోకి వస్తోంది. అదే జరిగితే చిరు-బాలయ్య మధ్య మళ్లీ బిగ్ వార్ తప్పదు. వీళ్లిద్దరు సినిమాలు రిలీజ్ అయితే వాతావరణం ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. ఇండి యా-పాకిస్తాన్ యుద్ధం తరహాలోనే సన్నివేశాలు నెలకొం టాయి. మా హీరో గొప్ప అంటే మా హీరో అంటూ పెద్ద సమరమే జరుగుతుంది. ఎక్కువగా ఈ నయా స్టార్లు ఇద్దరు సంక్రాంతికి క్లాష్ అవుతుంటారు. దసరాకి క్లాష్ అవ్వడం అన్నది చాలా రేర్. కానీ ఈ దసరాకి మాత్రం తప్పేలా లేదు. దీంతో బాలయ్య మరింత సీరియస్ గా వార్ లో కి దిగుతారు. ఎట్టి పరిస్థితుల్లో అదే సీజన్‌లో తన సినిమా రిలీజ్ అవ్వాలని...వెనక్కి తగ్గేది లేదంటారు. ఇప్పటికే ఇండస్ట్రీకి వచ్చి సిల్వర్ జూబ్లీ పూర్తి చేసిన తొలి నటుడిగా ప్రొజెక్ట్ అవుతోన్న సంగతి తెలిసిందే.

## ఏంటి.. ఈ హీరోయిన్ ఫేస్ ఇలా అయిపోయింది..



బాలీవుడ్ చిన్నది ఆదా శర్మ అందానికి ఫిదా కాని వారు లేరంటే అతిశయోక్తి కాదు. క్యూట్ లుక్స్‌తో ఎప్పుడు ఆకట్టుకుంటూ ఉండే ఈ భామ నటనతోను మంచి మార్కులు సంపాదించింది. అయితే ఇప్పటి వరకు ఆదా శర్మకి స్టార్ స్టేటస్ దక్కలేదు. 1920 అనే హారర్ మూవీతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ , అక్కడ అనేక చిత్రాలు చేసింది. అనంతరం తెలుగులోకి హార్ట్ ఎటాక్ చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది. ఈ చిత్రం అంత పెద్ద హిట్ కాకపోయిన ఆదా నటనకి మంచి మార్కులు పడ్డాయి. ఇక ఆ తర్వాత పలు సినిమా అవకాశాలు దక్కించుకుంది. కోలీవుడ్, టాలీవుడ్, బాలీవుడ్ ఎక్కడ ఆఫర్ వచ్చినా వచ్చిన ప్రతి ఛాన్స్ మిస్ చేసుకోకుండా దూసుకుపోతుంది.అయితే ఆదాకి మంచి పేరు తెచ్చిన చిత్రం కేరళ స్టోరీ .కేరళలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ చిత్రంతో దేశమంతటా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంది. ఇందులో ఆదా నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు.ఆదా తెలుగులోను వైవిధ్యమైన సినిమాలు చేసింది. సన్ ఆఫ్ సత్యమూర్తి, సుబ్రమణ్యం ఫర్ సేల్, గరం, క్షణం , కల్కి తదితర సినిమాల్లో హీరోయిన్ గా, సెకెండ్ ఫీమెల్ లీడ్ రోల్స్ చేసి అలరించింది. ఇక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఆదాశర్మ ఎప్పటికప్పుడు తన క్యూట్ పిక్స్ షేర్ చేస్తూ అలరిస్తూ ఉండేది.తాజాగా ఆదా గాయాలతో కూడిన పిక్స్ షేర్ చేసింది. ఇది చూసిన నెటిజన్స్ అవాక్కవుతున్నారు.

## ప్లేఆఫ్ రేసు నుంచి సన్‌రైజర్స్ అవుట్..!



**న్యూదిల్లీ-నవభూమి:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ చివరి దశకు చేరుతున్నది. ఇప్పటికీ ఏయే జట్లు ప్లేఆఫ్‌కు చేరుతాయన్న క్లారిటీ లేదు. ప్రస్తుతం ఆర్‌సీబీ, పంజాబ్ కింగ్స్, ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లకు ప్లేఆఫ్ అవకాశాలున్నాయి. ఇప్పటికే చెన్నై, రాజస్థాన్ జట్లు ప్లేఆఫ్ నుంచి నిష్క్రమించాయి. సోమవారం జరిగిన మ్యాచ్‌తో హైదరాబాద్ జట్టు సైతం ప్లేఆఫ్ రేసు నుంచి తప్పుకుంది. సోమవారం సన్‌రైజర్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ వర్షార్పణమైంది. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి ప్లేఆఫ్ రేసులో నిలువాలని ఎస్‌ఆర్‌హెచ్ భావించింది. ఈ క్రమంలో నాలుగు మ్యాచుల్లో తప్పనిసరిగా గెలవాల్సి ఉండగా.. ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసిన తక్కువ స్కోర్‌కే పరిమితం చేసింది.ఢిల్లీ ఇన్నింగ్స్ ముగిసిన వెంటనే వర్షం ప్రారంభమైంది. దాంతో మ్యాచ్ ఫలితం తేలకుండానే రద్దయ్యింది. అంపైర్లు రెండు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. దాంతో సన్‌రైజర్స్ జట్టు నిరాశ తప్పలేదు. మరో వైపు ఢిల్లీ జట్టుకు ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉన్నాయి. మిగతా మ్యాచుల్లో రాణిస్తే ఢిల్లీ.. రెండోస్థానాకి చేరుకునే అవకాశం ఉంది. సోమవారం మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో విఫలమైనా.. వర్షం ఆ జట్టును ఆదుకుంది. ఫలితంగా కీలకమైన ఒక పాయింట్ లభించింది. దాంతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. ఢిల్లీ విజయంతో లక్నో సూపర్ జెయింట్స్‌కు కష్టాలు పెరిగాయి.ఆ జట్టు మిగతా మూడు మ్యాచుల్లో తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ ఒక్క మ్యాచ్‌లో ఓడినా ప్లేఆఫ్ ఆశలు గల్లంతయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆ జట్టు ఖాతాలో 10 పాయింట్లు ఉన్నారు. మిగతా మూడు మ్యాచుల్లో విజయం సాధిస్తేనే ప్లేఆఫ్ రేసులో నిలిచే అవకాశం ఉంటుంది. ఢిల్లీ క్యాపిటల్ జట్టుకు ఇంకా మూడు మ్యాచులు మిగిలి ఉన్నాయి. పంజాబ్ కింగ్స్‌తో సొంత మైదానంలో ఆడుతుంది. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్‌తో మ్యాచులున్నాయి.

## గుజరాత్‌తో కీలక మ్యాచ్.. సిరాజ్‌కు డైమండ్ రింగ్ ఇచ్చిన రోహిత్..!



**న్యూదిల్లీ-నవభూమి:** ఐపీఎల్ 18వ సీజన్‌లో నిప్పులు చెరుగుతున్న మహ్మద్ సిరాజ్ విలువైన బహుమతి అందుకున్నాడు. ముంబై ఇండియన్స్‌తో కీలక మ్యాచ్‌కు ముందు రోహిత్ శర్మ(నుంచి స్పెషల్ రింగ్‌ను స్వీకరించాడు. బంగారు, వజ్రాలతో కూడిన ఉంగురాన్ని వాంఖడేలో హిట్‌మ్యాన్ ఈ స్పీడ్‌స్టర్‌కు బహూకరించాడు. ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న ఇరుజట్ల మధ్య కీలక పోరు నేపథ్యంలో సిరాజ్‌కు రోహిత్ ఉంగురం ఎందుకు ఇచ్చాడు? అని అందరిలో ఆసక్తి నెలకొంది.దాంతో, ఏంటీ సంగతి? అని అభిమానులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం సిరాజ్ తన వేలికి ఉంగురం పెట్టుకున్న ఫొటో, రోహిత్‌ను హత్తుకున్న ఫొటో నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఐపీఎల్ సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్న వేళ సిరాజ్‌కు రోహిత్ డైమండ్ రింగ్ ఇవ్వడంపై ఊహగానాలు వ్యాప్తి చెందుతున్నాయి. అయితే.. ఆ ఉంగురాన్ని బీసీసీఐ(తరఫున సిరాజ్‌కు అందించాడు హిట్‌మ్యాన్. నిరుడు టీ20 వరల్డ్ కప్‌లో అద్భుతంగా రాణించి, టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించనందుకు ఈ స్పీడ్‌స్టర్‌కు ఈ రింగ్ లభించింది. వరల్డ్ కప్ విజేతలకు బీసీసీఐ మార్చిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి డైమండ్ రింగ్‌లను కానుకగా ఇచ్చింది. అయితే.. ఆ ఈవెంట్‌కు సిరాజ్ హాజరు కాలేదు. దాంతో, మంగళవారం వాంఖడేలో గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్ కోసం సిరాజ్ సోమవారమే ముంబై చేరుకున్నాడు.

## సన్‌రైజర్స్ ఫెయిల్యూర్‌పై వెటోరి రియాక్షన్.. ఇలా అనేశాడేంటి..



**న్యూదిల్లీ-నవభూమి:** క్యాష్ రిచ్ లీగ్-2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కథ ముగిసింది. ఢిల్లీ క్యాపిట ల్స్‌తో మ్యాచ్ రద్దవడంతో కమిన్స్ సేన ప్లేఆఫ్స్ అవకాశాలు మూసుకుపోయాయి. ఆడిన 11 మ్యాచుల్లో 7 ఓటములతో 7 పాయింట్లతో ఉన్న ఆరెంజ్ ఆర్మీ.. మరో 3 మ్యాచులు ఉండగానే ఇంటిదారి పట్టింది. నెక్స్ట్ ఆడాల్సిన మ్యాచులన్నీ టీమ్‌కు నామమాత్రం కానున్నాయి. గతేడాది రన్నరప్‌గా నిలవడమే గాక అటాకింగ్ గేమ్‌తో అందర్నీ భయపెట్టిన ఎస్‌ఆర్‌హెచ్.. ఇలా వరుస ఓటములతో టోర్నీ నుంచి బయటకు రావడం అభిమానుల్ని తీవ్ర నిరుత్సాహానికి గురిచేస్తోంది. ఈ తరుణంలో సన్‌రైజర్స్ హెడ్ కోచ్ డానియల్ వెటోరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడేం అన్నాడో ఇప్పుడు చూద్దాం..ఆ మాట అనలేదు..ప్రతి మ్యాచ్ అగ్రెసివ్‌గా ఆడాలని తాము అనుకోలేద న్నాడు వెటోరి. దూకుడుగానే ముందుకు వెళ్తామని తానెప్పుడూ చెప్పలేదన్నాడు. ఈ సీజన్‌లో ఏదీ తమకు కలిసిరాలేదన్నాడు. ఉప్పల్ పిచ్‌లు తమకు సపోర్ట్ చేయలేదన్నాడు. గతేడాదిలా హైస్కోరింగ్ మ్యాచులు ఈసారి జరగలేదన్నాడు సన్‌రైజర్స్ కోచ్. ఆటగాళ్లంతా అగ్రెసివ్‌గా బరిలోకి దిగినా.. ఈ సీజన్‌లో ఆ రోజుకు ఏం కావాలో అది చేయలేకపోయారని పేర్కొన్నాడు వెటోరి. అదే సమయంలో ప్లేయర్ల పెర్ఫార్మెన్స్‌లో నిలకడ లోపించిందన్నాడు. మహ్మద్ షమీకి ఇది కఠినమైన సీజన్ అని.. అతడు తన బెస్ట్ ఇచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించాడని వెటోరి చెప్పుకొచ్చాడు.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**